RNI TELTEL/2024/89620

నేటి
ప్రతి క్షణం - ప్రజల కోసం
# శుభోదయ
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 37, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, సోమవారం - 12 - మే - 2025 , వెల రూ.5/-

## రోదసి నుంచి డేగ కన్ను... భారత నిఘా సామర్థ్యానికి కొత్త బలం: మే 18న ఇస్రో 'రిశాట్-1బి' ప్రయోగం



న్యూఢిల్లీ : భారతదేశ సరిహద్దు నిఘా సామర్థ్యాలు, జాతీయ భద్రత మరింత పటిష్టం కానున్నాయి. ఇందుకుగాను భారత అంతరిక్ష పరి శోధనా సంస్థ (ఇస్రో) మే 18న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి 'రిశాట్-1బి' అనే అత్యాధునిక రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహాన్ని ప్రయోగిం చనుం ది. ఈ ఉపగ్రహం ద్వారా ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా, రాత్రిం బగళు భూమి ఉపరితలాన్ని స్పష్టంగా చిత్రీక రించడం సాధ్యమవుతుంది,

## యూపీలో దారుణం.. కారులో బాలికపై గ్యాంగ్ రేప్



- కదులుతున్న కారులో నుంచి తోసేయడంతో మరో యువతి మృతి
- లక్నోలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి బాధితులను కారులో ఎక్కించుకున్న నిందితులు
- మార్గమధ్యలో బాలికపై సామూహిక అత్యాచారం.. ముగ్గురు నిందితుల అరెస్ట్

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి ఓ యువతిని, మరో బాలికను కారులో తీసుకెళ్లిన దుండగులు.. మార్గమధ్యలో బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. అడ్డుకున్న యువతిని కదులుతున్న కారులోంచి బయటకు తోసేశారు. దీంతో ఆ యువతి తీవ్రగాయాలపాలై మరణించింది. ఈ దారుణ ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## కాల్పుల విరమణను మొదట ట్రంప్ ప్రకటించారు... దీనిపై చర్చించాలి: ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ



- భారత్-పాక్ కాల్పుల విరమణ
- పార్లమెంటు సమావేశానికి రాహుల్ గాంధీ, ఖర్గే డిమాండ్
- ప్రధాని మోదీకి వేర్వేరుగా లేఖలు రాసిన రాహుల్, ఖర్గే

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, తాజాగా భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు

# తెలంగాణ ఎప్ సెట్ -2025 ఫలితాలు విడుదల...

**తొలి మూడు ర్యాంకులు ఏపీ విద్యార్థులు కైవసం**

- టీజీ ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేసిన సీఎం రేవంత్
- ఇంజినీరింగ్‌లో అబ్బాయిలదే హవా
- ఇంజినీరింగ్‌లో పల్లా భరత్‌చంద్రకు, అగ్రికల్చర్-ఫార్మాలో సాకేత్‌రెడ్డికి ప్రథమ ర్యాంకు



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఎప్‌సెట్) 2025 ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భం గా ఉన్నత విద్యామండలి అధికారులు ఫలితాల వివరాలను వెల్లడించారు. ఇంజినీరింగ్ విభా గంలో ఈ ఏడాది బాలురు పూర్తి ఆధిపత్యం ప్రదర్శిం చారు. మొ దటి పది ర్యాంకులనూ వారే కైవసం చేసుకోవడం విశేషం. అంతేకాకుండా, ఇంజినీరింగ్‌లో తొలి మూడు అత్యున్నత స్థానాలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు దక్కించుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్ర ప్రథమ ర్యాంకు సాధించగా, మిగతా.. 2లో

## ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తాం.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్ వార్నింగ్!



హైదరాబాద్ : హైడ్రా.. ఈ పేరు మళ్లీ మారు మోగుతోంది. ఇటీవలే దీనికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా కూడా ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ పనితీరు గురించి వివరించారు. ఏవీ రంగనాథ్ ఐపీఎస్ హైదరాబాద్ నగరంలో కబ్జాలు చేస్తే.. కఠిన చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్కులు కబ్జాచేస్తే.. ఈడీ తరహాలో వారి ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తామని హెచ్చరిం చారు. హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో నేరుగా కేసులు నమోదు చేయరన్న రంగనాథ్.. ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరిపిన తర్వాతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మిగతా.. 2లో

## నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టి, రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు..



హైదరాబాద్ : తెలంగాణలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ తక్కువ చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియా ద్వారా విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది అంటూ హరీష్ రావు మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం , హైడ్రాలజీ అనుమతులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అనుమతులేదంటూ ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించిందని, అనంతరం 2021లో ఈ ప్రాజెక్టుకు అవసరమైన 113.795 టీఎంసీల నీటి లభ్యతను సీడబ్ల్యూసీ ఆమోది ంచిందని హరీష్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు తాగునీరు, పరిశ్రమలకు అవ సరమైన నీటిని కూడా అందించాలన్నదే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## కుల గణన మీద అనుమానాలు ఉంటే నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం



హైదరాబాద్ : : బీసీల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనపై ఎవరైనా సందేహాలుంటే, తాము వాటిని స్వయంగా ప్రధాని సమక్షంలోనైనా నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో పారదర్శకంగా, లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా కులగణన నిర్వహించామని, ప్రత్యేక కమిషన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరిగిందని తెలిపారు. "మహారాష్ట్ర, బీహార్, జార?ండ్ లాంటి రాష్ట్రాల్లో బీసీ గణనకు పాలిటికల్ సెట్బ్యాక్‌లు ఎదురైతే, మిగతా.. 2లో

## మురళీ నాయక్‌కు నివాళులు



- అమరవీరుడు మురళీనాయక్‌కు లోకేశ్ నివాళి.. రూ. 50 లక్షల పరిహారం
- మురళీ నాయక్‌కు భౌతిక కాయాన్ని సందర్శించిన లోకేశ్, మంత్రులు
- మురళి కుటుంబానికి అండగా ఉంటామన్న మంత్రి
- 5 ఎకరాల పొలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ. 50 లక్షలు
- మురళి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్న మంత్రి

న్యూఢిల్లీ : దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీ నాయక్ భౌతిక కాయానికి మంత్రి నారా లోకేశ్ నివాళు లు అర్పించారు. అనంతరం మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఓదార్చారు. మంత్రి లోకేశ్‌తో పాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, సవిత, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తదితరులు మురళీ నాయక్‌కు నివాళులు అర్పించారు. కాసేపట్లో అధికార లాంఛనాలతో మురళీ నాయక్ అంత్యక్రియలను ప్రభుత్వం నిర్వహించనుంది.

# పీవోకే విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు

**పీఓకే పాక్ అప్పగించాల్సిందే, ఆపరేషన్ సింధూర్ ముగియలేదు**



కాల్పుల విరమణ తరువాత పాక్ నుంచి ఒక్క సారి కాల్పులు జరిగితే.. దానికి పది రెట్లు తీవ్రంగా బదులు ఇవ్వాలని సూచించారు. ఒక్క తూటా పేలినా.. క్షిపణి తో సమాధానం ఇవ్వాలన్నారు. అదే సమయంలో పీఓకే పైనా మోదీ స్పందించారు. పీఓకే ను భారత్ కు పాక్ అప్పగించటం మినహా మరో గత్యంతరం లేదన్నారు. ఈ విషయంలో ఎవరి మధ్య వర్తిత్వం తమకు అవసరం లేదన్నారు.

ఢిల్లీ: పీవోకేపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ విషయంలో తమ వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చుకునేది లేదని తేల్చి చెప్పారు.. పీవోకేను మాకు అప్పగించడం తప్ప పాక్‌కు వేరే మార్గం లేదన్నారు మోదీ. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియ లేదని, పాక్ కాల్పులు జరిపితే భారత్ దాడులు చేయడం ఖాయమన్నారు.. 'వాళ్లు (పాక్) ఒక్క తూటా పేలిస్తే.. మీరు క్షిపణితో దాడి చేయండి' అంటూ

- ఉగ్రవాదం పాక్ వీడేవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం
- కాల్పుల విరమణ నిర్ణయం తరువాత ప్రధాని మోదీ త్రివిధ దళాలతో కీలక భేటీ
- పాక్ ఏమైనా దుశ్చర్యలకు పాల్పడితే ఆపరేషన్ సిందూర్ సిద్ధంగానే ఉందనే సంకేతాలిచ్చింది

త్రివిధ దళాలకు మోదీ ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. రేపు పాకిస్తాన్‌తో చర్చల వేళ భారత్ వైఖరి ఏమిటో ప్రధాని మోదీ ఒక్కరోజు ముందుగానే ప్రపంచానికి తేల్చి చెప్పారు.పీవోకే విషయంలో అవసరమైతే తాను మధ్యవర్తిత్వం మిగతా.. 2లో

## రావల్పిండిలోనూ మన సైన్యం కదం తొక్కింది: రాజ్ నాథ్ సింగ్



- పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడులు
- పౌరులకు హాని కలిగించలేదన్న రాజ్ నాథ్
- ఉగ్రవాదంపై భారత దృఢ వైఖరికి నిదర్శనమన్న రాజ్‌నాథ్
- లక్నోలో బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్ కేంద్రం ప్రారంభం

న్యూఢిల్లీ : భారత సాయుధ బలగాలు కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్ర స్థావరాల పైనే కాకుండా, పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యా లయం ఉన్న రావల్పిండిలోని కీలక సైనిక స్థావ రాలపై కూడా దాడులు చేసి తమ పోరాట పటి మను చూపాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన ప్రకటన చేశారు. లక్నోలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ ఫెసిలిటీ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## జగన్ పాలనలో మద్యపాన సంబంధ లివర్ జబ్బులు రెట్టింపయ్యాయి: నిపుణుల కమిటీ నివేదిక

- ఆరోగ్యశ్రీ డేటాలో ఆందోళనకర వాస్తవాలు
- పెరిగిన కాలేయ వ్యాధుల బాధితులు
- 2019-24 మధ్య కాలంలో
- 100 శాతం పెరిగిన లివర్ జబ్బులు
- 892 శాతం పెరిగిన నరాల వ్యాధులు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో (2019-2024) మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధుల బారిన పడిన వారి సంఖ్య అంతకు ముందు ఐదేళ్లతో పోలిస్తే రెట్టింపు అయినట్లు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ తేల్చింది. ఆరోగ్యశ్రీ పథకం కింద నమోదైన గణాంకాలను విశ్లేషించిన ఈ కమిటీ, కాలేయ వ్యాధులతో పాటు నరాల సంబంధిత సమస్యలు కూడా గణనీయంగా పెరిగాయని తన నివేదికలో పేర్కొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన త్రిసభ్య నిపుణుల కమిటీ, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న అల్పదాయ వర్గాల ఆరోగ్య సమాచారాన్ని లోతుగా పరిశీలించింది. ఈ విశ్లేషణలో, 2014-19 మధ్య కాలంలో 14,026గా ఉన్న మిగతా.. 2లో

## బ్రహ్మోస్ సత్తా ఏంటో పాకిస్థాన్‌ను అడగండి



- లక్నోలో రూ.300 కోట్లతో నిర్మించిన బ్రహ్మోస్ క్షిపణి ఉత్పత్తి యూనిట్ ప్రారంభం
- ఉగ్రవాదానికి దాని భాషలోనే సమాధానం చెప్పాలని వ్యాఖ్య
- ప్రధాని మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై పోరాటానికి ఏకతాటిపై నిలవాలని పిలుపు
- బ్రహ్మోస్ క్షిపణి శక్తి ఏంటో పాకిస్థాన్‌ను అడిగి తెలుసుకోమన్న యూపీ సీఎం యోగి
- 'ఆపరేషన్ సిందూర్' విజయం బ్రహ్మోస్ సత్తాను ప్రపంచానికి చూపిందని ప్రశంస

న్యూఢిల్లీ : భారతదేశపు అమ్ములపొదిలోని బ్రహ్మోస్ క్షిపణి శక్తి సామర్థ్యాలు ఎలాంటివో పాకిస్థాన్‌ను అడిగితే తెలుస్తుందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన మిగతా.. 2లో

నేటి శుభోదయ

## రోదసి నుంచి డేగ కన్ను... భారత నిఘా సామర్థ్యానికి కొత్త బలం: మే 18న ఇస్రో 'రిశాట్-1బి' ప్రయోగం

మొదటి పేజి తరువాయి

ఇది దేశ రక్షణ రంగానికి కీలక ముందడుగుగా భావిస్తున్నారు. రిశాట్-1బి ఉపగ్రహంలో అత్యాధునిక సి-బ్యాండ్ సింథటిక్ అపెర్చర్ రాడార్ (%సాూా=%) వ్యవస్థను అమర్చారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, వర్షం, దట్టమైన పొగమంచు, మేఘాలు అడ్డుగా ఉన్నా లేదా చిమ్మచీకటిలోనైనా భూమి ఉపరితలాన్ని హై-రిజల్యూషన్ చిత్రాలను తీయగలదు. సాధారణంగా ఆప్టికల్ కెమెరా ఆధారిత ఉపగ్రహాలు ప్రతికూల వాతావరణంలో లేదా రాత్రి సమయాల్లో చిత్రాలను స్పష్టంగా నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటాయి. కానీ, రిశాట్-1బి ఈ పరిమితులను అధిగమించి నిరంతరాయ నిఘాకు వీలు కల్పిస్తుంది. ఇటీవలే జరిగిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత కొద్ది రోజులకే ఈ ప్రయోగం జరుగుతుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పాకిస్థాన్, చైనా వంటి దేశాలతో ఉన్న సున్నితమైన సరిహద్దు ప్రాంతాలను పర్యవేక్షించడంలోనూ, దేశ విశాలమైన తీరప్రాంతాన్ని కాపాడటంలోనూ ఇది రక్షణ దళాలకు అమూల్యమైన సహకారం అందించనుంది. ముఖ్యంగా రక్షణ ప్రయోజనాలకు రిశాట్-1బి రాడార్ సాంకేతికత చాలా కీలకం. శత్రువుల కదలికలను పసిగట్టడం, చొరబాట్లను గుర్తించడం, ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడం వంటి వాటికి నిరంతరాయంగా, విశ్వసనీయమైన నిఘా సమాచారాన్ని అందించగలదని వారు తెలిపారు. సైనిక పరికరాల తరలింపు వల్ల భూమిపై మట్టిలో కలిగే స్వల్ప కదలికలు, కొత్తగా వెలిసిన శిబిరాలు లేదా వాహనాల రాకపోకలు వంటి అతి చిన్న మార్పులను కూడా ఈ హై-రిజల్యూషన్ రాడార్ చిత్రాలు పసిగట్టగలవు. సాంప్రదాయ నిఘా వ్యవస్థలు కొన్నిసార్లు వీటిని గుర్తించలేకపోవచ్చు. గతంలో బాలాకోట్ దాడుల వంటి కీలక ఆపరేషన్లలో ఉపయోగించిన రిశాట్ సిరీస్ ఉపగ్రహాలకు ఇది మరింత అధునాతనమైన వెర్షన్ (కొనసాగింపు) అని ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. ఉగ్రవాదులు సరిహద్దు దాటి దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించే అనుమానాస్పద కదలికలను రిశాట్-1బి మరింత కచ్చితత్వంతో గుర్తించి, ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో కీలక పాత్ర పోషించగలదని భావిస్తున్నారు. ఈ ఉపగ్రహంలో ఐదు విభిన్న ఇమేజింగ్ మోడ్‌లు ఉన్నాయి. అత్యంత చిన్న వస్తువులను కూడా గుర్తించగల అల్ట్రా-హై-రిజల్యూషన్ ఇమేజింగ్ నుంచి, విశాలమైన ప్రాంతాలను పర్యవేక్షించడానికి ఉపయోగపడే బ్రాడర్ స్కాన్స్ వరకు దీని పరిధి విస్తరించి ఉంటుంది. ఈ వైవిధ్యం వల్ల సైనిక అవసరాలతో పాటు వ్యవసాయం, అటవీ సంపద పర్యవేక్షణ, నేలలో తేమ శాతం అంచనా, భూగర్భ శాస్త్ర అధ్యయనాలు, వరదల సమయంలో సహాయక చర్యలు వంటి పౌర ప్రయోజనాలకు కూడా ఈ ఉపగ్రహాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు. రిశాట్-1బి ఉపగ్రహం, గతంలో ప్రయోగించిన రిశాట్-1 ఉపగ్రహానికి కొనసాగింపుగా, దాదాపు అదే తరహా కాన్ఫిగరేషన్‌తో రూపుదిద్దుకుంది. ఇది ఇప్పటికే సేవలం దిస్తున్న రిసోర్స్‌శాట్, కార్టోశాట్, రిశాట్-2బి సిరీస్ వంటి ఇతర భూ పరిశీలన ఉపగ్రహాల నుంచి వచ్చే డేటాను పూర్తిచేస్తూ, ఒక సమగ్రమైన భూ పరిశీలన నెట్‌వర్క్‌ను నిర్మించడంలో కీలక భూమిక పోషిస్తుందని శాస్త్రవేత్తలు వివరించారు. ఇది భారతదేశపు 'ఆకాశంలో కన్ను'గా నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనుంది.

## యూపీలో దారుణం.. కారులో బాలికపై గ్యాంగ్ రేప్

మొదటి పేజి తరువాయి

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం గ్రేటర్ నోయిడాకు చెందిన సందీప్, అమిత్, ఘజియాబాద్ కు చెందిన గౌరవ్ అనే ముగ్గురు వ్యక్తులు ఓ యువతిని, మరో బాలికను ఉద్యోగం ఇప్పిస్తామని, లక్నోలో దింపుతామని నమ్మించి తమ కారులో ఎక్కించుకున్నారు. మార్గమధ్యలో బీర్ తాగుతూ యువతితో గొడవపడ్డారు. ఈ క్రమంలో మీరట్ జిల్లా సమీపంలో యువతిని కారులోంచి బయటకు తోసివేశారు. తీవ్రగాయాలపాలైన ఆమె ఆ తర్వాత మరణించింది.అనంతరం కారులోనే బాలికపై ముగ్గురు నిందితులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సుమారు 100 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత బులంద్‌షహర్ జిల్లాలోని ఖుర్జా వద్ద బాలిక తప్పించుకుని పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే స్పందించిన పోలీసులు అలీగఢ్-బులంద్‌షహర్ హైవేపై నిందితుల కారును అడ్డగించారు. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గౌరవ్, సందీప్ కాళ్లకు బుల్లెట్ గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి రెండు పిస్టళ్లు, బుల్లెట్లు, ఖాళీ కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ ఘటనపై ఖుర్జా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## కాల్పుల విరమణను మొదట ట్రంప్ ప్రకటించారు... దీనిపై చర్చించాలి: ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ

మొదటి పేజి తరువాయి

తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు వేర్వేరుగా ప్రధానికి లేఖలు రాశారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన మరుసటి రోజే విపక్ష నేతలు ఈ డిమాండ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని మొదటగా ప్రకటించారు అనే అంశాన్ని రాహుల్ తన లేఖలో ప్రత్యేకంగా ప్రస్తావించారు."ప్రియమైన ప్రధానమంత్రి గారూ, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదట ప్రకటించిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి అంశాలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల ఏకగ్రీవ అభ్యర్థనను పునరుద్ఘాటిస్తున్నాను. ప్రజలు, వారి ప్రతినిధులు ఈ విషయాలపై చర్చించడం చాలా ముఖ్యం. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడంలో మనందరి సామూహిక సంకల్పాన్ని ప్రదర్శించడానికి కూడా ఇది ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది. ఈ డిమాండ్‌ను మీరు తీవ్రంగా, వేగంగా పరిశీలిస్తారని విశ్వసిస్తున్నాను" అని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు.అటు, తాను గత ఏప్రిల్ 28న కూడా పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని మల్లికార్జున ఖర్గే తన లేఖలో గుర్తు చేశారు. "తాజా పరిణామాల దృష్ట్యా, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, మొదట వాషింగ్టన్ డీసీ నుంచి, ఆ తర్వాత భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాల నుంచి వెలువడిన కాల్పుల విరమణ ప్రకటనలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న అన్ని ప్రతిపక్ష పార్టీల ఏకగ్రీవ అభ్యర్థనను లోక్‌సభ ప్రతిపక్ష నేత ఇప్పటికే మీకు తెలియజేశారు. రాజ్యసభ ప్రతిపక్ష నేతగా నేను ఈ అభ్యర్థనకు మద్దతు ఇస్తున్నాను. మీరు అంగీకరిస్తారని నమ్ముతున్నాను" అని ఖర్గే పేర్కొన్నారు. ఇదిలావుండగా, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో, అమెరికా మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించడం గమనార్హం. "అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ఇరు దేశాలు విజ్ఞత ప్రదర్శించినందుకు అభినందనలు" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. అనంతరం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, ఇరు దేశాల నాయకత్వాలను అభినందించారు. అయితే కాల్పుల విరమణ ప్రకటనల్లో భారత్ ఎక్కడా ట్రంప్ పేరును గానీ, అమెరికాను గానీ ప్రస్తావించకపోవడం గమనార్హం.

## నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టి, రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు...

మొదటి పేజి తరువాయి

సమైక్య పాలనలో నీటి దోపిడికి కాంగ్రెస్ నేతలు నోరు మెదపలేదని, కానీ ఇప్పుడు తెలంగాణ హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ 90% పనులను పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ కోర్టు కేసులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. "ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీస అవగాహన లేకుండా అనుమతుల్లేవంటూ మాట్లాడడం దుర్మార్గం," అని హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సాగునీటి రంగంలో బీఆర్ఎస్ విజయాలను తాము సాధించినవిగా చూపించుకోవడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. "తెలంగాణకు సాగునీటి విషయంలో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన అన్యాయం చేస్తే, బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో విజయ బావుటా ఎగురవేసింది," అని హరీష్ రావు స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వినియోగంలో సమర్థతను సాధించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

## ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తాం.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్ వార్నింగ్!

మొదటి పేజి తరువాయి

నాంపల్లి ఏసీజే ప్రత్యేక కోర్టులో.. హైడ్రా కేసులను విచారణ చేస్తారని వివరించారు. కబ్జా చేసినట్టు నిరూపణ అయితే జైలు శిక్ష పడుతుందని.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. దయతో వ్యవహరించాలి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 8వ తేదీన హైదరాబాద్‌లో మొట్టమొదటి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. దీన్ని ముఖ్యంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఆస్తులు వంటి ముఖ్యమైన ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'పేద, బలహీన వర్గాల పట్ల మానవత్వం, దయతో వ్యవహరించాలి. అదే సమయంలో నీటి వనరులు, ప్రభుత్వ భూములపై అనధికారిక ఆక్రమణలను తొలగించాలి. పేదలకు సంబంధించిన కేసులను ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి' అని సీఎం సూచించారు. హైడ్రా కోసం వాహనాలు.. హైడ్రా సిబ్బంది వినియోగం కోసం కొత్త వాహనాలను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో డీసీఎంలు, స్కార్పియో కార్లు, బైక్‌లు ఉన్నాయి. హైడ్రా కేవలం కూల్చివేతల సంస్థ కాదని, చట్టవిరుద్ధమైన ఆక్రమణల వల్ల నాలాలు మూసుకుపోవడం, స్వల్ప వర్షాలకే వరదలు రావడం వంటి సమస్యలను నివారించడానికి, ప్రజల ఆస్తులను రక్షించడానికి ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి వివరించారు. విపత్తు నిర్వహణ.. హైదరాబాద్ నగరంలో వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలు, ఆస్తులను రక్షించడానికి హైడ్రా త్వరగా స్పందిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్డీఎంఏ) వంటి ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటుంది. భవిష్యత్తులో సంభవించే విపత్తులను అంచనా వేయడానికి రిస్క్ అసెస్‌మెంట్ డేటాబేస్‌ను కూడా హైడ్రా నిర్వహిస్తుంది. కూల్చివేతలే కాదు.. నీటి నిలుపుదల, రోడ్లు దెబ్బతినడం, ఇతర విపత్తుల సమయంలోనూ హైడ్రా యాక్టివ్‌గా ఉంటుంది. ఆయా సమయాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి.. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటుంది. తద్వారా ట్రాఫిక్ జామ్‌లను తగ్గించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూస్తుంది. హైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం అని చాలామంది ప్రచారం చేస్తున్నారని.. కానీ హైడ్రా అనేక విధులు నిర్వర్తిస్తోందని అధికారులు వివరిస్తున్నారు.

# తెలంగాణ ఎప్ సెట్-2025 ఫలితాలు విడుదల...

మొదటి పేజి తరువాయి

నంద్యాల జిల్లా కోనాపురం నివాసి ఉడగండ్ల రామ్‌చరణ్‌రెడ్డి ద్వితీయ ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన హేమసాయి సూర్యకార్తీక్ తృతీయ ర్యాంకును కైవసం చేసుకున్నారని అధికారులు తెలిపారు.ఇక తెలంగాణ విద్యార్థుల్లో, హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన మెండె లక్ష్మీభార్గవ్ నాలుగో ర్యాంకు సాధించారు. మాదాపూర్‌కు చెందిన మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ ఐదో ర్యాంకు, సుంకర సాయి రిశాంత్‌రెడ్డి ఆరో ర్యాంకు, రష్మిత్ బండారి ఏడో ర్యాంకు పొందారు. బడంగ్‌పేట్‌కు చెందిన బనిబ్రత మాజీ ఎనిమిదో ర్యాంకు, హైదరాబాద్ వాసి కొత్త ధనుష్‌రెడ్డి తొమ్మిదో ర్యాంకు, మేడ్చల్‌కు చెందిన కొమ్మ కార్తీక్ పదో ర్యాంకు సాధించినట్లు అధికారులు వివరించారు.అగ్రికల్చర్ మరియు ఫార్మా విభాగంలోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ విభాగంలో మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డి మొదటి ర్యాంకును సొంతం చేసుకున్నారు. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్య రెండో ర్యాంకు సాధించగా, వరంగల్‌కు చెందిన అక్షిత్ మూడో ర్యాంకు పొందారు. కొత్తకోట (వనపర్తి) వాసి సాయినాథ్ నాలుగో ర్యాంకు, మాదాపూర్‌కు చెందిన బ్రాహ్మణి ఐదో ర్యాంకు, కూకట్‌పల్లికి చెందిన గుమ్మడిదల తేజస్ ఆరో ర్యాంకు, నిజాంపేటకు చెందిన అఖిరానందన్‌రెడ్డి ఏడో ర్యాంకు, సరూర్‌నగర్ వాసి భానుప్రకాశ్‌రెడ్డి ఎనిమిదో ర్యాంకు, హైదర్‌గూడకు చెందిన శామ్యూల్ సాత్విక్ తొమ్మిదో ర్యాంకు, బాలాపూర్‌కు చెందిన అద్దుల శశికరణ్‌రెడ్డి పదో ర్యాంకు సాధించినట్లు అధికారులు వెల్లడించారు.



బాలికలదే పైచేయి - ఉత్తీర్ణత శాతం వివరాలు:

ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఫలితాలను చూస్తే... 2,20, 326 మంది దరఖాస్తు చేసుకోగా..2,07, 190 మంది హాజరయ్యారు. వీరిలో 1,51, 779 క్వాలిఫై కాగా... ఉత్తీర్ణత శాతం 73.26గా నమోదైంది. బాలికలు 65, 120 మంది ఉత్తీరులు కాగా... 86,659 మంది బాలురులు క్వాలిఫై అయ్యారు. బాలిక ఉత్తీర్ణత శాతం 73.88గా ఉండగా%ౌ% బాలురది 72.79 శాతంగా నమోదైంది. అగ్రికల్చర్ స్ట్రీమ్ ఫలితాలను చూస్తే... మొత్తం 81198 మంది విద్యార్థులు హాజరుకాగా...71309 మంది క్వాలిఫై అయ్యారు. ఈ ఏడాది 87.82 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఇందులో బాలికలు 88.32 శాతం, బాలురు 86.29 శాతం ఉన్నారు.

### అగ్రికల్చర్ స్ట్రీమ్ వివరాలు :

అగ్రికల్చర్ స్ట్రీమ్ ఫలితాలను చూస్తే... మొత్తం 81198 మంది విద్యార్థులు హాజరుకాగా...71309 మంది క్వాలిఫై అయ్యారు. ఈ ఏడాది 87.82 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఇందులో బాలికలు 88.32 శాతం, బాలురు 86.29 శాతం ఉన్నారు.

ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఉత్తీర్ణత శాతం :- ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఫలితాలను చూస్తే... 2,20, 326 మంది దరఖాస్తు చేసుకోగా..2,07, 190 మంది హాజరయ్యారు. వీరిలో 1,51, 779 క్వాలిఫై కాగా... ఉత్తీర్ణత శాతం 73.26గా నమోదైంది. బాలికలు 65, 120 మంది ఉత్తీరులు కాగా... 86,659 మంది బాలురులు క్వాలిఫై అయ్యారు.

ఏపీ విద్యార్థికి టాప్ ర్యాంక్ :- ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఫలితాల్లో ఏపీకి చెందిన భరత్ చంద్ర సత్తా చాటాడు. 150కిపైగా మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. ఇక మూడో ర్యాంక్ కూడా ఏపీకి(విజయనగరం) చెందిన సూర్య కార్తీక్ సొంతం చేసుకున్నాడు. ఇక రెండో ర్యాంక్ కృష్ణారెడ్డికి(రంగారెడ్డి జిల్లా) దక్కింది.

అగ్రికల్చర్ స్ట్రీమ్ ర్యాంకర్లు :- సాకేత్ రెడ్డి - 141 మార్కులు,లలిత్ - 140,,అక్షిత్ - 140,,సాయిచందర్ - 138,,బ్రహ్మణి - 138,,తేజాస్ - 137,,అకీరానంద్ రెడ్డి - 137,భాను ప్రకాశ్ రెడ్డి - 136,,సాత్వీక్ - 136,,శివా రెడ్డి - 136,,

ఇంజినీరింగ్ స్ట్రీమ్ ర్యాంకర్లు :- భరత్ చంద్ర - 150 మార్కులు,,కృష్ణా రెడ్డి - 148 మార్కుల,,హేమే సాయి సూర్య కార్తీక్ - 147,,భార్గవ్ మెండే - 146,,వెంకట గణేశ్ - 144,సాయి రిశాంత్ రెడ్డి - 143,,రిష్మిత్ బండారి - 142,బని బ్రతా మాజీ - 141కొత్త ధనుష్ రెడ్డి - 140 మార్కులు,శ్రీ కార్తీక్ - 138

## జగన్ పాలనలో మద్యపాన సంబంధ లివర్ జబ్బులు రెట్టింపయ్యాయి: నిపుణుల కమిటీ నివేదిక

మొదటి పేజి తరువాయి

మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధి కేసులు, 2019-24 నాటికి 29,369కి చేరాయని, అంటే ఏకంగా 100 శాతం పెరుగుదల నమోదైందని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. ఇదే కాలంలో, మద్యపానం వల్ల తలెత్తే నరాల సంబంధిత రుగ్మతల కేసులు కూడా ఆందోళనకర స్థాయిలో పెరిగాయి. 2014-19 మధ్య 1,276గా ఉన్న ఈ కేసులు, 2019-24 నాటికి 12,663కు చేరాయని, ఇది 892 శాతం పెరుగుదల అని నివేదిక పేర్కొంది. కాలేయం, కిడ్నీ, మానసిక ఆరోగ్యం, నరాల వ్యాధులు అనే నాలుగు విభాగాల్లో అసాధారణ పెరుగుదల ఉన్నట్లు కమిటీ గుర్తించింది. ఈ గణాంకాలపై రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ, "2014-19తో పోలిస్తే 2019-24 మధ్య కాలంలో కాలేయ, నరాల సంబంధిత రోగుల సంఖ్యలో అనూహ్యమైన పెరుగుదలను మేము గుర్తించాం" అని తెలిపారు. ఈ నివేదికలోని అంశాలను మరింత లోతుగా అధ్యయనం చేసి, నివారణ చర్యలను సిఫార్సు చేసేందుకు జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ఒక సలహా మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

మద్యం వ్యాపారంలో అవకతవకలపై దర్యాప్తు :

మద్యం వ్యాపారంలో జరిగిన అవకతవకలపై అధి కారులు దృష్టి సారించారు. రాష్ట్రంలో "చౌక రకం, నాణ్యత తక్కువగా ఉండే అవకాశం ఉన్న మద్యం" విక్ర యం జరగడం వల్లే కాలేయ, కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరిగి ఉండవచ్చని అధికారులు అనుమా నిస్తు న్నారు. ఈ క్రమంలోనే, రాష్ట్ర ఆర్థిక నేరాల విభాగం (సీఐడీ) 2024లో నమోదు చేసిన ప్రథమ సమా చార నివేదిక (ఎఫ్ఐఆర్) ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. కొనుగోలు ఉత్తర్వులను తారుమారు చేయడం, దేశవ్యాప్తంగా పేరున్న మద్యం బ్రాం డ్లను తొలగించి, వైసీపీ అనుబంధ సంస్థలతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న స్థానిక బ్రాం డ్లను ప్రవేశపెట్టడం వంటి అవకతవకలపై దర్యాప్తు అధికారులు విచారణ జరుపుతున్నారు. ప్రభుత్వ ఆధ్వర్ యంలోని మద్యం దుకాణాల్లో నిల్వలు ఉన్నప్పటికీ, ప్రజాదరణ పొందిన బ్రాండ్లను ఉద్దేశపూర్వకంగా అందు బాటులో ఉంచలేదని, ఆంధ్ర గోల్డ్ విస్కీ, గుడ్ ఫ్రెండ్స్ విస్కీ, డేర్ హౌస్ బ్రాందీ, ఛాంపియన్ స్పెషల్ విస్కీ, హార్ట్స్ డిజైర్ విస్కీ వంటి కొత్త, స్థానికంగా ఉత్పత్తి అయిన బ్రాండ్లను నియంత్రణ పరిమితులకు మించి ప్రోత్స హించారని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తన మధ్యంతర నివేదికలో ఆరోపించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో మద్యపాన విధానాలు, వాటి పర్యవసానాలపై విస్తృత చర్చ జరు గుతోంది.

## పీవోకే విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు

మొదటి పేజి తరువాయి

వహిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అసలు పీవోకే విషయంలో తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని, దానిని పాక్ తమకు అప్పగించడం తప్పితే మరో మార్గం లేదని మోదీ వ్యాఖ్యానిండంతో ట్రంప్ దీనికి మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరం లేదనే విషయాన్ని మోదీ సూటిగా చెప్పేశారు.ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్,సీడీఎస్‌తో పాటు త్రివిధ దళాదిపతులు హాజరయ్యారు.ఈ సమావేశంలో ప్రధాని మోదీ పీవోకే విషయంలో ప్రపంచ దేశాలకు ఓ సందేశాన్ని పంపించారు. అదే సమయంలో పాక్‌కు గట్టిగా బదులివ్వాలని త్రివిధ దళాలకు ఆదేశాలివ్వడం సంచలనంగా మారిందికాగా, భారత్, పాకిస్తాన్‌ల మధ్య చోటు చేసుకున్న ఉద్రిక్తతలు. ఆపై చోటు చేసుకున్న కాల్పుల విరమణ అంగీకారంతో పరిస్థితులు సద్దుమణిగాయి.పాకిస్తాన్ కాళ్ల బేరానికి డైరెక్ట్‌గా భారత్‌ను ఆశ్రయించకపోయినా అమెరికా అడ్డం పెట్టుకుని కాల్పుల విరమణకు వచ్చారన్నది జగమెరిగిన సత్యం. భారత్, పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకారం అంటూ ముందుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించడమే ఇందుకు ఉదాహరణ. ఇక్కడ యుద్ధానికి కాలుదువ్వింది పాకిస్తాన్.. అసలు కాల్పులకు పాల్పడుతోంది ఎవరు?. అది పాకిస్తాన్ కాదా?. అందుకు పహల్గామ్ ఘటన సాక్ష్యం కాదా?. మరి కాల్పుల విరమణ అనేది ఇక్కడ కేవలం పాకిస్థాన్‌కే వర్తిస్తుందనేది ప్రపంచానికి అంతటికీ అర్థమైంది. అయితే కాల్పులు విరమణ అంగీకారం అన్న మూడు గంటల వ్యవధిలోనే పాక్ మళ్లీ దానిని ఉల్లంఘించి భారత్ పై కాల్పులకు దిగింది. దీన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టిన భారత్.. పాకిస్తాన్ దుస్సాహసాన్ని మళ్లీ ప్రపంచం ముందు ఉంచకల్గింది. ఈ పరిస్థితుల నడుమ దాయాది పాకిస్తాన్‌ను అంత త్వరగా నమ్మలేమన్నది కూడా తేలిపోయింది. అయితే ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్‌ను భారత్ కొనసాగించనుంది. ఈ విషయాన్ని భారత ఆర్మీ స్పష్టం చేసింది కూడా. పాక్ ఏమైనా దుశ్చర్యలకు పాల్పడితే ఆపరేషన్ సిందూర్ సిద్ధంగానే ఉందనే సంకేతాలిచ్చింది భారత్. ప్రధాని మోదీ సంచలన ప్రకటన చేసారు. పాక్ తో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ కాల్పుల విరమణ నిర్ణయం తరువాత ప్రధాని మోదీ త్రివిధ దళాలతో కీలక భేటీ నిర్వహించారు. అమెరికా జోక్యంతో కాల్పుల విరమణ జరిగిన వేళ.. కాశ్మీర్ పైన ప్రధాని తమ వైఖరి తేల్చి చెప్పారు. కాశ్మీర్ విషయంలో అమెరికా మధ్య వర్తిత్వం పైన ట్రంప్ ప్రస్తావన చేయటంతో.. కాశ్మీర్ అంశంలో ఎవరి జోక్యం అవసరం లేదని.. పీఓకే ను పాక్ తమకు అప్పగించాల్సిందేనని కుండ బద్దలు కొట్టారు. అదే విధంగా పాక్ ఒక్క సారి కాల్పులు జరిపినా.. తీవ్రంగా స్పందించాలని త్రివిధ దళాలకు ప్రధాని మోదీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రధాని మోదీ త్రివిధ దళాల అధిపతులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. (సోమవారం) రెండు దేశాల సైనికాధికారుల చర్చల వేళ ప్రధాని మోదీ తమ విధానం తేల్చి చెప్పారు. ఉగ్రవాదం పాక్ వీడేవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేసారు. అదే విధంగా ఆపరేషన్ సింధూర్ ముగియ లేదని ప్రధాని మోదీ స్పష్టం చేసారు. కాల్పుల విరమణ తరువాత పాక్ నుంచి ఒక్క సారి కాల్పులు జరిగితే.. దానికి పది రెట్లు తీవ్రంగా బదులు ఇవ్వాలని సూచించారు. ఒక్క తూటా పేలినా.. క్షిపణి తో సమాధానం ఇవ్వాలన్నారు. అదే సమయంలో పీఓకే పైనా మోదీ స్పందించారు. పీఓకే ను భారత్ కు పాక్ అప్పగించటం మినహా మరో గత్యంతరం లేదన్నారు. ఈ విషయంలో ఎవరి మధ్య వర్తిత్వం తమకు అవసరం లేదన్నారు. పాక్ లోని ఉగ్రవాదులను తమకు అప్పగించాల్సిందేనని ప్రధాని తేల్చి చెప్పారు. ఆపరేషన్ సింధూర్.. పాక్ డ్రోన్లతో దాడి.. భారత్ తిప్పి కొట్టిన తరువాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ సమయంలోనే రావాల్పిండిలోని పాక్ సైనిక స్థావరాలను భారత్ సైన్యం నేలమట్టం చేసింది. దీంతో, అమెరికా జోక్యంతో రెండు దేశాలు కాల్పుల విరమణ కు అంగీకరించాయి. కాగా.. రేపు రెండు దేశాల డీజీఎంఓ ల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ సమయంలో భారత్ వైఖరి పైన ప్రధాని మోదీ స్పష్ట ఇచ్చారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో రెండో ఆలోచన లేదని తేల్చి చెప్పారు. పాక్ ఎలాంటి దుస్సాహసానికి దిగినా.. తీవ్ర స్థాయిలో సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసారు. పీఓకే విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒకే విధంగా ఉందని ప్రధాని గుర్తు చేసారు. పీఓకే తో పాటుగా ఉగ్రవాదులను అప్పగించే విషయంలో పాక్ సానుకూలంగా స్పందించటం పైనే భారత్ నిర్ణయం ఉంటుందని ప్రధాని మోదీ తేల్చి చెప్పారు.

## కుల గణన మీద అనుమానాలు ఉంటే నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం

మొదటి పేజి తరువాయి

తెలంగాణలో మాత్రం చైతన్యంతో పాటు చట్ట రూపం కూడా తీసుకొచ్చాం," అని మంత్రి పేర్కొన్నారు. బీజేపీపై తీవ్ర విమర్శలు చేస్తూ, "కుల గణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ వేసిన చరిత్ర బీజేపీదే," అన్నారు. మహారాష్ట్రలో బీసీ గణన చేపట్టడంతో అక్కడి ప్రభుత్వాన్ని బీజేపీ కూల్చిందని, అలాగే బీహార్, జార?ండ్‌లోనూ కులగణన చేపట్టిన ప్రభుత్వాలను రాజకీయంగా భూస్థాపితం చేశారని ఆరోపించారు. బీజేపీ నేత లక్ష్మణ్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి, బీసీలను ముఖ్యమైన పదవుల నుంచి తివాచీకి నెట్టిన బీజేపీకి ఇప్పుడు బీసీ సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకురావడం దేశానికి రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. తెలంగాణలో చేసిన కుల గణనను కేంద్రం కూడా పాటించాల్సి వస్తోంది. రాష్ట్ర బీజేపీ నేతలు ఈ చట్టాన్ని ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం అని మంత్రి స్పష్టం చేశారు.

## బ్రహ్మోస్ సత్తా ఏంటో పాకిస్థాన్‌ను అడగండి

మొదటి పేజి తరువాయి

'ఆపరేషన్ సిందూర్' ద్వారా బ్రహ్మోస్ క్షిపణి తన ప్రతాపాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని ఆయన కొనియాడారు. లక్నోలోని ఉత్తర ప్రదేశ్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి ఉత్పత్తి కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' విజయం సాధించినందుకు భారత సాయుధ దళాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఉత్తర ప్రదేశ్ ప్రజల తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో మీరు బ్రహ్మోస్ క్షిపణి యొక్క ఒక గ్లింప్స్ చూసి ఉండవచ్చు. ఒకవేళ చూడకపోతే, బ్రహ్మోస్ క్షిపణి శక్తి గురించి పాకిస్థాన్ వాళ్లను అడగండి. ఇకపై ఎలాంటి ఉగ్రవాద చర్య జరిగినా దాన్ని యుద్ధ చర్యగా పరిగణిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు" అంటూ యోగి గట్టిగా హెచ్చరించారు.ఉత్తరప్రదేశ్‌ను రక్షణ ఉత్పత్తుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ నూతన కేంద్రంలో ఏటా 80 నుంచి 100 బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేయనున్నారు. ఇది దేశీయ రక్షణ మౌలిక సదుపాయాలకు కీలక చేర్పు అని ఆయన అభివర్ణించారు.ఉగ్రవాదంపై భారత్ వైఖరిని పునరుద్ఘాటిస్తూ, "ఉగ్రవాద సమస్యను పూర్తిగా అణిచివేసే వరకు దానికి పరిష్కారం లభించదు. ఇందుకోసం ప్రధాని మోదీ నాయకత్వంలో మనమందరం ఏకతాటిపై నిలబడి పోరాడాలి. ఉగ్రవాదం ప్రేమ భాషను ఎప్పటికీ అర్థం చేసుకోలేదు. దానికి దాని భాషలోనే సమాధానం చెప్పాలి. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారత్ యావత్ ప్రపంచానికి ఒక సందేశాన్ని ఇచ్చింది" అని యోగి స్పష్టం చేశారు.భారత డీఆర్‌డీఓ, రష్యాకు చెందిన ఎన్‌పీఓ మషినోస్ట్రోయేనియా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ క్షిపణి 290 నుంచి 400 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉండి, మాక్ 2.8 వేగాన్ని అందుకోగలదు. దీన్ని భూమి, సముద్రం, గగనతలం నుంచి ప్రయోగించవచ్చు. కాగా, లక్నో యూనిట్‌లో ఏరోస్పేస్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ సెంటర్ కూడా ఉంది. ఇక్కడ ఏటా 100 నుంచి 150 నెక్స్ట్ జనరేషన్ బ్రహ్మోస్ క్షిపణులు తయారు కానున్నాయి. ఇవి ప్రస్తుత క్షిపణుల కంటే తేలికగా ఉండి, మరింత ఎక్కువ దూరం లక్ష్యాలను ఛేదించగలవు.

## రావల్పిండిలోనూ మన సైన్యం కదం తొక్కింది: రాజ్ నాథ్ సింగ్

మొదటి పేజి తరువాయి

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు."ఉగ్రవాదంపై భారత ప్రభుత్వ దృఢ సంకల్పానికి, మన సాయుధ బలగాల అపార శక్తిసామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' నిలువెత్తు నిదర్శనం. ఉరి దాడుల అనంతరం సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా ఉగ్రదాడి తర్వాత వైమానిక దాడుల మాదిరిగానే, పహల్గామ్ ఘటన అనంతరం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించబోమని ప్రపంచానికి స్పష్టం చేశాం" అని రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయని, సాధారణ పౌరులకు ఎలాంటి హాని కలగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన వివరించారు.అయితే, పాకిస్థాన్ దీనికి భిన్నంగా వ్యవహరించిందని, మతపరమైన ప్రదేశాలతో సహా భారతీయ పౌర ప్రాంతాలపై దాడులకు తెగబడిందని ఆయన ఆరోపించారు. "ఇటువంటి దుశ్చర్యలకు ప్రతిగా మన సాయుధ బలగాలు అద్భుతమైన ధైర్యసాహసాలు, వ్యూహాత్మక సంయమనం ప్రదర్శించాయి. శత్రువులకు గట్టి గుణపాఠం చెబుతూ, పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండితో సహా పలు పాకిస్థానీ సైనిక స్థావరాలపై దాడులు చేసి దీటుగా స్పందించాయి" అని ఆయన గర్వంగా ప్రకటించారు. ఈ చర్యలతో సరిహద్దులకు ఆవల ఉగ్రవాదులకు సురక్షిత స్థావరాలు లేవనే బలమైన, స్పష్టమైన సందేశాన్ని భారత్ పంపిందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నవభారతం సరిహద్దులకు ఇరువైపులా నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని, ఉగ్రవాదంపై పోరులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు

# మురళీ నాయక్‌కు నివాళులు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన వీరజవాన్ మురళీ నాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. దేశ సరిహద్దుల్లో పాకి స్థాన్‌తో పోరాడుతూ.. మురళీ నాయక్ వీరమరణం పొందారని అన్నారు. మురళి చిన్నప్పటి నుంచి సైని కుడు కావాలని కలలు కన్నారని పేర్కొన్నారు. తాను చనిపోతే జాతీయ జెండా కప్పుకునే చనిపోతానని మురళీ నాయక్ అన్నారని చెప్పారు. సరిహద్దుల్లో సైనికుల త్యాగాల వల్లే మనం సురక్షితంగా ఉండగలు గుతు న్నామని పేర్కొన్నారు. చిన్నవయసులోనే అగ్నివీర్ మురళీ నాయక్ చనిపోవడం బాధాకరమని అన్నా రు. మురళీనాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం ఇవ్వనున్నట్టు ప్రక టిం చారు. అలాగే, 5 ఎకరాల పొలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు 300 గజాల ఇంటి స్థలం కేటా యిం చనున్నట్టు తెలిపారు. వీరజవాన్ మురళీనాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు.

## జవాన్ మురళి నాయక్ లాంటి వీరులను కన్న తల్లులకు.. ఈ మదర్స్ డే అంకితం..



ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మదర్స్ డే సందర్భంగా ప్రతి తల్లికి మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత్ పాక్ వార్ లో తెలుగు జవాన్ మురళీ నాయక్ తో పాటు మరో ఇద్దరు వీరమరణం పొందారు. ఏపీ(%ూూా%)లోని సత్యసాయి జిల్లా కల్లితండాకు చెందిన మురళీ నాయక్ జమ్ము కశ్మీరులోని %ూాజ% వద్ద పాకిస్తాన్ తో జరిగిన ఎదురు కాల్పుల్లో ప్రాణాలు విడిచాడు. జవాన్ మురళి నాయక్ లాంటి వీరులను కన్న తల్లులకు.. ఈ మదర్స్ డే అంకితం చేశారు షర్మిల. షర్మిల మాట్లాడుతూ.. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.. మాతృభూమి రక్షణ కోసం అసువులు బాసిన.. జవాన్ మురళి నాయక్ లాంటి వీరులను కన్న తల్లులకు.. మన దేశ రక్షణ కోసం.. కన్నప్రేమను పణంగా పెట్టిన వీరమాతలకు.. ఈ మదర్స్ డే అంకితమన్నారు. ఈ దేశ ముద్దుబిడ్డలు మన సైనికులు.. ఇలాంటి రక్షకులకు జన్మనిచ్చిన ప్రతి తల్లికి మాతృదినోత్సవ శుభాకాంక్షలు.. యుద్ధభూమిలో బిడ్డను కోల్పోయిన దుఃఖాన్ని దిగమింగుతూ.. దేశం కోసం ప్రాణత్యాగం చేశాడనే గర్వాన్ని చూపే.. అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే.. మనిషి జన్మకు, గమనానికి మూలం అమ్మ.. ఈ సృష్టిలో అమ్మ ప్రేమకు సమానమైనది మరొకటి లేదు.. అమ్మ ప్రేమ, దీవెనలే మనకు కొండంత అండ అని తెలిపారు.

## కోటపాటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): విజయవాడలో జరిగిన కోటపాటి జనార్దన్ రావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన పామూరు పట్టణ ప్రముఖులు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో షేక్ షంషూర్, బోయళ్ళ నారాయణరెడ్డి, డివి మనోహర్, సోమిశెట్టి వెంకటనారాయణ, సిద్ధమూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి, జి వెంకటరెడ్డి, ఒంగోలు చిట్టిబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కోటపాటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): విజయవాడలో జరిగిన కోటపాటి జనార్దన్ రావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన పామూరు పట్టణ ప్రముఖులు. శు భాకాంక్షలు తెలిపిన వారిలో షేక్ షంషూర్, బోయళ్ళ నారాయణరెడ్డి, డివి మనోహర్, సోమిశెట్టి వెంకటనారాయణ, సిద్ధమూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి, జి వెంకటరెడ్డి, ఒంగోలు చిట్టిబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కోటపాటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న
### మల్లె బోయిన, ఆవుల, బొట్ల



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): విజయవాడలో జరిగిన కోటపాటి జనార్దన్ రావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన పామూరు మండలం తిరగల దిన్నె టిడిపి నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య, మల్లెబోయిన గురు బ్రహ్మయ్య, ఆవుల రవణమ్మ, బొట్ల నాగార్జున. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పలువురు ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## యర్రంరెడ్డి నర్సారెడ్డి తో భేటీ అయిన మల్లె బోయిన



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర)కనిగిరి పామూరు : టిడిపి నాయకులు యర్రం రెడ్డి నర్సారెడ్డి తో భేటీ అయిన పామూరు మండలం తిరగలదిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య. ఈ సందర్భంగా తిరగలదిన్నెకు సంబంధించిన పలు రెవెన్యూ సమస్యలను ఆయనకు వివరించన మల్లెబోయిన. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
### ప్రత్యేక శ్రద్ధ చూపి ఆటో డ్రైవర్ కుమారుడి బోన్ మ్యారో చికిత్సకు
### రూ.3 లక్షల పీఎంఆర్ఎఫ్ ఎల్ ఓసీ మంజూరు



ఖమ్మం,**(నేటి శుభోదయ):** "సారూ నా బిడ్డను బతికించండయ్యా. రేక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం ఆదుకోండయ్యా.." అని వైరా పాత తండాకు చెందిన ఆటో డ్రైవర్ బానోత్ సైదులు చేసిన విజ్ఞప్తికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి కొండంత భరోసానిచ్చారు. ఆటో డ్రైవర్ బానోతు సైదులు కుమారుడైన ఏడేళ్ల ఉపేందర్ బోన్ మ్యారోకు సంబంధించిన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతుండగా అతడి తల్లిదండ్రులు పది రోజుల కిందట ఎంపీ రఘురాం రెడ్డిని కలిసి వివరించి చికిత్స చేయించేందుకు తమకు ఆర్థిక స్థోమత లేదని వివరించారు. వారి గోడు విని, అనారోగ్యంతో బాధపడుతున్న ఆ పసి బాలుడి బాధను చూసి ఎంపీ రఘురాం రెడ్డి చలించారు. వెంటనే ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్(పీఎంఆర్ ఎఫ్)కు దరఖాస్తు చేయించి, ప్రత్యేక శ్రద్ధతో ఢిల్లీలోని కార్యాలయ సంబంధిత అధికారులను సంప్రదించి బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ శస్త్ర చికిత్స కోసం రూ. 3లక్షల ఎల్ఓసీ పత్రం మంజూరు చేయించారు. ఈ మేరకు ఎంపీ రామ సహాయం ఆదివారం తన నివాసంలో సదరు ఆటో డ్రైవర్ కుటుంబానికి అందజేశారు. ఆ బాలుడి ఆపరేషన్ విజయవంతం కావాలని, వారి ఇంట మళ్లీ ఆనందాలు విరబూయాలని ఈ సందర్భంగా ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే నా ఆకాంక్ష
### దేవుణ్ణి కూడా అదే కోరుకున్నా
### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
### శంకరగిరి తండాలో శిఖర, ధ్వజ ప్రతిష్టా మహోత్సవానికి హాజరు



ఖమ్మం, నేలకొండపల్లి,**(నేటి శుభోదయ):** ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాలో జరిగిన శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, శిఖర, ధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలందరూ ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, వివిధ రంగాల్లో ఉన్న వారందరినీ ఉన్నత శిఖరాలకు చేర్చాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మంగాపురం తండా తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.





# స్వగ్రామంలో వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి

### అధికారిక లాంఛనాలతో పూర్తయిన మురళీనాయక్ అంత్యక్రియలు
### హాజరైన డిప్యూటీ సీఎం పవన్, లోకేశ్, అనిత, సవిత, సత్యకుమార్, అనగాని

సత్యసాయి జిల్లా,**(నేటి శుభోదయ):** సత్యసాయి జిల్లా కల్లితండాలో వీరజవాను మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. మురళీనాయక్ కుటుంబం వద్దకు మంత్రులు పవన్, లోకేశ్, సవిత, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఇతర ప్రముఖులంతా హాజరయ్యారు. వీరజవాన్ మురళీనాయక్?కు నివాళులర్పించారు. మురళీనాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు. మురళీనాయక్ తండాగా మారుస్తాం మురళీనాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?, మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. మురళీనాయక్ పార్థివదేహానికి నివాళులర్పించడానికి వచ్చిన లోకేశ్ కుటుంబానికి



అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అదే విధంగా జిల్లాలో మురళీనాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా మురళీనాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించినట్లు లోకేశ్ అన్నారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు కల్లితండాను మురళీనాయక్ తండాగా మారుస్తామని లోకేశ్ పేర్కొన్నారు. చిన్న వయసులో మురళీనాయక్ మృతి బాధాకరమని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### కుటుంబానికి అండగా ఉంటాం

మురళీనాయక్ కుటుంబానికి ఐదెకరాల పొలంతో పాటు మరో 300 గజాల ఇంటి స్థలాన్ని అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. మురళీనాయక్ పార్థివదేహానికి నివాళు లర్పించడానికి కల్లితండాకు వచ్చిన పవన్ మురళీనాయక్ కుటుంబానికి రూ.25 లక్షల వ్యక్తిగత సాయం చేస్తానని హామీ ఇచ్చారు. మురళీ కుటుంబానికి ఎలాంటి సాయం కావాలన్నా తమ మూడు పార్టీలు సిద్ధంగా ఉంటాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. మురళీనాయక్ కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానని పవన్ ఆకాంక్షించారు.

# అమరవీరుడా నీకు జోహార్లు

- వీర సైనికుడు మురళి నాయక్ కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ఘన నివాళి
- ఆర్మీ జవాన్ మురళీ నాయక్ పార్థివ దేహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- వీర సైనికుడికి నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్ బాబు, హెూంమంత్రి అనితా ,సవితా, అనగానే సత్యప్రసాద్ ఎమ్మెల్యేలు,ఎంపీలు





పుట్టపర్తి,**(నేటి శుభోదయ):** పాకిస్తాన్ తో జరిగిన ధర్మ యుద్ధంలో వీరోచితంగా పోరాడి అసువులు బాసి వీర మరణం పొందిన మన తెలుగు బిడ్డ మురళీ నాయక్ పార్థివ దేహానికి పూలమాలలతో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి



డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్మీ జవాన్ మురళీ నాయక్ స్వగ్రామం గోరంట్ల మండలం కల్లి తండా లో జరిగిన అంత్యక్రియలకు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రులు నారా లోకేష్ బాబు ,హెూంమంత్రి అనితా , సవితా జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ,ఇతర మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు హాజరయ్యారు. సైనికుడు మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. యావత్ భారత దేశం మీకు అండగా ఉంటుందని తెలిపారు. మురళీ నాయక్ లేని లోటు ఆ కుటుంబానికే కాదు, దేశానికీ తీరని లోటని పేర్కొన్నారు. భారత్ సత్తా ఏమిటో శత్రు దేశానికి చాటి చెప్పిన మన సైనికుడు వీర మరణం పొందిన



మన తెలుగు బిడ్డ మురళీ నాయక్ కోట్లాది మంది భారతీయుల హృదయాల్లో నిలిచిపోతారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. వీరుడా మీకు జోహార్లు అంటూ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వందనాలు తెలిపారు. వీర మరణం పొందిన సైనికుడు మురళీ నాయక్ తల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ముందుగా అంతిమ యాత్ర లో పాల్గొని అనంతరం వీర సైనికుడు మురళి నాయక్ కు ప్రభుత్వం అధికార లాంచనాలతో నిర్వహించిన అంత్యక్రియాల్లో రాష్ట్ర మంత్రులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు, హెూంమంత్రి అనితా, రాష్ట్ర మంత్రులు అనగానీ సత్య ప్రసాద్ ,ఎమ్మెల్యేలు పల్లె సింధూర



రెడ్డి,ఎమ్మెస్ రాజు ,దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,గుండు మల తిప్పేస్వామి ,ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం కూల్చివేయడం హేయమైన చర్య

### తినే కుడులో మట్టి పోస్తున్నారు
### చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కుల్చాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
### చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని వెంటనే పున: ప్రారంభించాలి.
### సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ

ఇబ్రహీంపట్నం మే 11 ( నేటి శుభోదయ): ఈరోజు ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్టకింద ఉన్న చాప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్ వెస్లీ, టీ ఎంకెఎం కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య, టీ ఎంకెఎం కేఎ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామేల్,కె జగన్, టీఎంకేఎంకేఎస్ జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, గార్లతో కలిసి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జన్ వెస్లీ గారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్ట క్రింద ఉన్న చేప పిల్లలను ఉత్పత్తి చేసే 9 ట్యాంకులను ఎందుకు కుల్చారని మత్స్యకార సంఘాలతో చర్చించకుండా కనీసం సమాచారం ఇవ్వకుండా ఎలా కుల్చివేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీని వల్ల మత్స్యకారులకు నష్టం వాటిల్లుతుందని వెంటనే చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పున నిర్మాణం చేయాలని, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 32. చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాలలో కూడా స్థలాలు కబ్జాలకు గురై సరైన సిబ్బంది లేకపోవడం వల్ల చెప పిల్లలు ఉత్పత్తి చేయలేక తెలంగాణ రాష్ట్రానికి సూమరు 400 కోట్ల రూ,, చేప పిల్లలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెచ్చుకుంటున్నారని ఇక్కడ సిబ్బందిని కేటాయించి ఉత్పత్తి కేంద్రాల అభివృద్ధి కోసం 500 కోట్ల రూ,,కెటాయిస్తే ఇక్కడ నుండే చేప పిల్లలను ఉత్పత్తి చేసుకోవచ్చాని దాని కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని త్వరలోనే ముఖ్యమంత్రి గారికి లేఖ రాస్తాన్నారు. మే 15న మత్స్యకారులు నిర్వహించే మహా ధర్నాకు



సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. టీఎంకేఎంకే స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం కాల్చడం అంటే దుర్మార్గమైన చర్య అన్నారు అధికారుల వల్ల జిల్లాలో ఉన్న మత్స్య సొసైటీలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యధావిధిగా చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్న వెంటనే ఎర్పాటు చేయాలని చేపల మార్కెట్ అనే పేరుతో కాంట్రాక్టర్లు, కొంతమంది మత్స్య శాఖ అధికారుల కమీషన్ల కోసం చేపల మార్కెట్లు కడుతున్నారని మత్స్యకారులకు ఉపాయోగం లేని స్థలంలో కట్టడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఇబ్రహీంపట్నంలో జన సాంద్రత ఉండే చోట నిర్మించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో మత్స్యకారులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతు మత్స్యకారుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయ్యిందని మత్స్యకారుకు సరైన బడ్జెట్ కేటాయించాలేదని శీల పలకలు వేస్తున్నారు తప్ప బడ్జెట్ మాత్రం కేటాయించకపోవడం దుర్మార్గమని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు అండగా సిపిఎం పార్టీ ఉంటుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ ఉత్పత్తి కేంద్ర కుల్చడం మంచిది కాదని ఇక్కడ ఉన్న భూమి సర్వే చెయించి అద్దురాళ్లు ఎర్పాటు చేయాలని, చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం పున :నిర్మాణం చేసే వరకు మత్స్యకారుల ఐక్యం చేసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామేల్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు సి హెచ్ జంగయ్య, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సి హెచ్ బుగ్గరాములు, సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తెలు ఇస్తారి, జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చనమోని రాము,గుడాల బిక్షపతి, దుస వెంకటేష్, బోళ్ల నర్సింహ్మా, మైలారం యాదయ్య, పొన్నల బిక్షపతి, పోచమోని క్రిష్ణ,బి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ది కమీషన్ల సర్కార్

### కాంగ్రెస్ ది ప్రజల గవర్నమెంట్
### ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి
### స్టేజీ పినపాక లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



తల్లాడ,**(నేటి శుభోదయ):** గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ది పూర్తిగా కమీషన్ల సర్కార్ అని, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్నామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం తల్లాడ మండలం స్టేజీ పినపాక గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం వేలాది కోట్లతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, స్థానిక నాయకులు గుర్రం శ్రీనివాసరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ప్రమాద ఘటన బాధితులకు అండగా ఉంటాం
### ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి
### మిట్టపల్లి లో గుడికొండ కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం అందజేత



తల్లాడ,**(నేటి శుభోదయ):** మండలంలోని మిట్టపల్లి గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలిన దుర్ఘటనలో నలుగురు దుర్మరణం చెందగా తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న గుడికొండ వినోద్ ను ఖమ్మ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం పరామర్శించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తో కలిసి బాధితుడి ఇంటికి వెళ్లి మాట్లాడారు. ఈ ఘటన జరగడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అండగా ఉంటామని అభయామిస్తూ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తుట్టిర్ కుటుంబ పెన్ పండూం



చింతూరు,(నేటి శుభోదయ): గడికామరాజు ఆనల్ పెన్,పరేడుగట్ట గోత్రం,(7వ గట్టు)కుటుంబల సభ్యులు పెన్ పండూం నిర్వహించడం జరిగింది, ఈ పండగలో తుష్టి వారి కుటుంబం పుట్టుక పూర్వికుల గురించి తెలుపుతూ మొక్కుబడులు చెల్లీస్తూ ఈ



జాతర చేస్తారు. ఈ పెన్ లు తెలంగాణ రాష్ట్రం, దుమ్ముగూడెం మండలం, అడవి రామవరం గ్రామం నుంచి ఆంధ్రా,తెలంగాణ సంయుక్తం గా కలుపుకొని ఆంధ్ర రాష్ట్రం లో తుష్టి వారి కుటుంబనికి సంబంధించివారినికలుస్తూ కూనవరం జీన్నెలగూడెం



(చినార్కూర్)గ్రామం లో ఘనంగా ఈ పండగను నిర్వహించడం జరిగింది. ఈ పండుగలో ఉభయ గోదావరి జిల్లాల నుంచి తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా తుట్టిర్ కుటుంబల వారు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది, ఈ పెన్లు 40 సంవత్సరాల తర్వాత వచ్చినందుకు ఆ కుటుంబికులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసారు. అలాగే వచ్చిన కులదేవతలకు ఘనంగా ఆహ్వానం పలకడం జరిగింది, పండగ జాతరను కుటుంబ సభ్యులు, ఇంటి ఆడపడుచులు, మేన వారు, అల్లుళ్లు, కోడళ్ళు అందరు కలిసి జరుపుకోవడం వలన కష్టాలు, నష్టాలు తొలిగిపోయి సుఖసంతోషాలతో ఉంటారని, అలాగే ఈ ఆనల్ పెన్ వారికీ ఎప్పటికి రక్షణగా ఉంటుంది అని ఈ పండగ ను ఘనంగా జరుపుకున్నారు.

## కొత్తగూడెం క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ప్రారంభించిన

### మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి.

### కాపు కృష్ణ టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 11, (నేటి శుభోదయ): శ్రీ శ్రీ ఎన్ ఆర్ ఫామ్ ల్యాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొత్తగూడెం క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీ స్థానిక ప్రకాశం స్టేడియంలో ఈనెల నాలుగో తేదీన



నుండి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో మొత్తం .16 జట్లు పాల్గొన్నాయి ఆదివారం జరిగే మొదటి సెమీ ఫైనల్ లో సింగరేణి బ్లాక్ డైమండ్స్ వర్సెస్ న్యూ స్టార్స్ రుద్రంపూర్ వారి మధ్య జరిగే మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించిన టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ కార్యదర్శి కాపుకృష్ణ. బ్యాటింగ్ చేసి మ్యాచ్ ను ప్రారంభించిన కొత్తగూడెం మున్సిపాలిటీ తాజా మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి. వారు మాట్లాడుతు క్రికెట్ ఆడటం వల్ల ఆహ్లాదము ఆరోగ్యం స్నేహం పెంపొందుతాయిని గెలుపోటములు సహజమని అందరం ఐకమత్యంతో మెలగాలని అన్నారు. నిర్వాహనాలో పాల్గొన్నవారు వెంకట భాస్కర్, మహేష్,అభిషేక్, విశ్వనాథ్, తేజ్, దీపు, యశ్వంత్, ఆసిఫ్, చరణ్,సురేష్, రఫీ, రమేష్, విజయ్, నిశాంత్, సుధీర్, షణ్ముఖ, నాగరాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## వీరమరణం పొందిన జవాన్లకు క్రొవ్వుతులతో మౌనం పాటించిన ఏబిసిడి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ..

### భూమాత ఒడిలో పాకిస్తాన్ యుద్ధం లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్లు మురళి నాయక్ , సచిన్ యాదవ్ రావ్ వనాంజే కు నివాళులు అర్పించిన ఇబ్రహీంపట్నం ఏ బీ సీ డీ డ్యాన్స్ అకాడమీ ...



ఇబ్రహీంపట్నం మే 11 ( నేటి శుభోదయ): అమర సైనికా మీకు పాదాబి వందనాలు , పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధం లో వీరోచితంగా పోరాడుతూ , వీరమరణం పొందిన మీకు పాదాభివందనాలు, జై జవాన్ అంటూ ఇబ్రహీంపట్నం లోని ఏ బీ సీ డీ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి , క్రొవ్వోతులను వెలిగించి జై జవాన్ , జై జవాన్ అంటూ మౌనం పాటించారు. దేశ భద్రత విషయంలో తన ప్రాణాలను పణంగా పెట్టిన మీ సేవలు ఎప్పటికి మరువలేమంటూ, మురళి నాయక్ , సచిన్ యాదవ్ రావ్ వనాంజే ల త్యాగాలను మరిలలేమంటూ , భారత దేశ రక్షణ లో ఆర్మీ దే ముఖ్య పాత్ర అంటూ యుద్ధం లో వీరమరణం పొందిన జవానులకు డ్యాన్స్ అకాడమీ విద్యార్థులూ సలా చేస్తూ , నినాదాలు ఇస్తూ నివాళులు అర్పించి, మృతి చెందిన మురళి నాయక్ ల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ , అన్నం పెట్టే రైతన్న ను , దేశాన్ని కాపాడే ఆర్మీ అధికారులకు అందరికీ పాదభివందనం చేస్తూ ఇలాంటి వారికి , వారి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డ్యాన్స్ అకాడమీ మాస్టర్ ముత్యం అన్నారు. ఈ కార్యక్రమం లో డ్యాన్స్ మాస్టర్ సురేశ్, బన్నీ, తార తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం

### కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ



మచిలీపట్నం, మే 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఈ నెల 12 వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆదివారం తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జాయింట్ కలెక్టర్ కోరారు.

## శ్రీశైలం ప్రధాన అర్చకులు సంతోష్ కి శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ ఆహ్వానం



(నేటి శుభోదయ): మే 11/ శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రావాలని ఆదివారం శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం ప్రధాన అర్చకులు సంతోష్ ని అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రాజు మరకత శివాలయం చరిత్రను సంతోష్ కి వివరించి, ఆలయ చరిత్ర పుస్తకాలను ఆయనకు అందజేశారు. దయాకర్ రాజు మాట్లాడుతూ సమయం చూసుకొని శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి తప్పకుండా వస్తానని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తానని అర్చకులు సంతోష్ తనకు తెలిపినట్లు పేర్కొన్నారు.

# రామాలయం పరిసర ప్రాంతంలోని కరకట్టపై పోస్తున్న చెత్త డంపింగ్ యార్డ్ ను తరలించాలి

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న గ్రామ పంచాయతీ అధికారులు...

### చెత్త పొగతో శ్రీరాముడికి ధూపం వేస్తున్న గ్రామపంచాయతీ అధికారులు..

### సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను ఆపి ఆందోళన చేస్తున్న ప్రజలు...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం , మే 11,(నేటి శుభోదయ):రామాలయంకు కూతవేటు దూరంలో కరకట్ట పై పోస్తున్న చెత్త డంపింగ్ ను పట్టణ శివారుకు తరలించాలని, ప్రజల ప్రాణాలతో చలగాట మాడుతున్న గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వీడాలని సిపిఎం ఆధ్వర్యంలో ముదిరాజ్ బజారు, సప్తా దిగువ, రామాలయం పరిసర ప్రాంతాల ప్రజలు కరకట్ట పైకి చెత్తను




తరలిస్తున్న పంచాయితీ వాహనాలను అడ్డుకొని ఆందోళన నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం. బి. నర్సారెడ్డి లు మాట్లాతు పట్టణం లో సేకరించిన చెత్తను కరకట్టపై పోసి తగలబెట్టడం తో పొగ కమ్ముకుని రామాలయం వైపు, కాలనీ వైపు పొగ వ్యాప్తి చెందడంతో రామాలయం వచ్చే భక్తుల తో పాటుగా పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న కాలనీ ప్రజలు తీవ్ర అస్వస్థలకు గురవుతున్నారని అన్నారు. నిత్యం డంపింగ్ చేస్తున్న చెత్త వల్ల వస్తున్న దుర్వాసన, పొగ కాలుష్యం కారణంగా పరిసర ప్రాంత ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, లివర్, కిడ్నీ, క్యాన్సర్ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని, ప్రజల ప్రాణాలు తీసుకున్న డంపింగ్ యార్డ్ ను శాశ్వతంగా ఇక్కడి నుంచి తరలించాలని అన్నారు. గతంలో సిపిఎం నిర్వహించిన పోరాట ఫలితంగా సుందరయ్య కాలనీలో చెత్త డంపింగ్ యార్డ్ ను నిర్మించారని, దాన్ని అట్టహాసంగా ప్రారంభించామని చెప్పుతున్న మంత్రులు అధికారులు స్థానిక ఎమ్మెల్యే పట్టణంలో సేకరించిన చెత్తను కరకట్ట పైన తీసుకొచ్చి ఎందుకు పోస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. భద్రాచలం శ్రీరాములు వారికి గ్రామ పంచాయతీ చెత్త పొగతో నిత్యం ధూపం పడుతున్నారని విమర్శించారు. ఈ సమస్య పట్ల జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఐటీడీఏ పీవో స్పందించాలని కోరారు.ప్రజల ప్రాణాల పట్ల గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే చెత్త డంపింగ్ యార్డ్ ను పట్టణ శివారుకు తరలించాలని లేనియెడల ప్రజా ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కమిటీ సభ్యులు చుక్కా మాధవరావు శాఖ కార్యదర్శి ధనలక్ష్మి, స్థానిక ప్రజలు సీత, హైమావతి, రామలక్ష్మి, రమణ, సీతామహాలక్ష్మి, రమేష్,రాంబాబు పిలక రెడ్డి, ఏసు,కళావతి తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ను ఢీకొని, ఎగిరి మరో కారుపై బోల్తా

### ఇద్దరు మృతి, ఆరుగురికిగాయాలు



విజయవాడ, మే 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): చెన్నై-కోల్ కత్తా జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా ఆరుగురికి గాయలయ్యాయి. ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నవ వరుడు, అతడి బావ మృతి చెందగా, ముగ్గురు చిన్నారులుసహా ఆరుగురు గాయపడ్డారు. ప్రాణాలు కోల్పోయిన ఇరువురిలో ఒకరికి గత నెల 30వ తేదీన వివాహమయ్యింది. కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, వీరవల్లి వద్ద జరిగిన ఈ ఘటన వివరాల్లోకి వెళితే, హనుమాన్‌జంక్షన్‌కు చెందిన మూడెడ్ల స్వామి వెంకట ధీరజ్ (37) సీఏ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఆడిటర్‌గా పనిచేస్తున్నాడు.అతడి చిన్న బావ చీరా నవీన్ (35) కెనరా బ్యాంక్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. గత నెల 30న ధీరజ్‌కు వివాహమైంది. ధీరజ్ భార్య రూప (32)తో కలిసి శనివారం సాయంత్రం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునేందుకు బయలుదేరారు. వీరితో పాటుగా ధీరజ్ అక్క అలేఖ్య, మరో సోదరి ప్రవల్లిక, ఆమె భర్త చీరా నవీన్‌తో పాటు ముగ్గురు చిన్నారులు కూడా విజయవాడకు కారులో పయనమయ్యారు. ఎదురుగా వస్తున్న కారు అదుపుతప్పి.. మార్గం మధ్యలో వీరవల్లి వద్ద ఎదురుగా అవతలి వైపు రోడ్డులో వేగంగా వస్తున్న కారు ఒకటి అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని, ఎగిరి వీరు ప్రయాణిస్తున్న కారుపై పడింది. అప్పటి వరకూ కారులో సరదాగా మాటలు చెప్పుకుంటూ వెళుతున్న వీరంతా తీవ్ర ప్రమాదానికి గురయ్యారు. అంబులెన్స్, ట్రక్కు ఆటోలో క్షతగాత్రులను స్థానికులు హుటాహుటిన చిన్నవుటపల్లి పిన్నమనేని సిద్దార్థ ఆస్పత్రికి తరలించారు. ధీరజ్, నవీన్ చికిత్స పొందుతూ మృతి చెందారు. ధీరజ్ భార్య రూప అపస్మారక స్థితిలో ఉంది. మృతుడు నవీన్‌కు కూడా రెండేళ్ల క్రితమే ప్రవల్లికతో వివాహం కావడం గమనార్హం. అలేఖ్య, ఆమె మూడేళ్ల కుమార్తె హంస్విక (4), కుమారుడు తనుష్ సాయి (2), ప్రవల్లిక, ఆమె రెండేళ్ల కుమార్తె ఎస్.జాన్విక గాయత్రి (1) కూడా ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఎదుటి కారు డ్రైవర్ నిర్లక్ష్యం ఎదురుగా వస్తున్న కారు డ్రైవర్, వీడియోగ్రాఫర్ కోసూరు శ్రీనివాసరావు తీవ్ర నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఘటనను బట్టి స్పష్టమవుతోంది. విజయవాడకు చెందిన అతడు హనుమాన్‌జంక్షన్‌లో ఒక శుభకార్యానికి వీడియోగ్రఫీ పని నిమిత్తం వస్తున్నాడు. శ్రీనివాసరావు కూడా గాయాలపాలై ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మానవత్వం చాటుకున్న వైద్యుడు రోడ్డు ప్రమాదానికి గురై రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న క్షతగాత్రులను గుర్తించిన డాక్టర్ బి.కిషోర్‌రెడ్డి మానవత్వం చాటుకున్నారు. ఈ మార్గంలో కారులో వెళుతున్న హైదరాబాద్ ఎమ్మోర్ హస్పటల్స్ ఎండీ డాక్టర్ బి.కిషోర్‌రెడ్డి రోడ్డు ప్రమాదాన్ని గమనించి హుటాహుటిన కిందకు దిగారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులకు ప్రాథమిక చికిత్స అందించారు.

## మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

### ఏ జే రమేష్..సిఐటియు జిల్లా కార్యదర్శి..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, మే 11,( నేటి శుభోదయం ): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ విధానాలను నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. భద్రాచల పట్టణ సిఐటియు పట్టణ కమిటీ సమావేశం ఎస్ అజయ్ కుమార్ అధ్యక్షతన కామ్రేడ్ బండారు చంద్రరావు భవన్లో జరిగింది. ఈ దేశవ్యాప్త సమ్మెలో 10 కేంద్ర కార్మిక సంఘాలతో పాటు రాష్ట్ర కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు పాల్గొంటున్నాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు లాభం చేస్తూ కార్మిక ఉద్యోగులను దెబ్బతీస్తోందని, ఇటువంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పని గంటలను పెంచుతోందని జీతాలు తగ్గిస్తుందని కార్మికులకు ఉన్న కొద్దిపాటి సౌకర్యాలను తీసివేస్తోందని అన్నారు. కావున కార్మికులు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ 20వ తేదీ స్థానిక ఎండిఓ కార్యాలయం నుండి ప్రదర్శన ఉంటుందని అందులో కార్మికులు ఉద్యోగులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్, నకిరికంటి నాగరాజు, సంద్ర భూపేందర్, గుమ్మడి నాగరాజు, ఎన్ వెంకటలక్ష్మి, పి శివకుమారి, యు రమా, చంటి, ఎన్ సంతోష్, టీ ముత్తయ్య, జె ప్రసాద్, అప్పారి రాము, పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే



దమ్మపేట ప్రతినిధి (నేటి శుభోదయ): దమ్ము పేట మండల పరిధిలో గల గండుగులపల్లి లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాది ముబారక్ కళ్యాణ్ లక్ష్మి చెక్ లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ వాణి తదితరులు పాల్గొన్నారు

## కోర్టులు-చట్టాల పై అవగాహన క్లాస్

### ప్రజా సమస్యల కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమే- మంద సైదులు




రాథోడ్...(నేటి శుభోదయ): బోనకల్, మే 11 :- బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం స్టడీ సర్కిల్ కన్వీనర్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన స్టడీ సర్కిల్లో కోర్టులు-చట్టాల పై అవగాహన అనే పాఠ్యాంశాన్ని సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మంద సైదులు బోధించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కార కోసం నిరంతరం పోరాడే ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తకు ఈ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అందుకు ఈ క్లాసు ఎంతో ఉపయోగపడుతుందని మంద సైదులు అన్నారు. మొదట నిర్జీవం-జీవ పరిణామం పుస్తకంలోని 18వ పాఠం నుండి 27వ పాట వరకు ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు మద్రి సాయికుమార్ చదివి వినిపించారు. ఈ స్టడీ సర్కిల్లో మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, కూచిపూడి మురళి కృష్ణ, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పచారి, గద్దె రామారావు, దొప్పా వీరబాబు, బోయిన గోపి, చింతల ఏడుకొండలు, యేసుపోగు బాబు, ఎరగాని కృష్ణవేణి, ఉప్పర నవ్య, చలమల హరికిషన్ రావు,చేపూరి వెంకటేశ్వర్లు, ఉప్పర శ్రీను, ఎస్కే షీలార్, చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే



దమ్మపేట ప్రతినిధి(నేటి శుభోదయ): దమ్మపేట మండల పరిధిలో గల పట్వారి గూడెం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఎల్ వి ఆర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి ఆదినారాయణ మాట్లాడుతూ సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు పాటిస్తే అనారోగ్య సమస్యలు నివారించుకోవచ్చని వైద్యులు సూచించిన మందులు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వాసం రాణి కొయ్యల అచ్యుతరావు బిగ్ టీవీ రిపోర్టర్ వినోద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆదివాసీ యువతికి ఓయూ నుంచి డాక్టరేట్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, మే 11,( నేటి శుభోదయ), భద్రాచలానికి చెందిన ఈసం జ్యోతిర్మయికి ఉస్మానియా యూనివ ర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. భౌతిక శాస్త్రంలో ఆమె సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథానికి గురువారం డాక్టరేట్ ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కుమార్తె అనురాధ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పీహె చీ (ఆర్ట్స్) పూర్తి చేసిన మొదటి ఆదివాసీ మహిళ కాగా, భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన ఆదివాసీగా జ్యోతిర్మయి రికార్డు సృ ష్టించారు. ఆమె తండ్రి అనంతయ్య భద్రాచలం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబు ల్గా విధులు నిర్వర్తిస్తుండగా, పలువురు శు భాకాంక్షలు తెలిపారు.

## శంకర్‌పల్లి మండల కురుమ సంఘం కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవం



నేటిశుభదయ ప్రతినిధి మే 11/ శంకర్‌పల్లి **(నేటి శుభోదయ):** శంకర్‌పల్లి మండల కురుమ సంఘం సర్వసభ్య సమావేశము మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య కురుమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుము సంఘం అధక్షులు కిష్టగోని సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు నరసింహులు సమక్షంలో ఈ క్రింద తెలిపిన కార్యవర్గసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మోకిల గ్రామానికి చెందిన బండమీది వెంకటయ్య, జన్వాడకు చెందిన మోత్కుపల్లి అశోక్, పిల్లిగుండ్లకు చెందిన ధరణి రాజు, మాసానిగూడకు చెందిన గంగ్యాడ శ్రీశైలం, సింగాపురంకు చెందిన జానంపేట మల్లేశంలను ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా కొండకల్ గ్రామానికి చెందిన మోత్కుపల్లి మహిపాల్, సంయుక్త కార్యదర్శులుగా శేరిగూడ గ్రామానికి చెందిన చీర శ్రీనివాస్, గాజులగూడెం గ్రామానికి చెందిన నర్సింలు, కొండకల్ గ్రామానికి చెందిన గణేష్, గోపులారం గ్రామానికి చెందిన చీర సాయి, కోశాధికారిగా పర్వేద గ్రామానికి చెందిన వెంకటేష్, కార్యదర్శులుగా సంకేపల్లి గ్రామానికి చెందిన శేఖర్, టంగటూరు గ్రామానికి చెందిన వెంకటేశం, దోబీపేట్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్, సలహాదారులుగా ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రామచంద్రయ్య, మాజీ ఎంపీపీ నర్సింలు, వెంకటేష్, జంగయ్య, చెన్నయ్య, బాలరాజ్, నర్సింలు, ఈశ్వరయ్య, శ్రీశైలం రాజమౌళి అయిలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారందరికీ రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షులు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. మండల కమిటీలో చోటు కల్పించినందుకు నూతనంగా ఎన్నికైన వారు రాష్ట్ర అధ్యక్షుడికి, జిల్లా ఉపాధ్యక్షులుకి, మండలంలో ఉన్న కురుమ సంఘం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఆర్జేసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం నగరం లోని ఆర్జేసి డిగ్రీ కళాశాల 2000- 2003 బిఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు




పలుకరించుకుంటూ సందడి చేశారు. ఆటపాట లతో ఉత్సాహం గా గడిపారు. ఒక్కసారి గా చిన్న పిల్లలు గా మారి పోయి డ్యాన్స్ లతో హుషారు గా గడిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరు కాగా విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొంటూ ఉల్లాసం గా గడిపారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.భవిష్యత్ లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.తమ కళాశాల నుండి.ఇప్పటి వరకు 25 వేల మంది విద్యార్థులుబయటకు వెళ్ళి వివిధ రకాల ఉద్యోగాలలో స్థిర పడటం అభినందనీయం అన్నారు.తమ విద్యార్థులు సేవా రంగంలో ఎల్ల వేళలా ముందుంటారని తెలిపారు. ఆర్జేసి కళాశాల అంటే క్రమ శిక్షణ కు మారుపేరని తెలిపారు. దీనిని భవిష్యత్ లోనూ చెప్పు కొనేలా విద్యార్థులు మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ శ్రీనివాస రెడ్డి, బోటనీ లక్ష్మణ్ రావు,ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, పూర్వ విద్యార్థులు రామారావు, నాగమణి, చైతన్య, సుప్రియ, వెంకటేశ్వర్లు,సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## భారత సైనికులు కోసం ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ నాయకులు



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు పట్టణములో బీజేపీ జిల్లా అధిష్ఠానం పిలుపు మేరకు మున్సిపల్ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ నేతలు.పహల్గాంలో టూరిస్టులపై దాడి చేసి 26 మందిని ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం మనందరికీ తెలిసిందే.భారత్ ప్రధాని మోదీ నాయకత్వములో ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి తీవ్రంగా నాశనము చేశారు పాకిస్తానీయులు సైన్యం చేసే దాడులను తిప్పికొడుతూ విజయవంతంగా దేశాన్ని కాపాడుతూ ముందుకు వెళుతున్నది. అందుకు గానూ భారత సైన్యం క్షేమాన్ని కోరుతూ ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ నాయకులు ప్రత్యేక పూజాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మాజీ కౌన్సిలర్ ఝాన్సీ శేఖర్,కృష్ణ యాదవ్,నాగర్ కర్నూల్ బీజేవైఎం పార్లమెంట్ కో కన్వీనర్ రవిరాథోడ్,కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్,ఎర్రవోలుమహేష్,కర్నాటి జగన్‌రెడ్డి,పవన్ కళ్యాణ్,సాయిబాబా,శ్రీనివాస్ చారి,రామస్వామి, శ్రీకాంత్ బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు ఉన్నారు.

## మే 20 న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెకు వడ్డెర వృత్తిదారుల మద్దతు

### వడ్డెర వృత్తిదారుల రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్





ఇబ్రహీంపట్నం మే 11( నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా తూర్కయాంజాల్ కేంద్రంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం దేరంగుల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్నికి ముఖ్య అతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హజరై మాట్లాడుతూ ఈ నేల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె కు తమ సంఘం మద్దత్తు ఇస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారులు అనేక సమస్యలు ఏదుర్కోన్నారని అన్నారు. వడ్డేర వృత్తిదారులకు ఏలాంటి రక్షణ లేదని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వడ్డెర వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చరిత్ర సాక్షి వడ్డెర వృత్తిదారులని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సభ్యులు వి ముత్యాలు బి వెంకటేష్ ఎన్ పాండు కే శంకర్ జి సత్యం జి కృష్ణ వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ఎప్ సెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ర్యాంకుల మోత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, మే 11, (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎప్ సెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ర్యాంకుల మోత మోగించి ప్రభంజనం సృష్టించి రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎంపీసీ విభాగం లో గుడుమసు జ్యోత్స్న ప్రియ (2524ఈ06237) 5955 ర్యాంక్, మొహమ్మద్ సన తబస్సుమ్ (2525జే01028) 7283 ర్యాంకు, దాట్ల దివ్య దర్శిని (2522జి03005) 10067 ర్యాంక్ కవురు జాహ్నవి 2526హెచ్05173) 12976 ర్యాంక్, బాజీ మోక్షిత (2521 హెచ్ 05090) 14998 ర్యాంక్, తలబత్తుల ఎస్ ఎస్ హెచ్ వంశీ ధర్ (2522 కె 02051) 15908 ర్యాంక్ సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. అదేవిధంగా బైపీసీ విభాగం లో ఒంటెద్దు గ్లోరీ (2511 హెచ్ 06440) 8994 ర్యాంకు, కుంజా సాయి పూజిత (2511 హెచ్ 01067) 12673, దాసరి స్రావిక(2513 జె 01104) 17611 ర్యాంక్ సాధించి సత్తా చాటారు. గత నెలలో ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 468 మార్కులు తోపాటు బైపీసీ విభాగంలో 438 మార్కులు సాధించి సత్తా చాటిన విషయం



తెలిసిందే ద్వితీయ సంవత్సర ఫలితాలలో 993 మార్కులు సాధించి రాష్ట్రంలోనే లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ సంస్థలు ఎంసెట్లో కూడా ఉత్తమ ప్రతిభను కనపరిచి ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో డైరెక్టర్లు మాగంటి రమేష్ బాబు మాగంటి శ్రీనివాస వర ప్రసాద్ బాబులు మెమెంటో ఇచ్చి సత్కరించి మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల లో విద్యార్థులు 60 మందికి పైగా ఎంసెట్ లో అర్హతను సాధించారని అన్నారు. అదేవిధంగా ఇంటర్లోను, ఎంసెట్ మరియు మెయిన్స్ లోను ఉత్తమ ప్రతిభను కనబరిచారని అన్నారు. ఇంటర్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు జే ఈ ఈ మెయిన్స్ వెబ్సైట్ ఫలితాలలో ర్యాంకులు మాత మోగించడం గర్వకరమని అన్నారు. ఈ ఫలితాలు తమపై బాధ్యత మరింతగా పెంచాయని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ విజయానికి కారుకులైన విద్యార్థుల తల్లితండ్రులు ఉపాధ్యాయ సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాతృ దినోత్సవాన్ని నిర్వహించిన తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు - ఉప్పల వెంకటేష్

# సృష్టికి మూలం అమ్మ

కడ్తాల్(నేటి శుభోదయ): కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రంలో మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్ అధ్యక్షతన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సౌజన్యంతో కడ్తాల్ పట్టణంలోని స్థానిక అంగన్వాడి సబ్ సెంటర్ లో మండలంలోని గర్భిణీ మహిళలకు న్యూట్రీషియన్,మెడికల్ కిట్లను కల్వకుర్తి నియోజకవర్గంలోని 3280 మంది గర్భిణీ స్త్రీలను గుర్తించి మాతృ దినోత్సవం సందర్భంగా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా,పౌష్టికంగా ఉండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజిని సాయి చంద్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ తో కలిసి ఉచితంగా మందులను(మెడికల్ కిట్లు) పంపిణీ చేశారు.కార్యక్రమాన్ని కడ్తాల్ మండల కేంద్రంలో ఆదివారం నాడు ప్రారంభించడం జరిగింది.అనంతరం జరిగిన సమావేశంలో ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ అమ్మతనం మాటల్లో వర్ణించలేనిది. అక్షరాల్లో రాయలేనిది అమ్మ ప్రేమ.అమ్మ ఈ సృష్టిలో తియ్యని పదం వెలకట్టలేని అమ్మ ప్రేమ. అపూర్వమైన బంధం అమ్మ. ఈ జన్మలో మనం చూసే ఆస్వాదించే ప్రతీ సమయం ప్రతీ క్షణం మన మాతృమూర్తి అమ్మ చూపే అనురాగం మరెవ్వరు చూపలేరనీ వారన్నారు.అమ్మ చూపే ఆప్యాయతలో ఇంకెవ్వరు సాటిరారు.ప్రస్తుత తరుణంలో యువత చెడు అలవాట్లకు బానిసై అమ్మతనాన్ని మరచి




కొంతపుంతలు తొక్కుతున్నారని అలాంటి వారిని ఆ దైవమే రక్షించాలని అన్నారు.భారతదేశం సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని మాతృమూర్తి గొప్పతనాన్ని ఆనాడే సమాజానికి చాటి చెప్పారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 240 గర్భిణి మహిళలకు మెడికల్ కిట్లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సతీమణి మంజుల,కుమారుడు కోడలు అనిల్ భావన,మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ జెడ్పిటిసిలు జర్పుల దశరథ్ నాయక్,విజితా రెడ్డి, చంద్రమౌళి, లచ్చి రామ్ నాయక్,నరసింహ,సాయిలు,లక్ష్మీ నరసింహ రెడ్డి, తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతయ్య తల కొండపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,గంప శ్రీనివాస్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్,కొమ్ము శ్రీనివాస్ యాదవ్,గోపాల్ నాయక్,సిద్ది గారి సురేష్,కొప్పు శ్రీకాంత్,ఒగ్గు మహేష్,కంబాలపల్లి శ్రీకాంత్,గణేష్,పోతుగళ్ల మహేష్,రంగయ్య,రమేష్,సాయిలు,లాల్కోట జంగయ్య,రామకృష్ణ,యాదయ్య,రమేష్,మహేష్, లాయక్ అలీ,రవి తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు సమీక్ష సమావేశాలు తప్ప సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పాలేరు రిజర్వాయర్ అనుసంధానం అడుగు ముందుకు పడడం లేదు

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్

### రబీ సీజన్ ధాన్యం దిగుమతి విషయం లో ప్రభుత్వం కి మిల్లర్ల మధ్య వివాదం పరిష్కారం చేసి ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఉమ్మడి ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు తో కలిపి ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు ముగ్గురు మంత్రులు ఉన్న అడుగు ముందుకు పడడం లేదు అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్ లో మాది నేని రమేష్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్ మాట్లాడుతూ మంత్రులు సమీక్ష




సమావేశాలు నిర్వహించడం తప్ప బడ్జెట్ లో నిధులు కేటాయింపులు మాత్రం చాలా తక్కువగా ఉన్నాయి అన్నారు. ప్రాజెక్ట్ ప్రధాన కెనాల్ పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ అనుసంధానం పనులు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఖమ్మం జిల్లా లో సాగు నీరు సమస్యలు మరింత వచ్చే అవకాశం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లాగా రబీ సీజన్ ధాన్యం క్వింటాక 67 కేజీ ల బియ్యం ప్రభుత్వం కి మిల్లర్ల అందించాలనే నిభందనలు వల మిల్లర్ల రబీ సీజన్ ధాన్యం నూకలు శాతం ఎక్కువ గా వస్తాయి గిట్టుబాటు కావడం లేదు అంటే ప్రభుత్వం మొండి గా వ్యవహరించడం తో మిల్లర్ల రైతులు ధాన్యం క్వింటాళ్ల కు ఐదు నుంచి పది కేజీలు తరుగు పేరుతో కట్టింగ్ చేస్తున్నారు అని రబీ సీజన్ ధాన్యం నుంచి ప్రభుత్వం రిటన్ బియ్యం ఖరీఫ్ సీజన్ కంటే తక్కువ తీసుకోవాలి అని డిమాండ్ చేశారు తరుగు పేరుతో రైతులు నుంచి కట్టింగ్ చేయుటకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకుండా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు, అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా లో ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, గోదవర్తి నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, సహా కార్యదర్శులు రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్, మహిళా రైతు జిల్లా కో కన్వీనర్లు బొంతు సమత, గూడూరి ఉమా, తుళ్ళూరు రమేష్, మల్లెంపాటి రామారావు దొండపాటి నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, కుసుపూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు సూపర్ సార్... మంచి పోలీసుగా పేరు తెచ్చుకున్నావు

### సిఐకి అభినందనల వెల్లువ




సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** మూడు పోలీసు కమిషనరేట్ పరిధిలో ఒకే ఒక్కడుగా, తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో పది మంది ఉత్తమ పోలీసు అధికారుల్లో ఒకరుగా, నిజమైన పోలీసు అంటే ఇలా ఉండాలి అని ప్రజల చేత విశ్వసించబడి, మన్ననలు అందుకుని, ఉత్తమ, ఆదర్శ పోలీసు అధికారిగా పోలీసు రికార్డులకు ఎక్కిన బాలానగర్ పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి.నరసింహ రాజుకు అభినందనల వెల్లువ రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు గురించి సోషల్ మీడియా, వాట్స్ అప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ లో పత్రికల్లో వచ్చిన వార్తలు చక్కర్లు కొట్టడంతో ఇనేక ప్రాంతాల నుండి ఆయన స్నేహితులు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు ఆయనను అభినందించడానికి గత మూడు రోజులుగా బాలానగర్ పోలీసు స్టేషన్ కు వెళ్ళి అభినందిస్తున్నారు. ప్రతీ ఒక్కరు ఉత్తమ పోలీసు అధికారిగా ఎంపికైనందుకు అభినందనలు తెలుపుతూ పూలు, శాలువాలు, స్వీట్ బాక్సులు ఇచ్చి అభినందనలు తెలియజేస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జనంతో బాలానగర్ పోలీసు స్టేషన్ కిటకిటలాడింది. ముఖ్యంగా బాలానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నివసించే కాలనీ సంక్షేమ సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు, వ్యక్తిగత అభిమానులు, గతంలో ఆయా పోలీసు స్టేషన్లో పనిచేయడంతో ఏర్పడిన పరిచయస్తులు అభినందించిన వాళ్లలో ఉన్నారు. వ్యక్తిగతంగా కలిసి అభినందించలేని వాళ్ళు మొబైల్ ఫోన్ ద్వారా ఫోన్ చేసి అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉత్తమ పోలీసు అవార్డుకు ఎంపిక కావడం ఆషామాషీ కాదని, దాని వెనకాల కష్టం చాలా ఉందన్నారు. బాలానగర్ పోలీసు స్టేషన్ లో సిబ్బంది, అధికారులు అంతా ప్రజలతో ఎంత సఖ్యంగా ఉన్నారో అర్థం అవుతుందన్నారు. ప్రజలను చేరదీసి వాళ్ళతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడటం, పలకరించడం, మర్యాదలో ఎక్కడ లోటు రాకుండా చూసుకోవడం, సమస్యను సమస్య పూర్వకంగా వినడం, తెలుసుకోవడం వంటి తదితర అనేక విషయాల పట్ల బాలానగర్ పోలీసు స్టేషన్ సిబ్బంది వ్యవహరించడమే స్టేషన్ కు పేరు తేవడమే కాకుండా ఉత్తమ పోలీసు అధికారిగా బాలానగర్ పోలీసుసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా టి.నరసింహ రాజును ఎంపిక చేయడానికి మెండుగా అవకాశాలు ఏర్పడ్డాయి అని అన్నారు. ఇలాంటి అధికారులు రాష్ట్రం లోని అన్ని పోలీసు స్టేషన్ లకు ఉండాల్సిన అవసరం ఉందన్నారు.



# టి.ఎస్. ఎప్ సెట్ ఫలితాల్లో అగ్రశ్రేణి ర్యాంకులతో 'హార్వెస్ట్' కళాశాల

ఖమ్మం,**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్రవిద్యాశాఖవారు ఆదివారం ప్రకటించిన ఎప్ సెట్



ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి ర్యాంకులు సాధించినట్లు 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి గానూ తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ చదువు కొనుటకు నిర్వహించే ప్రవేశ పరీక్ష టి. ఎస్ ఎప్ సెట్ ఈనెల 2వ తారీఖు నుండి 4వ తారీఖు వరకు నిర్వహించగా ఆదివారం ఫలితాలు విడుదలయ్యాయి. తమ కళాశాల నుండి ఇంజనీరింగ్ విద్యకుగానూ 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష వ్రాయగా, బి. సాయిచరణ్ 77వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. బి.సిద్దార్ద్ 193వ ర్యాంకు, ఎన్.రాఘవేంద్ర నవనీత్ 265వ ర్యాంకు, డి.శ్రీనివాస్ గౌతమ్ రెడ్డి 336వ ర్యాంకు ఎమ్. నాగయశ్వంత్ 448వ ర్యాంకు, ఆర్. వెంకటసాయి వర్షిత్ 724వ ర్యాంకు, ఎన్.సి.హెచ్. యశ్వంత్ సాయి 958 ర్యాంకులు సాధించారని వారు వివరించారు. ఎం.పి.సి విభాగంలో 5వేల లోపు 20 మంది, 10వేల లోపు 26 మంది, 20వేల లోపు 50 మంది ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరీలలో 30వేల లోపు ర్యాంకు సాధించిన 69 మంది టాప్ కళాశాలల్లో సీటు సాధించే అవకాశం ఉందన్నారు. తమ కళాశాల నుండి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 95శాతం మంది ఇంజనీరింగ్ విద్యనభ్యసించుటకు అర్హత సాధించడం జరిగిందన్నారు. బై.పి.సి విభాగంలో జి.రాణి ఉమా అలేఖ్య 120వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. తదుపరి టి.డి.వి.ఎస్.ఎస్. నయమంజలి 161వ ర్యాంకు, బి. భార్గవి 202వ ర్యాంకు, ఎం.డి. అనిష ముష్కాన్ 232వ ర్యాంకు, సరోజ్ రాజ్ పురోహిత్ 384వ ర్యాంకులు సాధించారన్నారు. ఆదివారం 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి లు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం



**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పెట్ లోని కేసరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవంను వైభవంగా నిర్వహించారు.. ఈ కల్యాణ మహోత్సవంలో గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామి వారి కల్యాణ కార్యక్రమంను నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా స్వామి వారి కల్యాణ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కోరిన కోరికలు తీర్చే లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు.

## అమరవీరులకు అశ్రు నివాళులు

### ఆర్ . పి. వి. సంస్థ ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి దిగ్భ్రాంతి




ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళీ నాయక్ బాల్యంలోనే దేశభక్తిని సొంతం చేసుకుని, భారత సైన్యంలో చేరి దేశానికి సేవలందించారని,దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మురళీ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ ల త్యాగం ముస్లిం మైనార్టీ, గిరిజన సమాజానికి చిరస్మరణీయంగా నిలుస్తుందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా లోని సంస్థ జాతీయ కార్యాలయంలో భారత్, పాకిస్తాన్ యుద్ధ భీకర పోరులో అమరులైన వారికి అశ్రు నివాళులు అర్పిస్తున్నామని ఆయన అన్నారు . దేశ రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన ఎస్ ఐ. ఇంతియాజ్, గిరిజన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల తమ కమిటీ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తుందన్నారు. పాక్ బలగాలు జరిపిన నిర్వీర్యమైన కాల్పుల్లో జమ్మూ కాశ్మీర్లో భారత జవాన్గా సేవలందిస్తున్న ఎస్ ఐ. ఇంతియాజ్ , మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన విషయం ప్రతి భారతీయుడి హృదయాన్ని తాకిందన్నారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేయడం యావత్ భారత సమాజం గర్వకారణంగా భావిస్తుందని ఆయన మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక 59వ డివిజన్ అధ్యక్షులు ఎస్ కే. జలీల్, గౌస్, హుస్సేన్, సోను తదితరులు పాల్గొన్నారు.




## వేదాద్రి గుట్ట పై లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

### కన్నుల పండుగగా వెల్జాల్ వేదాద్రి గుట్టపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

### కళ్యాణాన్ని తిలకించిన భక్తులు



తలకొండపల్లి**(నేటి శుభోదయ):** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో లక్ష్మి నర్సింహ స్వామి జయంతి సందర్భంగా వెల్జాల్ వేదాద్రి గుట్టపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికీ మహా అభిషేకం, పుష్పార్చన, అనంతరం కన్నుల పండుగగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చారాల మధ్య బ్రాహ్మణుతములు అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణాన్ని గూడ యాదగిరి నరసింహ శర్మ. శ్రీనివాసమూర్తి. మురళీ శర్మ.అజయ్ శర్మ, దత్తాత్రేయ శర్మ, శ్రవణ్ కుమార్, కుటుంబ సభ్యులు నిర్వహించారు.ఉదయమే స్వామి వారికి మహా అభిషేకము.తులసి అర్చన భక్తులచే నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి దేశ భద్రత కోసం ఒక్కొక్క తులసి ఒక ఆయుధముగా మన సైన్యానికి



ఉపయోగపడునని మన దేశానికి కావలసిన బలం సమకూర్చాలని నరసింహ స్వామిని వేడుకున్నారు.వేదాద్రి గుట్ట అంతయు లక్ష్మీనరసింహస్వామి నామంతో మారుమోగినది.లక్ష్మీనరసింహస్వామి జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్. శ్రీనివాస్ యాదవ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులందరికీ







అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ ముజబర్ రహమాన్. రిపోర్టర్ విజయలక్ష్మి వెంకటరెడ్డి దంపతులు. అశోక్ గుప్తా, ముకుందరావు పంతులు, శ్యాంసుందర్రావు, డాక్టర్ అశోక్, నరేందర్ గౌడ్, బొజ్జ రవీందర్ రెడ్డి.బండల అశోక్ రెడ్డి.యాదగిరి,ఏ రాజేందర్ రెడ్డి.బోయ నరసింహ,మురళీ శర్మ.రామ్,శేఖర్ రెడ్డి,గోపాలకృష్ణ, శివ కృష్ణ, శ్రీనివాస్ గుప్త, కృష్ణయ్య గౌడ్,వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు

# అమర త్యాగాలకు చిరునామా ప్రకాశరావు కుటుంబం

### భవిష్యత్తు పోరాటాలకు సంస్మరణ సభలు నాంది పలకాలి

### కమ్యూనిజం అజరామరం, విశ్వ వ్యాపితం

### తూము సుశీలమ్మ సంస్మరణ సభలో కూనంనేని

### అమ్మ సుశీలమ్మకు ఘన నివాళి

ఖమ్మం, బోనకల్లు ,**(నేటి శుభోదయ):** తుదిశ్వాస వరకు పేదల పక్షాన నిలిచి అనేక పోరాటాలకు కేంద్ర బిందువుగా నిలిచిన తూము ప్రకాశరావు కుటుంబం అమర త్యాగాలకు చిరునామాగా నిలిచిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మధిర తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ




ఉద్యమ పునర్ నిర్మాణంలో తూము ప్రకాశరావు చేసిన కృషి అజరామరమని ఆయన మరణానంతరం కమ్యూనిస్టు పార్టీకి దన్నుగా నిలిచిన సుశీలమ్మ ధన్యజీవి అని ఆయన తెలిపారు. ఇటీవల మరణించిన బోనకల్ మండలం రాయన్నపేట మాజీ సర్పంచ్ సిపిఐ నాయకురాలు తూము సుశీలమ్మ సంస్మరణ సభ ఆదివారం రాయన్నపేట గ్రామంలో జరిగింది. సిపిఐ నాయకులు తోట రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా పేదల హక్కుల కోసం ముఖ్యంగా భూ పంపిణీ కోసం ప్రకాశరావు చేసిన పోరాటంతో అనేక మంది పేదలకు భూములు దక్కాయని ఆయన తెలిపారు. కలకోట చెరువుపై హక్కులు పేదలకు చెందాలని ప్రకాశరావు తుదిశ్వాస వరకు పోరాడారన్నారు. ఆయన అమరత్వం తర్వాత సుశీలమ్మ గ్రామ




సర్పంచ్ గా , సిపిఐ నాయకురాలిగా కమ్యూనిస్టు పార్టీకి దన్నుగా నిలిచారని ఆ అమర దంపతుల వారసత్వాన్ని కొనసాగిస్తూ వారి కుటుంబం కమ్యూనిస్టు పార్టీకి అండగా నిలవడమే కాకుండా విభిన్న రీతిలో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం, ఆదర్శనీయమని కూనంనేని తెలిపారు. ఈ సంస్మరణ సభభవిష్యత్తు పోరాటాలకు నాంది పలకాలన్నారు. మారిన రాజకీయాల నేపథ్యంలో చట్టసభల్లో అడుగిడేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి కానీ ప్రజల పక్షాన పోరాడటంలో కమ్యూనిస్టులే ముందు వరుసలో నిలుస్తున్నారని



సాంబశివరావు తెలిపారు. అధికారం లేకపోతే అనేక పార్టీలు తెరమరుగయ్యాయని అధికారం ఉన్నా లేకున్నా 100 సంవత్సరాల నుంచి ప్రజల మధ్యలో అజేయంగా నిలిచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. సిద్ధాంత బలమే శతాబ్ద కాలంగా కమ్యూనిస్టు పార్టీని నిలబెడుతుందని కమ్యూనిజం అజరామరం, విశ్వ వ్యాప్తమని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ దాని ప్రజా సంఘాలు ఇప్పటికీ అలుపెరుగని పోరాటాలు చేస్తున్నాయని తెలిపారు. అధికారంలో లేకున్నా కమ్యూనిస్టులు తమ పక్షానే నిలుస్తున్నారని ఇందుకు సింగరేణి ఎన్నికల్లో గెలుపే నిదర్శనమన్నారు. పోరాట వారసత్వాన్ని కొనసాగించడమే సరైన నివాళి అని కూనంనేని తెలిపారు.



### సమాజ చైతన్యం కోసం పోరాడేది కమ్యూనిస్టులే : బిఆర్ ఎస్ నేత తాతా మధుసూదన్

సమాజ చైతన్యం కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని బిఆర్ఎస్ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్ తెలిపారు. సుశీలమ్మ సంస్మరణ సభలో తాతా మధుసూదన్ మాట్లాడుతూ తూము ప్రకాశరావు ది చరిత్ర కలిగిన కుటుంబమని సౌకర్యాలు లేని రోజుల్లో ప్రకాశరావు నిర్వహించిన సేవ నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. ఆయన ప్రజల కోసమే ప్రాణాలు అర్పించారని ఆయన తెలిపారు. ఖమ్మంజిల్లాలో కమ్యూనిస్టుల కారణంగానే రాజకీయ చైతన్యం వచ్చిందని ఆయన అన్నారు. ప్రకాశరావు కుటుంబ సభ్యులు, మనువలు సేవా వారసత్వాన్ని కొనసాగించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ సభలో టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, వివిధ పార్టీల నాయకులు చిదిరాల వెంకటేశ్వరరావు, జమ్ముల జితేందర్రెడ్డి, చింతలచెరువు కోటేశ్వరరావు, బత్తినేని చారిటబుల్ ట్రస్టు నిర్వహకులు బత్తినేని ప్రకాష్, ప్రకాశరావు, సుశీలమ్మల కుమార్తెలు బత్తినేని నీరజ, పారా వనజ, వట్టికొండ చంద్రమోహన్, యంగల ఆనందరావు తదితరులు ప్రసంగించగా వేదికపై సిపిఎం




రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి, శింగు నర్సింహారావు, పోటు కళావతి, బెజవాడ రవిబాబు, తాటి వెంకటేశ్వరరావు, ఏపూరి రవీంద్రబాబు, కాంగ్రెస్ నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు, బత్తినేని నాగప్రసాదరావు, ఉమ్మనేని కోటయ్య, తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

### బోనకల్ మండలం ఎల్. గోవిందాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్




ఖమ్మం, బోనకల్,**(నేటి శుభోదయ):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస



రెడ్డి తెలిపారు. ఆదివారం అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ఎల్. గోవిందాపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావునీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్ధం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూధార్ కార్డుల



జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఎల్. గోవిందాపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి (69)



దరఖాస్తులు స్వీకరించి, రశీదులు ఇచ్చారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మండలంలోని కలకోట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులు భూ సమస్యలకు సంబంధించి 200 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బోనకల్, మధిర మండల తహసీల్దార్లు ఏ. పున్నంచందర్, రాంబాబు, ఆర్ఐ లు మైథిలి, నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం నగరంలో ఆదివారం ఖానాపురం హవేలీ ప్రశాంతి నగర్ లో తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ప్రారంభించి కొలిపాక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని మాట్లాడారు . ఉద్యమకారులు ఎవ్వరు ఐధైర్యపడొద్దు . కేసీఆర్ చెప్పిన మోసపూరిత మాటల వల్లే ఈ రోజు ప్రతిపక్షం లో ఉండటానికి కారణం . ఖమ్మం జిల్లా లో క్రియాశీలక పాత్ర పోషించడమే మన పార్టీ ముందు ఉన్న లక్ష్యం అని కోదండరాం కార్యకర్తలకు పిలుపునిచ్చారు . విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న నాయకులకు ఎప్పుడు ప్రాధన్యత ఉంటుందన్నారు . కోట్లాడి తెలంగాణ తెచ్చిన దాంట్లో మనం ముందు వరసలో ఉన్నాం అని ఇపుడు చివరి వరుసలోకి నెట్టివేయబడ్డడానికి కారణం గతపాలకుల కుటీలత్వమే కారణం అన్నారు . జై తెలంగాణ అంటే ఆనాడు నవ్విన వాళ్ళు ఉన్నారని కొందరు ఆంధ్ర నాయకులు హేళన చేసి అవమానిస్తే రక్తం సల సల మసీలేదని గుర్తుచేశారు . ఎంత అవమానించినా మొక్కవోని దీక్షతో పోరాడమని , ఎంతోమంది ప్రాణత్యాగాల



ఫలమే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయిందన్నారు . నిప్పు కొరకాస్ లాగా మండి బలిదానాలు చేసుకున్న విద్యార్థులు ఎందరో ఈ రాష్ట్రం కోసం పోరాడితే ఈనాడు ఏదో పదవులు ఆశించి ఆనాడు పోరాడలేదని ప్రచారాలు చేయడం కేసీఆర్ కుటుంబం పనిగా పెట్టుకుందన్నారు . తెలంగాణ వస్తె బ్రతుకుతో పాటు బ్రతుకుదెరువు ఉంటది అనుకున్నాం కానీ తెలంగాణ వచ్చినాక మనల్ని పక్కకు నెట్టేశారని ఆవేదన వ్యక్తంచేశారు . తెలంగాణ ను పక్కకు పెట్టీ భారత పార్టీ పెట్టుకున్నరు ఇంత పోరాడినందుకు కనీసం ఇల్లు అయినా ఇస్తారనుకున్నాం కానీ ఇవ్వలేదని అన్నారు . ఈ ప్రభుత్వంలో కాస్త గుర్తింపు వచ్చిందని కౌన్సిల్ లో కూడా ఉద్యమ కారులు గురించి లేవనెత్తాను అన్నారు . ప్రతి ఉద్యమ కారుడికి 250 గజాల జాగా ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు . ఉద్యమ కారుల మిగిలిన దానికి కూడా పోరాడాల్సిన అవసరమే ఉన్నది . మన ఆకాంక్ష ను ప్రభుత్వానికి తెలిజేస్తా , హామీ అమలు అయ్యేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు . ఉద్యమ రికార్డు ను కాపాడాల్సిన అవసరం ఉందని కేసీఆర్ పాత్ర లేదని అనను కానీ , ఆయన పాత్ర తక్కువఅనిసకల జనుల పోరాట ఫలమే తెలంగాణ సాధ్యం అయిందన్నారు . చరిత్ర వక్రీకరించబడుతుంది , దాన్ని మనం మార్చాలని కేవలం కేసీఆర్ మాత్రమే తెలంగాణ సాధకుడని , ఉధ్యామకారులను హేళన చేసి బలవంతంగా పక్కకు నెట్టివేశారని వివరించారు . పార్టీ ఐతే పెట్టాం కానీ , డబ్బుల తో నిండిపోయిన ఈ రోజుల్లో నెట్టుక రాలేకపోతున్నామని రాజకీయాలు డబ్బు చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగాలని కోరుతున్నట్లు ప్రకటించారు . ఖచ్చితంగా రాజకీయాలు మారాలని జిల్లాలో , రాష్ట్రం లో మా బలం తక్కువే అయినా 7 ఏళ్లు గడిచినా కూడా దుకాణం బంధు మాత్రం చేయలేదన్నారు . కాళేశ్వరం వద్దు అన్నా కేసీఆర్ వినలేదన్నారు . కరెంట్ కొనుగోలులో కూడా లోపాలున్నాయన్నాం . ఇపుడు మేము చెప్పింది నిజం అయిందని స్పష్టం చేశారు . పని చేసుకుంటూ పోతే ఫలితం అదే వస్తుందని 100 ఏళ్ళు పోరాడితే గాని



దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మనషులుగా మిగలాలి డబ్బులుగా , భూములుగా కాదన్నారు . 7 ఏళ్లలో చాలా నిస్పృహకు గురయ్యం కానీ మూత



వేసుకోలేదని ఎక్కడో ఒక దగ్గర లక్ష్యాన్ని చేరుకుంటాం అని కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించాలని నాయకులకు సూచించారు . త్వరలో విస్తుత స్థాయి సమావేశం ఉంటుందని నిరుద్యోగం ఈ జిల్లాలో బాగా ఉందని , ఉపాధి అవకాశాలు లేక మాదక ద్రవ్యాలకు , డ్రగ్స్ కు అలవాటు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు . కుల గణన గొప్ప విషయం అని కష్టం లేకపోతే ఫలితం ఉండదు . మా కష్టానికి ప్రతిఫలమే తెలంగాణ రాష్ట్రం మేమే , మాకే అంటే కుదరదు మానవీయ మార్చేందుకు మీరందరూ కలసి రావాలి . వారం రోజుల్లో జిల్లా కమిటీ ప్రకటిస్తాం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గోపగాని శంకర్రావు , తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులుగా షేక్ సర్దార్ హుస్సేన్ , తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ , రాష్ట్ర యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలీం పాషా , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు , ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటిన ఆసరయ్య , ఖమ్మం నగర నాయకులు ఎస్కే మహబూబ్ బాషా , జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ , వైరా నియోజకవర్గ నాయకులు ఎస్కే అక్బర్ , డేవిడ్ తదితరులు పాల్గొన్నారు .

# మాతృమూర్తులకు పండ్లు పంపిణి

లివింగ్ వాటర్ చారిటబుల్ ట్రస్ట్



మంథని, మే -11, **(నేటి శుభోదయ):** మాతృమూర్తుల దినోత్సవం పురస్కరించుకొని లివింగ్ వాటర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మంథని మున్సిపల్ పరిధి లోని మాత శిశు హాస్పిటల్ లో బాలింతలకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు మంథని నవీన్ కుమార్,రణవీర్ ,రాజమ్మ సభ్యులు దేవమ్మ ,పోచయ్య అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





ఏన్కూరు,**(నేటి శుభోదయ):** మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామంలో స్వయంభుగా విచ్చేసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం నుండే స్వామివారికి సుప్రభాత సేవ, భగవత్ ఆరాధనలు, సేవా కాలము, బాల భోగము, ఆరగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. నరసింహస్వామి జయంతి సందర్భంగా వేద పండితులు 108 కళాశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు ఆలయ ప్రదక్షిణ నిర్వహించి ఉత్సవ మూర్తులను మండపంలో కొలువు తీర్చారు. ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి యాగశాలలో బ్రహ్మోత్సవాలపూజ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త మద్దికుంట నరసింహారావు, ఆలయ నిర్వహణాధికారి ప్రసాద్,అర్చకులు నాగరాజాచార్యులు, వేణుగోపాలచార్యులు, కిరణ్ కుమారాచార్యులు, కిషోర్ కుమారాచార్యులు, స్వామి వారి భక్తుడు జాలాది దొరబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

బిగ్ టివి రిపోర్టర్ బండారి సురేష్




మంథని, మే -11,**(నేటి శుభోదయ):** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ప్రముఖ టీవీ ఛానల్ బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో గ్రామస్తులకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు,మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు.నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న బిగ్ టీవీ ఛానల్ కు, శ్రీ వైద్య ఫౌండేషన్, మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్, బిగ్ టీవీ మంథని రిపోర్టర్ బండారి సురేష్, మెడికవర్ ఆసుపత్రి మేనేజ్మెంట్ గుర్రం కిరణ్, డాక్టర్ హర్షిత్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, యూనస్, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



ఏన్కూరు,**(నేటి శుభోదయ):** మండల పరిధిలోని గాల్లోడు గ్రామం లో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో భక్తులకు ఖమ్మం పట్టణానికి చెందిన సోమవరపు సుధీర్ ,లక్ష్మి దంపతులు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. నరసింహ స్వామి వారి జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజాచార్యులు, గ్రామస్తులు చేతుల మీదుగా 500 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పేలప్రోలు నరేష్, పెద్ద నరేష్, సత్యం, తోట బాబు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జే. సి. బి. తో ముళ్లకంపలను తొలగించిన సర్పంచ్ విజయకుమార్



అవనిగడ్డ, మే 11 (అజయ్ నారగాని-నేటి శుభోదయ): రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్లకంపలతో నిండిపోవడంతో తీవ్రయిబ్బందులకు గురవుతున్నారు. ఇదే రోడ్డులో పోసలమ్మ అమ్మవారి ఆలయం ఉంది. అమ్మవారి జాతర ఏడాదికోసారి గ్రామస్థులు జరుపుకుంటారు. అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారి కి ఇరువైపులా పిచ్చిమొక్కలు, ముళ్లకంపాలతో నిండిపోవడంతో గ్రామపెద్దలు ఆదివారం పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ కు దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే స్పందించిన్ సర్పంచ్ విజయకుమార్ జే. సి. బి. తెప్పించి దగ్గర ఉండి పిచ్చిమొక్కలు, ముళ్లకంపాలను తొలగించారు.దీంతో రోడ్డు విశాలంగా కావడంతో గ్రామస్తులు సర్పంచ్ దాసరి విజయకుమార్, పంచాయతీ సెక్రెటరీ బి అనితకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆప్కాబ్ చైర్మన్ గా నియమితులైన గన్ని వీరాంజనేయులకు

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు



ఏలూరు,**(నేటి శుభోదయ):** తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు , ఉంగుటూరు మాజీ శాసన సభ్యుడు గన్ని వీరాంజనేయులును ఆప్కాబ్ చైర్మన్ గా నియమించడం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉంగుటూరు శాసనసభ్యుడిగా వ్యవహరించిన గన్ని వీరాంజనేయులు గత ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని భావించగా, కూటమి పొత్తులో భాగంగా ఉంగుటూరు సీటు త్యాగం చేసినందుకు ఆప్కాబ్ చైర్మన్ పదవి ద్వారా అధినాయకత్వం సముచిత స్థానం కల్పించిందని ఎంపీ తెలిపారు. గన్ని వీరాంజనేయులకు కీలక పదవి ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చిందని ఎంపీ పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో తనతో పాటు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన గన్ని వీరాంజనేయులు కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని ఎంపీ స్పష్టం చేశారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన గన్ని వీరాంజనేయులుకు పదవుల కేటాయింపులో తగిన ప్రాధాన్యత లభించిందని ఎంపీ తెలిపారు. గన్ని వీరాంజనేయులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఆప్కాబ్ చైర్మన్ గా నియమితులైన గన్ని వీరాంజనేయులుకు ఆదివారం సాయంత్రం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మరకత శివాలయం అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు దంపతులను సన్మానించిన శ్రీశైలం దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు



**(నేటి శుభోదయ):** మే 11ప్రతినిధి/ శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు దంపతులు ఆదివారం శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. అనంతరం దయాకర్ రాజు 20వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ప్రధాన అర్చకుడు సంతోష్ ఆయన నివాసంలో దయాకర్ రాజు దంపతులను స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, చీర, పట్టు బట్టలను అందజేశారు. అనంతరం దయాకర్ రాజు మాట్లాడుతూ శ్రీశైలం ప్రధాన అర్చకులు మా పెళ్ళి రోజు సందర్భంగా మమ్మల్ని వారి నివాసంలో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అర్చకులు సంతోష్ కు దయాకర్ రాజు దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గోపులారం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన బిగ్ టీవీ యాజమాన్యం



**(నేటి శుభోదయ):** మే 11 శంకర్పల్లి : శంకర్పల్లి మండలంలోని గోపులారం గ్రామంలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ యొక్క క్యాంపు శంకరపల్లి లోని విజయ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క ఉచిత మెగా మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఈ యొక్క క్యాంపులో బీపీ, షుగర్ తో పాటు ఇతర వైద్య పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆస్పటల్ యాజమాన్యం తెలిపింది. ఉచిత టెస్టులతోపాటు ఉచిత మందులు కూడా పంపిణీ చేస్తున్నారు. ఎక్కువ శాతం వృద్ధులు ఈ యొక్క క్యాంపును సందర్శించారు వారికి ముఖ్యంగా బీపీ, షుగర్ తో పాటు మోకాళ్ల నొప్పులు ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ యొక్క క్యాంపులో 100 మంది వరకు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో గోపులారం సర్పంచ్ పొడుగు శ్రీనివాస్, చేవెళ్ల బిగ్ టీవీ రిపోర్టర్ శ్రీనివాసులు , విజయ హాస్పిటల్ మేనేజ్మెంట్ దేవిక,సంతోష్ రెడ్డి, డాక్టర్లు, నర్సులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# టిజి ఈఎపిసిఈటి 2025 ఫలితాలలో నిజామాబాద్ నారాయణ విజయభేరి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ఈరోజు ప్రకటించిన టిజి ఈఎపిసిఈటి 2025 ఫలితాలలో నారాయణ జూనియర్ కాలేజ్ నిజామాబాద్ విద్యార్థిని ఇంజనీరింగ్ విభాగంలో పంచమహల్కర్ రియా 319 ర్యాంకు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం అనేది నిజామాబాద్ జిల్లాకి గర్వకారణం అని నారాయణ కళాశాల నిజామాబాద్ ఏజిఎం కుంట లక్ష్మారెడ్డి మరియు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రవి గౌడ్ తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ మరియు అగ్రికల్చరల్ విభాగంలో వేముల పల్లి హర్షిత్ 1314, తుమ్మల నిహాల్ 2553, అంబటి శర్వాని 3029 , మాధవి నాగశ్రావ్య 4273 , లవంగ వైష్ణవి 5082 , గొల్లా సాహిత్య 5429, కత్తి నిఖిల్ కుమార్ 8432, ఆకుల సుహాస్ 8537 రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఇలా పదివేల లోపు 10ర్యాంకులు , 20వేల లోపు 26 ర్యాంకులతో ఉత్తమ ప్రదర్శన కనబరిచారని తెలిపారు. 2025 జేఈఈ మెయిన్స్ ఫలితాలలోను 99.83 లాంటి జిల్లాలో అత్యధిక పర్సంటేల్ సాధించి వరుసగా రెండవ సంవత్సరం నారాయణ కాలేజ్ విద్యార్థులు విజయ పదంలో నిలిచారని పేర్కొన్నారు. మెడికల్ విభాగంలో గాంధీ మెడికల్ కాలేజ్, సిద్దిపేట మెడికల్ కాలేజీలలో సీట్లు సాధించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మరియు బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు అలాగే సీనియర్ ఇంటర్ లో 1000 మార్కులకు కాను 993 మార్కులు సాధించి జిల్లా ఖ్యాతిని ఎలుగెత్తి చాటారు. ఇలా ఎంపీసీ మరియు బైపీసీ లో కూడా రాష్ట్రంలో మొదటి స్థానం సాధించడం గర్వకారణం. మరియు జెఈఈ,ఎంసెట్,ఐఐటి,నీట్ లాంటి ఏ పోటీపరీక్షలైనా నారాయణ కళాశాల నిజామాబాద్ జిల్లాకి గర్వకారణంగా నిలిచిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో మేదరి శేఖర్, నారాయణ విద్యాసంస్థల జిఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు, కోర్ డీన్ వీరాంజనేయ ప్రసాద్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# వీర మరణం పొందిన జవాన్ల ఆత్మ శాంతి చేకూర్చాలని ప్రత్యేక పూజలు

## మంథని బిజెపి పార్టీ నాయకులు ( చేరాల రవీందర్, మంథని ఆర్సీ ఇంచార్జ్)



మంథని, మే -11 (నేటి శుభోదయ దినపత్రిక) : పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేహేల్గాంలో అమాయక భారత పర్యాటక పౌరులపై జరిపిన దుర్మార్గపు మారణ హోమం అనంతరం ప్రస్తుతం జరుగుతున్న భారత్ -పాక్ యుద్ధంలో వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైన్యానికి అన్ని విధాల ఆత్మస్థైర్యం ధైర్యం మరియు ఆ భగవంతుని కృపాకటాక్షం కలగాలని మరియు యుద్ధంలో వీరమరణం పొందిన మన భారత జవానుల ఆత్మ శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమక్షంలో మంథని నియోజకవర్గ కేంద్రం మంథని పట్టణంలోని శ్రీశీలేశ్వర సిద్దేశ్వర ఆలయంలో భగవంతునికి అభిషేకం చేసి మరియు భారత వీర జవానుల పేరిట అర్చన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ లీడర్ ఈ కొండపాక సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఈ సమయంలో భారతీయ ప్రజలందరూ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి భారత సైన్యానికి వెన్నుదన్నుగా నిలబడాలని ప్రతి ఒక్కరూ భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని స్వాగతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ సీనియర్ నాయకులు నారమల్ల కృష్ణ, నాయకులు సామల అశోక్, దాసరి శ్రవణ్, రేపాక శంకర్, శ్రీరామోజు లక్ష్మణ్, వొడ్నాల శ్రీనివాస్, పార్వతి విష్ణు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

# దశదినకర్మకు హాజరైన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్



**(నేటి శుభోదయ):** మే 11 / శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి అనుబంధ గ్రామమైన కొజ్జగూడలో మండల బిసి సెల్ అధ్యక్షులు ఎలిమెల శివ యాదవ్ అమ్మమ్మ దినకర్మకు ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ హాజరయ్యారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి భీమ్ భరత్ నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఆమె జ్ఞాపకార్థంగా వృద్ధులకు చేతి కర్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నసీరుద్దీన్, మండల జాయింట్ సెక్రెటరీ హరియాదవ్, మండల ఎన్ఎస్ యుఐ నాయకులు శివ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పి.ఆర్. చంద్ర యాదవ్‌కు రాజ్యసభలో అవకాశం దక్కేనా

## సేవా నిబద్ధత, అనుభవం, రాహుల్ గాంధీతో సాన్నిహిత్యం కలిసి వచ్చే కీలక అంశాలు



హైదరాబాద్, 11 మే**(నేటి శుభోదయ):** తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో నిస్వార్థ సేవా దృక్పథంతో సుదీర్ఘకాలంగా పనిచేసిన ప్రముఖ నాయకుడు పి.ఆర్. చంద్ర యాదవ్ పేరు, తాజాగా ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల భర్తీ లో కీలకంగా వినిపిస్తోంది. నియమ నిబంధనలకు కట్టుబడి, పార్టీలో పలు బాధ్యతలు నిర్వహించి, క్షేత్ర స్థాయిలో పార్టీ బలపడేలా చేసిన ఆయనకు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీతో ఆయనకు ఉన్న సన్నిహిత సంబంధం, ప్రస్తుతం ఆయనకు మరింత బలం చేకూర్చుతోంది. రాహుల్ గాంధీ పాదయాత్రల సమయంలో పి.ఆర్. చంద్ర యాదవ్ అనుసరించిన క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజలతో నేరుగా మమేకమైన తీరు పార్టీ అధిష్టానానికి నచ్చిన అంశాలుగా పేర్కొనబడుతున్నాయి. వయస్సుతో పాటు అనుభవాన్ని సమతూకంగా సమర్పించగల నేతగా ఆయనను పార్టీ ఆవశ్యకతగా భావిస్తోంది. ఇదిలా ఉంటే, దేశవ్యాప్తంగా బీసీ కుల గణనపై దృష్టి పెడుతున్న కాంగ్రెస్ పార్టీ, సామాజిక న్యాయాన్ని ప్రధాన అజెండాగా ఎత్తి చూపుతోంది. ఈ నేపథ్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నదే ప్రస్తుతం పార్టీ దృష్టి. ఇది పి.ఆర్. చంద్ర యాదవ్‌కు అనుకూలంగా పనిచేసే మరో ప్రధాన అంశంగా మారింది. బీసీ వర్గానికి చెందిన వారిలో సుదీర్ఘ అనుభవం కలిగిన, నిబద్ధత కలిగిన నేతగా ఆయనకు రాజ్యసభ అవకాశం దక్కటం తథ్యప్రాయమేనన్నది తాజా రాజకీయ విశ్లేషణ. ఈ అన్ని అంశాలు – అనుభవం, రాహుల్ గాంధీకి అత్యంత సమీపత, బీసీలకు ప్రాధాన్యం ఇచ్చే సమయస్ఫూర్తి – కలిసి వచ్చి పి.ఆర్. చంద్ర యాదవ్‌కు రాజ్యసభ సభ్యత్వం రూపంలో గౌరవప్రదమైన అవకాశం కలిగే దిశగా సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# టీజీ ఈఎపిసిఈటి 2025 ఫలితాలలో వెక్టార్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** తెలంగాణ ఈఎపిసిఈటి 2025 ఫలితాలలో వెక్టార్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారు.ఇందులో మామిడి నిశాంత్ రెడ్డి1737వ ర్యాంకుతో జిల్లాలో టాపర్ గా నిలిచాడు ఆర్మూర్ చంద్రవదన్ రెడ్డి 2532వ ర్యాంకు వినాయక్ జోషి 2660 వ ర్యాంకు అర్గుల్ వెన్నెల 3554వ ర్యాంకు సాధించారు అని వెక్టార్ విద్యాసంస్థల చైర్మన్ మధుసూదన్ జోషి తెలియజేశారు.అదేవిధంగా భాషెట్టి సంజన 6,218 వ ర్యాంకు ఉట్నూర్ స్నిగ్ధ 7291 వ ర్యాంకు గొర్ల ప్రణవ్ రాజ్ 7860 వర్యాంకు అల్లరి స్నాహిని8700 వ ర్యాంకు కర్క హర్షిత రెడ్డి 9610 వ ర్యాంకు సాధించారని తెలియజేశారు మరియు 36 మంది విద్యార్థులకు గాను 20 వేల లోపు ర్యాంకులు సాధించారని అత్యధిక శాతం ఉత్తమ ర్యాంకులతో అటు జేఈఈ ఐపీఈ ఎంసెట్ లలో అద్భుతమైన ప్రతిభ కనబరచి ఎన్నో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఇందూరుకు ఘన కీర్తిని తెచ్చిపెట్టారు.ఇది వెక్టార్ కళాశాల నిరంతరం విద్యార్థుల పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక ప్రణాళిక అంకిత భావం గల ఉపాధ్యాయులు ఆదరణ గల తల్లిదండ్రులు అంతకుమించి నిరంతరం నిర్విరామంగా శ్రమిస్తున్న విద్యార్థులు వెక్టార్ విజయానికి కారకులని అన్నారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు సంఘం సంతోష్ కందోళ్ల గజానంద్ కొండవీటి కార్తీక్ విద్యార్థులను అభినందించారు

# రామాలయ మహెూత్సవానికి రావాల్సిందిగా ముస్లిం కమిటీ కి ఆహ్వానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** నందిపేట లో నిర్మించిన శ్రీరాంనగర్ రామాలయంలో మే 14, 15, 16 తేదీల్లో జరగనున్న ధ్వజ శిఖర ప్రతిష్ఠాపన మహెూత్సవానికి ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ముస్లిం కమిటీ సభ్యులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. కుల మతాల కు అతీతంగా అందరూ వచ్చి మత సామరస్యాన్ని చాటాలని కోరారు. రామాలయ కమిటీ సభ్యులు సాగర్, రాజు, రమణ రెడ్డి, నారాయణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు అహ్మద్ ఖాన్, ముస్లిం కమిటీ సభ్యులు ఉన్నారు.

# తొలి ప్రయత్నంలోనే ఎప్ సెట్ లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** తెలంగాణ ఎప్ సెట్ 2025 ఫలితాలలో నిజామాబాద్ కాకతీయ విద్యార్థులు తొలి ప్రయత్నంలో అత్యుత్తమంగా రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారని కాకతీయ విద్యాసంస్థల చైర్ పర్సన్ విజయలక్ష్మి తెలిపారు. ఇటీవల ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులు తొలి ప్రయత్నంలోనే ( లాంగ్ టర్మ్ కోచింగ్ ) లేకుండా డైరెక్ట్ ఎప్ సెట్ కు హజరై మంచి ర్యాంకులు సాధించారని పేర్కోన్నారు. ఆదివారం వెలువడిన ఫలితాలలో కాకతీయకు చెందిన విద్యార్థులు అనాస్ ఆలీ 1766 వ ర్యాంక్, ఎం. సంకేత్ 2398, జి, వేదాక్షర్ 2881, భవ్య శ్రీ 3310, యం. లోకేష్ 3671, ఎ వైష్ణవి 4172, జి రిషీక్ 5932, వి. నికేతన్ 6293 ర్యాంకులు సాధించగా వారిని అభినంధించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు, ప్రిన్సిపాల్స్ సందిప్, రణదిష్ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ శ్యాం, కాకతీయ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# రైతు ఉద్యమం బలోపేతం చేయండి




నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయ కుమార్:**(నేటి శుభోదయ):** ఈరోజు ఎస్ కే యం జిల్లా కమిటీ సమావేశం కంజర భూమయ్య అధ్యక్షతన ఎన్ఆర్ భవన్ లో జరిగింది , ఈ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్, జిల్లా ఇన్చార్జి వి, ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పెట్టు బడిదారులకు అప్పజెప్పడానికి గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి ,ఆదాని, అంబానీలకు , అప్పజెప్పాలని చూసింది ,ఈ విధానాలకు నిరసనగా రైతులు విరోచితారహితంగా, 16 నెలలు ఢిల్లీ సరిహద్దులు అనేక రూపాల్లోనిరసనలు నిర్వహించడం జరిగింది. ఈ ఉద్యమానికి తలవంచి నరేంద్ర మోడీ సంధి చేసుకొని నల్ల చట్టాలను రద్దు చేస్తున్నానని చెప్పి పార్లమెంట్ సాక్షిగా ఉద్యమకారులతో చర్చలు జరిపి రాతపూర్వకంగా హామీ ఇచ్చి, ఉద్యమకారుల డిమాండ్లను ఒప్పుకొని వాటిని నేటికీ అమలు చే యకపోవడం సిగ్గుచేటు,నేడు దొంగచాటుగా నూతన వ్యవసాయ మార్కెట్ విధానం పేరుతో మార్కెట్ వ్యవస్థను ఆధాని లాంటి పెట్టుబడిదారులకు అప్పగించడానికి కుట్రలు చేస్తున్నాడు, కనుక ఎస్కేయం జాతీయ కమిటీ పిలుపు మేరకు 20 తారీకు నాడు జరిగే సమ్మెలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రైతు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ఎస్ కే యం నిర్ణయించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా నాయకులు కే రాజన్న ,కే గంగాధర్ ,బాబన్న ,ఎస్ సురేష్, బొంబాయి గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పుష్కర పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## దళితరత్న అవార్డు గ్రహీత సక్కి సురేష్ కు సిపిఐ ఆధ్వర్యంలో సత్కారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(**నేటి శుభోదయ**): సిపిఐ పార్టీ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దళిత రత్న సక్కి సురేష్ ను నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, నాయకులు కంజర.భూమయ్య, వై.ఓమయ్యలు మాట్లాడుతూ దళితరత్న అవార్డు గ్రహీత సక్కి సురేష్ దళితుల కోసం, బహుజనుల కోసం మరింత కృషి చేయాలని, దళిత సామాజిక వర్గానికి చెందిన సబ్ ప్లాన్ నిధులు ప్రభుత్వంతో పోరాడి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేయాలని 33 వ డివిజన్ ప్రజా సమస్యలపై పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కే రాజన్న సిపిఐ నాయకులు ఫిరోజ్ అలీ,పి.హనుమన్న, గంగాధర్ పాల్గొన్నారు.

## దత్త గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన - అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(**నేటి శుభోదయ**): ఇండియా - పాకిస్తాన్ మధ్య జరుగుతున్నా యుద్ధం నేపథ్యంలో భారత త్రివిధ దళాల సైన్యానికి మనోధైర్యం ప్రసాదించాలని, భారత భూభాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మల్లారం దత్త గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యుద్ధంలో భారత్ సైన్యానికి, భారత భూభాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా కుల, మతాలకు అతీతంగా ప్రతి భారతీయుడు దగ్గర్లో ఉన్న మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని అన్నారు. కాశ్మీర్ లో పహల్గాం ఘటన తరువాత ప్రతి భారతీయునిలో మరిగిన రక్తానికి, ఆవేదనకు ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పడానికి భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం అనేది భారత్ శక్తి - యుక్తులకు నిదర్శనం అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నా పాకిస్తాన్ భారత్ చర్యను భరించలేక భారత దేశంపైన, మన పౌరులపైన దాడులకు పాల్పడటాన్ని భారత్ త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం చేసుకొని మళ్ళీ భారత్ పై దాడులు చేయడం పాకిస్తాన్ వంకర బుద్ధి, ప్రపంచదేశాలకు స్పష్టం అయిందన్నారు. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తూ భారత్ పైన దాడి చేసే శత్రు దేశాలకు భారత్ సైన్యం తగిన బుద్ధి చెప్తుందని అన్నారు. భారత్ శత్రు దేశాలు మన వైపు కన్నెత్తి చూడాలన్నా ఇక్కడ ఉన్న ఒక్క భారతీయున్ని దాటుకోవాలన్నా ఇది ఒక మోడీ గారి హెచ్చరిక అని అన్నారు. భారత్ సైన్యం తలుచుకుంటే పాకిస్తాన్ ను ఇండియా పటంలో లేకుండా చేస్తుందని భారత దేశ ప్రజలందరు మోడీ గారికి సంపూర్ణ మద్దతు ప్రకటించడాన్ని అందరూ ఉన్నారన్నారు. దేశ ప్రజలు సైతం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ కి మద్దతు ఇస్తున్నారని అన్నారు. పాకిస్తాన్ పైన భారత్ ఘన విజయం సాధించి ఉగ్రవాదం నెత్తుటితో భారత మాతకు వీర తిలకం దిద్దడమే ఆపరేషన్ సిందూర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మాతృ భూమి కోసం అమరుడై...
## ప్రాణాలర్పించిన మురళి నాయక్ సేవలు దేశం మరువదు

### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ మే 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళీ నాయక్ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నా రు. పాకిస్తాన్ తో యుద్ధంలో సత్యసాయి జిల్లాకు చెందిన సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అన్నారు. సరిహద్దుల్లో మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికే కాక రాష్ట్ర ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం అని ఎమ్మెల్యే రాము తెలిపారు. మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రాము తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశ భద్రత కోసం తన ప్రాణాలను అర్పించిన మురళీ నాయక్ సేవలు చిరస్మరణీయమైనవని నిలిచిపోతాయన్నారు. దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యువత దేశం గర్విస్తోందన్నారు. ఆయన మృతిపై భారత ప్రభుత్వం సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కష్టకాలంలో తీవ్ర బాధలో ఉన్న మురళీ నాయక్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, కూటమి ప్రభుత్వం, ఇలా ప్రతి ఒక్కరు అండగా నిలిచి వారికి మనోధైర్యం చెప్తున్నారన్నారు.అమరుడైన మురళి నాయక్ కు గుడివాడ ప్రజల తరఫున నివాళులు అర్పిస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

## నూతన దుకాణ సముదాయం
## సువిద ఆశ్రమం ప్రారంభించిన - అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయ్ కుమార్:(**నేటి శుభోదయ**): ఇందూర్ నగరం : ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నూతన దుకాణ సముదాయం మరియు సువిద ఆశ్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఇల్లు లేకుండా కిరాయి ఇళ్లలో నివసించే ఆర్యవైశ్య కుటుంబాలలో ఎవరైనా చనిపోతే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అంత్యక్రియలు నుండి దశ దిన కర్మ వరకు ఉచితంగా సువిద ఆశ్రమం లో ఆశ్రయం కల్పించడం జరుగుతుందని అన్నారు. నూతన దుకాణ సముదాయానికి మరియు సువిద ఆశ్రమం నిర్మాణానికి సహకరించిన ఆర్య



వైశ్య పెద్దలను అభినందించారు. ఆర్య వైశ్యులు హిందూ ధర్మ రక్షణ, సేవ కార్యక్రమాలతో పాటు రాజకీయంగా కూడా ఎదగాలని వారు అఖంక్షించారు. భారత్ - పాకిస్తాన్ మధ్య జరుగుతున్నా యుద్ధపరిణామాల్లో భాగంగా ప్రతి ఒక్కరు భారత్ సైన్యానికి మనోధైర్యాన్ని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని నిత్య పూజలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు కొండా వీరశేఖర్ గుప్త, కాసుబ సంపత్ కుమార్ గుప్తా, కాపర్తి వెంకటేష్ గుప్తా, మామిడి రాజేందర్ గుప్తా, దొంతుల రాజా ప్రతాప్, ఇల్లందుల ప్రభాకర్,ఆర్య వైశ్య సంఘం కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



ఇబ్రహీంపట్నం మే 11 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం మండల పరిధిలో పోల్కంపల్లి గ్రామంలో ఘనంగా 2007-08 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. పోల్కంపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు 17 సంవత్సరాల తరువాత కలుసుకున్న విద్యార్థిని విద్యార్థులు. ఉపాధ్యాయులను ఘనంగా సత్కారించిన విద్యార్థులు.పోల్కంపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వేడుకలు .భారత్-పాక్ యుద్ధంలో మరణించిన వీర జవనులకు మరియు... అప్పటి ప్రిన్సిపల్ వసంత రెడ్డి గారు మరియు తోటి విద్యార్థులకు నివాళులు అర్పించిన విద్యార్థులు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. ఒకరికి ఒకరు యోగక్షేమాలను ఎవరికి ఏ ఆపద వచ్చినా అందరము అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు.విద్యార్థిని విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలో గుర్తుచేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, రాజు, విద్యార్థిని విద్యార్థులు భార్గవ్, బాల్రాజ్, లింగం, భగత్, పద్మలీల భాగ్య, భార్గవి, అందాలు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

---

### అధికారులకు దిశా నిర్దేశం చేశారు
### పనులు నెమ్మదిగా సాగుతున్నవి
### అధికారులపై ఆగ్రహం
### 12 రోజులపాటు పండగ వాతావరణం
### ఐటీ మంత్రి శ్రీధర్ బాబు
### దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ
### శైలజా రామయ్యర్

**(చేరాల రవీందర్, మంథని ఆర్సీ ఇంచార్జ్)**

మంథని, మే -11, (నేటిశుభోదయ దినపత్రిక): శ్రీ సరస్వతి పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు.ఆదివారం కాళేశ్వరంలో విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, జ్ఞానతీర్థం, నదిలో భక్తుల స్నానమాచరించు ప్రదేశం, టెంట్ సిటీ తదితర



అంశాలను పరిశీలించారు. అనతరం టెంట్ సిటీలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రాక సందర్భంగా బందోబస్తు, పనులు పూర్తి చేయు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పనులు చాలా స్లోగా జరుగుతున్నాయని మీరే జవాబు చెప్పాలని అన్నారు. పట్టణం మొత్తాన్ని విద్యుద్దీకరణతో ముస్తాబు చేయాలని 12 రోజులు పండుగ వాతావరణం చేయాలని సూచించారు. సరస్వతి మాత విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరణ చేయాలని తెలిపారు. పిండ ప్రధాన భవనం అసంపూర్తిగా ఉందని దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు నదిలోకి స్నానాలకు వెళ్ళడానికి తాత్కాలిక



రహదారి ఏర్పాటుతో పాటు క్వియర్ మాట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా వెళ్లకుండా బారికేడ్స్, ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. నదిలో 50 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు నాటుపడవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పుష్కరాలు సందర్భంగా మొట్టమొదటిసారిగా కాలేశ్వరంలో టెంట్ సిటి ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమాలు సజావుగా, సక్రమంగా పకడ్బందీగా జరిగేందుకు మినిట్ టు మినిట్ కార్యక్రమం తయారు చేయాలని సూచించారు. హారతి కార్యక్రమం పర్యవేక్షణకు దేవాదాశాఖ నుండి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవానికి వస్తున్నారని అలాగే తదుపరి రోజుల్లో గవర్నర్, రాష్ట్ర మంత్రులు వచ్చే ఆవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహదేవ పూర్ నుండి వీధిదీపాలు ఏర్పాటుతో పాటు డివైడర్ల మధ్యలో స్ట్రిప్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని ఎక్కడ గుంతలు ఉండొద్దని ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. తాత్కాలిక బస్టాండ్ వద్ద తాత్కాలిక లైటింగ్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.



పారిశుద్ధ్యం చాలా ముఖ్యమని పట్టణం మొత్తం పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. మరుగుదొడ్ల పరిశుభ్రత పాటించేందుకు ప్రతి 30 నిమిషాలకు పరిశుభ్రం చేసే విధంగా పర్యవేక్షకులను నియమించాలని ఆయన ఆదేశించారు. పనులు పర్యవేక్షణకు నియమించిన నోడల్ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పనులలో నాణ్యత పాటించాలని నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని మంత్రి కాంట్రాక్టర్లు ను హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు స్థానికంగా ఉండి పనులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఒక్క నిమిషం కూడా కరెంటు పోవద్దని కాటారం, బీరసాగర్ నుండి విద్యుత్ సరఫరా తీసుకోవాలని అన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే తదుపరి చర్యలకు ఆరు జనరేటర్ 125 కేవీ జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని,



నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. దేవాలయం, 100 గదుల సత్రంలో జనరేటర్లు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు ప్రతి రోజు అన్నదానం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. భక్తులు నదిలోకి వెళ్ళ సందర్భంలో ఎండకు కాళ్లు కాలకుండా మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రంగులు వేసేందుకు ప్రత్యేకంగా జె ఎన్ టి యు నుంచి సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణం మొత్తం విద్యుత్తు దీపాలతో సుందరీకరణ చేయాలని, పండుగ వాతావరణం ఉండాలని పేర్కొన్నారు. మెయిన్ ఘాట్ వద్ద ఆర్చి స్లాబు వేసినట్లు దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కరాలు దగ్గర పడుతున్న సమయంలో ఎందుకు స్లాబు వేశారని, పని ఎలా అయిపోతుంది చెప్పండి అంటూ దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. స్లాబ్ చేయకుండా ఉండాల్సిందని భక్తులు నదిలోకి ఎలా వెళ్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రవాణా సౌకర్యం కల్పనకు క్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ ప్లాన్ ప్రక్కగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్,వైద్య,ఆర్అండ్‌బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిమ్రాజుపల్లి శివారులో గుర్తుతెలియని మృతదేహం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(**నేటి శుభోదయ**): నందిపేట: చిమ్రాజుపల్లి శివారు లో సుమారు 40 ఏళ్ల వయస్సున్న గుర్తుతెలియని మగవ్యక్తి మృతదేహం కనపడింది. పోలీసులు మృతుడు రెండు-మూడు రోజుల క్రితం బహుశా ఎండదెబ్బకు మృతి చెందినట్టు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుని ఒంటిపైన నీలం జీన్స్ ప్యాంటు, కాఫీ కలర్ టీ షర్ట్ ఉన్నాయి. అతన్ని గుర్తించి సమాచారాన్ని క్రింద ఇచ్చిన నంబర్లకు తెలియజేయాలని ఎస్ఐ నందిపేట్ విజ్ఞప్తి చేశారు. ఎస్ ఐ నందిపేట్: 8712659861 పిఎస్ నందిపేట్: 8712659758 సిఐ ఆర్మూర్ రూరల్: 8712659859

## ఘనంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల
## విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

### అమరావతి మీడియా అడ్మిషన్

### ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకులు తిరుమలశెట్టి కొండలరావు



మంగళగిరి:(**నేటి శుభోదయ**): నగరంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర సుబ్రహ్మణ్య సహిత శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల దేవాలయ విగ్రహ ప్రతిష్టా శిఖర ప్రతిష్టా మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతక ముందు ఉదయం ఐదు గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి రాగి యంత్రాలకు బీజాక్షర మంత్రజపం, ప్రాయశ్చిత్త హెూమపూజలు నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు విగ్రహాలకు పంచామృత ఫలరస అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 8:22లకు శ్రీ విఘ్నేశ్వర సుబ్రహ్మణ్య సహిత శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల దివ్య ప్రతిష్టా, ప్రాణ ప్రతిష్టాపన పంచలోహ ఉత్సవ విగ్రహాలు దేవాలయంలో స్థాపించారు.అనంతరం ఉదయం తొమ్మిది గంటలకు ప్రతిష్టా ప్రదేశంలో నవరత్న న్యాసము, పంచలోహ పాదరస స్థాపన, యంత్ర ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం మహా పూర్ణాహుతి హెూమం, శ్రీ సీతారామ కళ్యాణ ఉత్సవం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హాఫీజ్ పేట్ న్యూస్ పేపర్ ఆకర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక..

సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ మే 11 శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్ ): శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పేట్ డివిజన్ న్యూస్ పేపర్ ఆకర్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఆదివారం రోజున ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులు..అధ్యక్షులు మహేష్ కుమార్, ఉపాధ్యక్షులు వీరేష్ ,జనరల్ సెక్రెటరీసత్యనారాయణ,ఉమ్మడి సెక్రెటరీ లు గా హరినాథ్ రెడ్డి, సిహెచ్ రమేష్, కోశాధికారి ఓం ప్రకాష్ ,కమిటీ మెంబర్లు శ్రీకాంత్, బాలు, కేబి రాజు, జెపి నగర్ మహేష్. నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మంథని నుండి సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

### డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ ( చేరాల రవీందర్ మంథని ఆర్సీ ఇంచార్జ్)



మంథని, మే -11, నేటి శుభోదయ దినపత్రిక : మంథని పరిసర ప్రాంత ప్రయాణికులకు శుభవార్త...ఈ నెల 15 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా మంథని బస్టాండ్ నుండి కాళేశ్వరం కు ప్రతి రోజు 10 ప్రత్యేక బస్సులు నడుపనునట్లు డిపో మేనేజర్ వి.శ్రవణ్ కుమార్ ఆదివారం ఒకప్రకటన లో తెలిపినారు. మంథని నుండి కాళేశ్వరం పెద్దలకు టికెట్140 రూపాయలు పిల్లలకు 70 రూపాయలు గా నిర్ణయించబడింది.కావున ప్రయాణికులు ఈ అవకాశము వినియోగించుకొని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి కృపను పొందగలరు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కలదు. మహాలక్ష్మి పథకం వర్తించును.

## ఉల్లాసం ఉత్సాహం పూర్వ విద్యార్థుల సమావేశం



పులిచెర్ల, మే 11,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం మంగళంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 సంవత్సరంలో పదో తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం ఉత్సాహభరిత వాతావరణం లో జరిగింది. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ అలనాటి తీపి గుర్తులు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత జీవన విధానం గురించి వివరించారు. ఎంత ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశం ఉదయం నుంచి సాయంకాలం వరకు ఎంతో ఆనందంగా నిర్వహించారు. రుచికరమైన భోజనంతో విందును ఆరగించి మళ్లీ తీపి జ్ఞాపకాలతో సాయంకాలం గృహాలకు పయనమయ్యారు.

## ఆపరేషన్ సిందూర్ లో పాల్గొంటున్న వీర సైనికులకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదిస్తూ విజయం చేకూర్చాలని భగవంతుడిని కోరిన.... ఎం పి అరవింద్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(**నేటి శుభోదయ**): ఆపరేషన్ సిందూర్ లో పాల్గొంటున్న వీర సైనికులకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదిస్తూ విజయం చేకూర్చాలని భగవంతుడిని వేడుకున్నట్లు ధర్మపురి అరవింద్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు "మనం సైతం దేశం కోసం" కార్యక్రమంలో భాగంగా సరిహద్దుల వద్ద పోరాడుతున్న సైనికులకు విజయం, ఆయురారోగ్యాలను వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఆదివారం నిజామాబాద్ నగరంలోని సారంగాపూర్ హనుమాన్ మందిరంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్





కులాచారితో కలిసి ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. కాశ్మీర్ లోని పహల్గామ్ ఘటనలో 27మంది భారతీయులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఈ ఘటన అనంతరం ఆపరేషన్ సిందూర్ లో పాల్గొంటున్న ప్రతి సైనికుడిని ఆ భగవంతుడు సదా కాపాడాలని వేడుకున్నారు. మనం సైతం దేశం కోసం కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు. ఆ సీతారామ లక్ష్మణ ఆంజనేయులు వారి ఆశీస్సులతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, బీజేపీ రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దగొట్టిగల్లు సమీపంలో ఆర్టీసీ బస్సు కారు ఢీ







**పులిచెర్ల, మే 11,(నేటి శుభోదయ) : తిరుపతి -పీలేరు రహదారిలో పెద్దగొట్టిగల్లు సమీపంలో తిరుపతికి నుంచి రాయచోటికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు, కడప నుంచి తిరుపతికి వెళ్తున్న కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులోని ప్రయాణిస్తున్న ఆరుగురుకి గాయలాయ్యాయి.క్షతగాత్రులను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన్నట్లు సమాచారం.**

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో వైభవంగా జ్యోతుల మహోత్సవం



పులిచెర్ల, మే 11,(నేటి శుభోదయ) : రొంపిచర్ల, నడింపల్లి లో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో జ్యోతుల మహోత్సవం వైభవంగా జరిగింది. అమ్మవారికి పొగట వీర క్షత్రియ మహిళలు జ్యోతులు వెలిగించి హారతులు పట్టారు. అమ్మవారిని జ్యోతులతో పురవీధుల్లో గ్రామోత్సవం జరిపారు. జ్యోతి మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు, అలంకారములు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పలు ప్రాంతాల నుంచి తొగట వీర క్షత్రియులు, పరిసర గ్రామాల ప్రజలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

## మూగ జీవాలకు ఆహారాన్ని అందించిన
### ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్సీ తాతా, బీఆర్ఎస్ సీనియర్ నేత దిండిగాల



ఖమ్మం,(నేటి శుభోదయ): వేసవి కాలంలో ఆకలితో నకనకలాడుతున్న మూగజీవాలకు (కోతులు) ఆదివారం ఆహారాన్ని బిఆర్ ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు అందించారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్ తదితరులు ఆహారాన్ని (పండ్లు)అందించారు. అడవుల్లో పండ్లు, ఫలాలు దొరకని పరిస్థితులు తలెత్తడంతో కోతులు ఆకలితో అలమటిస్తూ ఆహారాన్ని వెతుక్కుంటూ రోడ్లపైకి రావడం





జరుగుతుంది. కాగా ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీ మధుసూదన్, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్ తదితరులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం దాసుతండాలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ-హరిసింగ్ ఇంట్లో జరిగిన శుభ కార్యానికి హాజరై ఖమ్మం తిరిగి వస్తుండగా రోళ్లపాడు అటవీ ప్రాంతంలో రోడ్డుపై ఆగి కోతులకు అరటి పండ్లు,పుచ్చ కాయలు,నీళ్లు అందించి వాటి ఆకలిని, దాహార్తిని తీర్చి పుణ్యం మూట కట్టుకున్నారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం-ఇల్లందు-కొత్తగూడెం మార్గంలో తరుచూ రాకపోకలు సాగిస్తుంటారు.ఈ సందర్భాలలో ఎంపీ రవిచంద్ర తన కారులో అరటి పండ్ల గెలలు వేసుకుని వచ్చి ఆ మూగ జీవాలకు ఆహారాన్ని అందించి వాటి ఆకలి తీరుస్తుంటారు.ఇదేమాదిరిగా ఆదివారం ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ సీనియర్ నేత దిండిగాల తదితరులతో కలిసి వాటికి ఆహారాన్ని అందించి తమ విశాల హృదయాన్ని,దయాగుణాన్ని మరోసారి చాటుకున్నారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి జయంతి



పులిచెర్ల, మే 11,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వామి వారి జయంతిని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం హోమాలు జరిపారు అనంతరం స్వామి వారికి అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. స్వామివారికి వేదమంత్రాలతో ప్రధాన అర్చకులు అనంతకుమారాచార్యులు కళ్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిపారు ఉభయదారులు కొంగరవారిపల్లెకు చెందిన సూర్యనారాయణ పిళ్లై కుటుంబ సభ్యులు, ఆనంద కుటుంబ సభ్యులు, భాను ప్రకాష్ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం





**మెదక్ జిల్లా: మే 11 (నేటి శుభోదయ ప్రతినిది శ్రీనాథ్ చారి): కొలిచిన వారి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న రేగోడ్ మండలం లోని మర్పల్లి గ్రామంలో శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హాజరైన రేగోడుమండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గున్న సంగమేశ్వర్ మరియు కురుమ సంఘం అధ్యక్షులు రఘుపతి.సభ్యులు అంబయ్య పాపయ్య మల్లేశం బీరప్ప రాములు నర్సింలు శ్రీకాంత్ సంగమేశ్ మరియు భక్తులు హాజరయ్యారు**

## ఎస్ పి ఎస్ యు లో మరో తెలుగు విద్యార్థి మృతి?
### సైలెంట్ గా సెటిల్మెంట్ చేసుకుంటున్న యాజమాన్యం
### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
### రెండు నెలల వ్యవధి లో ఇద్దరు ఆంధ్ర విద్యార్థుల మరణం
### ఉన్నత విద్య కోసం వెళ్లి ఆంధ్ర విద్యార్థి ఆత్మహత్య?



నూడిల్లీ,(నేటి శుభోదయ): రాజస్థాన్ లో ఆంధ్ర విద్యార్థుల మరణాలు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయి అనేది సమాచారం.కొన్ని సందర్భాల్లో ఇవి ప్రమాదాలు లేక అనారోగ్య కారణాల వల్ల సంభవిస్తుండగా,మరికొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలు లే కాక హత్యలు కూడా జరుగుతున్నాయా అనే అనుమానాలకు తావిస్తుంది.తాజాగా రాజస్థాన్ లోని ఉదయపూర్ సిటీ లోని సర్ పదంపట్ సింఘానియా విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థి శనివారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు సమాచారం.సుమారు గత రెండు నెలల క్రితమే ఉన్నత చదువుల కోసం వెళ్లిన ఒక తెలుగు విద్యార్థి క్యాంప్ కు వెళ్లి ప్రమాదవశాత్తు జలపాతములో పడి మరణించగా,ఒంగోలు గ్రామానికి చెందిన లోహిత్ సాయి కృష్ణ అనే యువకుడు శనివారం ఉదయం ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం 2007వ సంవత్సరంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ సిటీ లో జే కే సిమెంట్ గ్రూప్ స్థాపించిన సర్ పదంపట్ సింఘానియా ఓ ప్రముఖ ప్రైవేట్ విశ్వ విద్యాలయం.ఆధునిక వసతులతో నిర్మించిన ఈ విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల ప్రాంతం నుండి లోహిత్ సాయి కృష్ణ అనే యువకుడు బీటెక్ విద్యనభ్యసిస్తున్నాడని, అనుమానాస్పద స్థితిలో శనివారం ఉదయం హాస్టల్ గదిలో ఉరి వేసుకుని మరణించగా గమనించిన స్నేహితులు విషయాన్ని యాజమాన్యానికి తెలియజేసినట్లు సమాచారం.ఏది ఏమైనా ఉన్నత చదువుల కోసం వెళ్లి రెండు నెలల వ్యవధిలోనే ఇద్దరు తెలుగు విద్యార్థులు మరణించడం అనేక అనుమానాలకు తావిస్తుందని, అనుమానాస్పదంగా జరుగుతున్న ఈ మరణాలు బహిర్గతమైతే కొత్త అడ్మిషన్లపై ప్రభావం పడుతుందని యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా సైలెంట్ గా సెటిల్మెంట్ చేసుకుంటున్నట్లు బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఈ విషయంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దృష్టి సారించి, సర్ పదంపట్ సింఘనియా యూనివర్సిటీలో తెలుగు విద్యార్థుల మరణాలపై విచారణ జరిపించి నిజాలను నిగ్గు తేల్చాలని ఆ యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నల్లమట్టి తరలింపులో ఎలాంటి ఆటంకం కలగకూడదు: ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: నందిపేట:(**నేటి శుభోదయ**): గోదావరి తీరంలోని నల్లమట్టి రైతుల భూములకు అమూల్యమైన సహజ వనరుగా ఉందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మట్టిని తరలిస్తున్న రైతులకు ఎలాంటి అడ్డంకులు కలగకుండా అధికారులు సహకరించాలని సూచించారు. ఆదివారం ఆయన డొంకేశ్వర్ మండలంలోని అన్నారం, సిర్పూర్ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "గతంలో మన భూములు పశువుల ఎరువులతో సారవంతంగా ఉండేవి. ఇప్పుడు పశువుల ఎరువులు దొరకడం లేదు. అందుకే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పరిసరాల్లో ఉన్న నల్లమట్టి అత్యుత్తమమైనదిగా రైతులు గుర్తించి పొలాలకు తీసుకెళ్తున్నారు" అన్నారు. రైతులు సిర్పూర్ నుండి కమ్మర్పల్లి వరకు టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తుండగా, అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చామని తెలిపారు. ఎవరూ సమస్యలు సృష్టించరాదని స్పష్టం చేశారు.

**టిప్పర్ డ్రైవర్లకు సూచన:**

"మట్టి రోడ్లపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైతే



చెక్కలతో మూతలు వేయాలి. మట్టి రోడ్లపై పడితే బైక్‌పై వెళ్తున్నవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది" అని హెచ్చరించారు.

**వడ్ల కొనుగోళ్ల కేంద్రం పరిశీలన :**

అన్నారం గ్రామంలో వడ్ల కొనుగోళ్ల కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 8 లక్షల టన్నుల వడ్లు కొనుగోలు చేసిందని తెలిపారు. ట్రాన్స్‌పోర్ట్ లో ఇబ్బందులు ఉన్నా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**పరామర్శ:**



ఇటీవల అన్నారం మాజీ సర్పంచ్ మంగళవారం పోషన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పర్యటనలో తాహర్బిన్ హమ్‌దాన్, కాంగ్రెస్ నేతలు భూమేష్ రెడ్డి, భరత్, బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పాపం ఎవరిది..?

### అమ్మతనంపై కడుపు ' కోత ' సిరులు కురిపిస్తున్న సిజేరియన్లు
### వికటిస్తున్న వైద్యం
### నిర్జీవంగా మారుతున్న మాతృమూర్తులు
### "షో"కా(సు)జులకే పరిమితమవుతున్న తనిఖీలు
### పైసా మే పరమాత్మ అంటున్న నిర్వాహకులు

ఖమ్మం, తల్లాడ,(**నేటి శుభోదయ**): మాతృ దినోత్సవం నాడు సోషల్ మీడియాలో స్టేటస్లు పెట్టుకోవడం కాదు అమ్మ తనం అంటే అమ్మ అంటే అనురాగం, ఆప్యాయత,నిస్వార్థ ప్రేమ. అందుకే అమ్మను మించిన దేవుడు లేడు అంటారు. ప్రతి మనిషికి మొదటి బంధం అమ్మ. మొదటి లోకం అమ్మ. మొదటి మాట అమ్మ.మొదటి పరిచయం అమ్మ.మొదటి అడుగు అమ్మ. ఇలా చెప్పుకుంటే ఒకటి అమ్మ మాటకి అర్థాలు అనంతం. కానీ నేటి సమాజంలో కొంతమంది కాసులు కక్కుతి పడి ధనార్జనే ధ్యేయంగా నిర్దాక్షిణ్యంగా అమ్మతనంపై కడుపుకోత పెడుతున్నారు. ఎంతోమంది తల్లులను 35 సంవత్సరాలకే నిర్జీవంగా మారుస్తున్నారు.కొన్ని సందర్భాలలో అమ్మకి తన పురిటి బిడ్డను దూరం చేస్తున్నారు.మరి ఎంతోమంది కంటి బిడ్డలకు తల్లులను దూరం చేస్తున్నారు. ఇలా ఎవరు ఏమైపోతే వారికి ఏమిటి? వారికి కావలసింది కాసులు మాత్రమే. అవసరమైతే వాటికోసం చంపటానికైనా సిద్ధపడుతున్నారు అంటే ఈ పాపం ఎవరిది? ప్రభుత్వం చేస్తున్న చట్టాలు పనిచేస్తున్నాయా? వేలకు వేలు జీతాలు తీసుకుంటున్న అధికారులు ఏం చేస్తున్నట్టు అనే ప్రశ్నలు తలెత్తక మానవు. ఖమ్మం జిల్లాలో వైద్యం వ్యాపారంగా మారడంతో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారీతిగా గల్లి గల్లీకి ప్రవేట్ హాస్పిటల్స్ పుట్టగొడుగుల్లా వెలుస్తూన్నాయి. ధనార్జనే ధ్యేయంగా పరిమితికి మించి వైద్యం చేయటం, ప్రాణానికి ప్రమాదం జరిగితే కాసులతో కొనేయటం పరిపాటిగా మారింది. కొంతమంది ప్రభుత్వ అధికారులు కూడా మెడికల్ మాఫియాకు అండగా నిలబడటం వలనే కొన్ని ప్రైవేటు ఆసుపత్రులకు సిజేరియన్ ల ద్వారా సిరులు కురిపించే యంత్రాలుగా మారుతున్నారు గర్భిణీలు. ఇది ఏమిటని ఎవరైనా ఎదురు తిరిగి ప్రశ్నిస్తే వీలైతే కాసులతో కొనేస్తారు,లేకుంటే తనకున్న ఆర్థిక,అంగబలంతో బెదిరిస్తుంటారు. ఏదేమైనా చివరికి వారి పంతం నెగ్గించుకోవడానికి జిల్లా అధికారులనయన పేపర్ చాటును మూటలతో నోరు మూయించేస్తాం అని బహిరంగంగానే చెప్పుకునే స్థితికి ప్రవేట్ ఆసుపత్రి నిర్వాహకులు ప్రవర్తిస్తున్నారంటే అధికారులకు, ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు మధ్య ఉన్న ఆర్థిక బంధం ఏ పాటితో అర్థం చేసుకోవచ్చని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఖమ్మం జిల్లా, వైరా మండల కేంద్రంలో విచ్చలవిడిగా అమ్మతనంపై కడుపు కోతలు చేస్తూ ఎంతోమంది మాతృమూర్తులను 35 సంవత్సరాలకే నిర్జీవంగా మారుస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కలెక్టర్,మంత్రులను,జిల్లా అధికారులను, ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా ఇదే వైరా లో ఓ స్వచ్ఛంద సంస్థ పేరుతో వైద్యశిబిరాలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్స పేరుతో ఎంతో మంది కి అన్యాయం జరుగుతున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని స్థితి నెలకొంది. కంటి ఆపరేషన్ ఫైల్ అయిన బాధితులకు పరిహారం పేరుతో సరిపెట్టుకుంది ఎవరూ అనే దానిపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని వైరా నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## కేంద్ర హిందీ సలహా సంఘం సభ్యునిగా ఆచార్య యార్లగడ్డ



విశాఖపట్నం, మే 11 (అజయ్ నారగాని - నేటి శుభోదయ): కేంద్ర వైద్య మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న హిందీ సలహా సంఘం పునర్నిర్మాణానికి సంబంధించి కీలక నియామకాలు చోటు చేసుకున్నాయి. పద్మభూషణ్ పురస్కార గ్రహీత, సాహిత్య విమర్శకుడు, ప్రఖ్యాత రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ సంఘానికి సభ్యునిగా ఎంపికయ్యారు. హిందీ సలహా సంఘం కేంద్ర మంత్రిత్వ శాఖల హిందీ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తూ, భాషా పరంగా సమతుల్యతకు దోహదపడే విధంగా పని చేస్తుంది. ఇందులో మొత్తం పదిహేడు మంది సభ్యులు ఉండగా, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాత్రమే దక్షిణ భారతదేశం నుంచి ఎంపిక కావటం ప్రాధాన్యతను సంతరించుకుంది. భాషా భిన్నతలు గల దేశంలో, దక్షిణాది రాష్ట్రాల హిందీ మద్దతుదారుల జ్ఞానం, అనుభవం కూడా కేంద్ర సంస్థల్లో ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. యార్లగడ్డ నియామకం ఈ కోణంలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. ఆచార్య యార్లగడ్డ హిందీ భాషా అభివృద్ధికి చేసిన కృషి సుపరిచితమే. అటు తెలుగులో, ఇటు హిందీలో అత్యున్నత ప్రతిభను ప్రదర్శించే సాహితీవేత్తగా ఆయనకు దేశవ్యాప్తంగా గుర్తింపు ఉంది. ఆయన చేసిన సాహితీ సేవలకుగాను పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి అత్యున్నత పురస్కారాలు లభించాయి. ఈ నియామకం మూడేళ్ల కాలానికి వర్తిస్తుంది. ఈ వ్యవధిలో హిందీ పరిపాలనా వ్యవస్థలలో సమగ్రత, ప్రాంతీయ భాషలతో మైత్రి, హిందీ కార్యక్రమాలలో సమగ్ర మానవ వనరుల వినియోగానికి సంబంధించి యార్లగడ్డ సలహాలు దిశానిర్దేశకంగా పని చేయనున్నాయి. ఈ సంఘంలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సభ్యత్వం దక్షిణాది రాష్ట్రాల మేధస్సుకు వచ్చిన గౌరవమే కాక, భాషా సమరసతకు దోహదపడే శుభ సంకేతంగా భావించవచ్చు.

## స్పోర్ట్స్ హబ్ ను సందర్శించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

### క్రీడాకారులకు ఏర్పాట్లు బాగున్నాయని నిర్వాహకులు బోడేపూడి రాజాకు అభినందన



ఖమ్మం,(**నేటి శుభోదయ**): నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలో నూతనంగా ప్రారంభమైన స్పోర్ట్స్ హబ్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం రాత్రి సందర్శించారు. నిర్వాహకులు బోడేపూడి రాజా స్వాగతం పలికి స్పోర్ట్స్ హబ్ ప్రత్యేకతలు వివరించారు. ఎంపీ స్వయంగా ఆ ప్రాంగణమంతా కలియతిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల కోసం.. ఓపెన్ స్విమ్మింగ్ పూల్, అధునాతన సౌకర్యాలతో జిమ్, ఇతర క్రీడా ఏర్పాట్లు చేయడం ఎంతో బాగుందని నిర్వాహకులు బోడేపూడి రాజాను అభినందించారు. ఔత్సాహిక క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్పోర్ట్స్ హబ్ ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవులు ప్రకటించిన ఏపీ హై కోర్ట్

విజయవాడ,(**నేటి శుభోదయ**): హైకోర్టుకు ఈ నెల 12 నుంచి జూన్ 13 వరకు వేసవి సెలవులు ప్రకటించారు. తిరిగి జూన్ 16 నుంచి పూర్తిస్థాయి కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అత్యవసర వ్యాజ్యాల విచారణకు వెకేషన్ కోర్టులు ఏర్పాటు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. మొదటి దశ వెకేషన్ కోర్టులు ఈ నెల 15, 22, 29వ తేదీల్లో విచారణలు చేపడతాయి. ఇందులో భాగంగా మే 15, 22వ తేదీల్లో న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ వై.లక్ష్మణరావు డివిజన్ బెంచ్‌గా జస్టిస్ చల్లా గుణరంజన్ సింగిల్ బెంచ్‌గా విచారణలు చేయనున్నారు. మే 29న జస్టిస్ ఎన్.హరినాథ్, జస్టిస్ వై.లక్ష్మణరావు డివిజన్ బెంచ్‌గా జస్టిస్ చల్లా గుణరంజన్ సింగిల్ బెంచ్‌గా కేసులు విచారించనున్నారు. రెండోదశ వెకేషన్ కోర్టులు జూన్ 5, 12వ తేదీల్లో విచారణ చేపడతాయి. జూన్ 5, 12వ తేదీల్లో జస్టిస్ జస్టిస్ ఎం.కిరణ్మయి, జస్టిస్ టి.సి.డి.శేఖర్ డివిజన్ బెంచ్, జస్టిస్ కుంచం మహేశ్వరరావు సింగిల్ బెంచ్ నిర్వహిస్తారు.

## పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ,:** ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు గట్టి జవాబు ఇచ్చామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆదివారం ఉత్తర్ ప్రదేశ్ లో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ను రాజ్‌నాథ్ సింగ్ వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నామని చెప్పారు. కేవలం పాకిస్తాన్ సరిహద్దే కాదు.. రావల్పిండి పైనా దాడి చేశామన్నారు. బ్రహ్మోస్ క్షిపణితో శత్రువుకు మన శక్తిని తెలియజేశామని అన్నారు. 40 నెలల్లోనే బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్‌ను పూర్తి చేశారని ఇంత తక్కువ సమయంలో ఈ యూనిట్ సిద్ధం చేసిన వారికి అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. కాగా.. దాదాపు రూ.300 కోట్ల ఖర్చుతో బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికోసం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఉచితంగా 80 హెక్టార్ల స్థలాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగి మాట్లాడుతూ.. బ్రహ్మోస్ క్షిపణి పనితీరు ఎలా ఉంటుందో పాకిస్తాన్‌ను అడగండని చమత్కరించారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి భారత్ సందేశం ఇచ్చిందని చెప్పారు.

## మురళీ నాయక్ కుటుంబానికి రూ.50 లక్షలు, 5 ఎకరాల పొలం.. తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం!

**అమరావతి,:** సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతూ వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు కాసేపటికి క్రితం ముగిశాయి. అగ్నివీరుడు మురళీ భౌతికకాయానికి స్వగ్రామం కళ్లితండాలో అధికారిక లాంఛనాలతో ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించింది. వీరజవాన్‌ను కడసారి చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి జనాలు భారీగా తరలివచ్చారు. మంత్రి నారా లోకేశ్ మురళీ శవపేటికను మోశారు. అంతకుముందు మురళీ తల్లిదండ్రులను లోకేశ్ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఓదార్చారు. మురళీ నాయక్ అంత్యక్రియల సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ 'దేశం కోసం ప్రాణాలర్పించిన వీరజవాన్ మురళీ నాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉంటాయి. దేశ సరిహద్దుల్లో పాకిస్థాన్‌తో పోరాడుతూ మురళీ వీరమరణం పొందారు. చిన్నప్పటి నుంచి సైనికుడు కావాలని కలలు కన్నారు. తాను చనిపోతే జాతీయ జెండా కప్పుకునే చనిపోతానని మురళీ అన్నారు. దేశం కోసం పోరాడిన వ్యక్తి వీరజవాన్ మురళీ. సరిహద్దుల్లో సైనికుల త్యాగాల వల్లే మనం సురక్షితంగా ఉండగలగుతున్నాం. చిన్న వయసులోనే అగ్నివీర్ మురళీ నాయక్ చనిపోవడం బాధాకరం. వీరజవాన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం అందిస్తాం. 5 ఎకరాల పొలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.300 గజాల ఇంటి స్థలం కేటాయిస్తాం. మురళీ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం' అని తెలిపారు.

## ముఖ్యమంత్రిని బూతులు తిడితే పదవి వస్తుందనుకోవడం నీ అవివేకం..!

**హైదరాబాద్, :** ఈటెల రాజేందర్, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈటెల మర్యాదస్తుడు అనుకున్నాం.. కానీ, ఆయనకు మతి తప్పిందని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కావాలంటే మీ అధిష్టానాన్ని కాక పట్టుకో.. కానీ మా ముఖ్యమంత్రిని బూతులు తిడితే పదవి వస్తుందనుకోవడం నీ అవివేకానికి నిదర్శమని ఆయన అన్నారు. ఇంత కాలం రాజకీయాల్లో ఉండి చివరకు ఈ స్థితికి వస్తావని మేం అనుకోలేదని, ఈటెల రాజేందర్ ముందు నీ పిచ్చి వాగుడు కట్టి పెట్టి.. ఈ పిచ్చి ప్రేలాపనలు ఆపు అని అన్నారు. శాడిస్ట్, సైకో అని మాట్లాడావు.. మాకు అంతకు మించిన మాటలు కూడా వచ్చు.. అది గుర్తు పెట్టుకో అని అన్నారు. 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉండి నా కొడకా అన్న పదాలు వాడుతున్నవంటే నీ మానసిక స్థితి అర్థమవుతూనే ఉందని, నీ నీచ రాజకీయం కోసం మా ముఖ్యమంత్రి పైన దిగజారుడు భాష ఉపయోగిస్తే మాత్రం సహించమని ఆయన అన్నారు. మీరు నీచ భాష ఆపకపోతే మేం అంతకు మించిన భాషను వాడాల్సి వస్తోందని ఆయన అన్నారు.

## పాకిస్తాన్‌పై "బ్రహ్మోస్"తో భారత్ దాడి.!

**న్యూఢిల్లీ,:** పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ "ఆపరేషన్ సిందూర్" పేరుతో పాకిస్తాన్‌లోని పలు ఉగ్రవాద స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ దాడిలో జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన కార్యాలయాలతో పాటు వాటి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. 100కు పైగా ఉగ్రవాదుల్ని హతమార్చింది. అయితే, ఈ దాడుల్లో భారత్ "బ్రహ్మోస్ " సూపర్ సోనిక్ క్షిపణిని ఉపయోగించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్ బికనీర్ ప్రాంతంలో క్షిపణికి సంబంధించిన బూస్టర్, నోస్ క్యాప్ లభించాయి. దీనిని బట్టి చూస్తే "ఆపరేషన్ సిందూర్"లో భారత్ ఈ క్షిపణిని ఉపయోగించినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా, పాకిస్తాన్ పంజాబ్‌లోని బహవల్పూర్ జైషే మహ్మద్ ఉగ్ర కార్యాలయంపై దీనిని ప్రయోగించి ఉండొచ్చని తెలుస్తోంది. బహవల్పూర్ అంతర్జాతీయ సరిహద్దు నుంచి 100 కి.మీ దూరంలో ఉంది. దీనిపై అత్యంత ఖచ్చితత్వంతో దాడి జరిగింది. భారత్, పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని మోహరించడంపై ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ కవ్వింతల తర్వాత భారత్ పాకిస్తాన్‌లోని రఫీకి (షోర్కోట్), మురిద్ (చక్వాల్), నూర్ ఖాన్ (రావల్పిండి), రహీం యార్ ఖాన్, సుక్కూర్, చునియన్ (కసూర్) వైమానిక స్థావరాలతో సహా విస్తృత శ్రేణి వ్యూహాత్మక పాకిస్తాన్ సైనిక ఆస్తులను లక్ష్యంగా చేసుకుంది. పస్రూర్, సియాల్ కోట్ లోని రాడార్ లను కూడా నావనం చేసింది. దీంతో పాకిస్తాన్ ఎయిర్ ఫోర్స్ దారుణంగా దెబ్బతింది. ఇదిలా ఉంటే, ఈ దాడుల్లో కూడా బ్రహ్మోస్ ఉపయోగించి ఉండొచ్చనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.. రేషన్ కార్డులపై కీలక అప్డేట్



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం పట్టుదలతో అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా వేగంగా ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అంశాల్లో ఒకటి కొత్త రేషన్ కార్డుల జారీ. తాజాగా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసిన వారు మళ్లీ అప్లై చేయాల్సిన అవసరం లేదని అధికార వర్గాలు వెల్లడించాయి. అప్పట్లో దాఖలైన దాదాపు 3.36 లక్షల అప్లికేషన్లు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక మే 15 నుండి కొత్త రేషన్ కార్డుల కోసం 'మనమిత్ర' అనే వాట్సాప్ సేవ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ విషయం కొద్ది రోజుల క్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రజలకు మరింత సులభతరంగా సేవలు అందించాలన్న దృష్టితో, ఈ డిజిటల్ విధానం ద్వారా అప్లికేషన్ ప్రక్రియను తీసుకురావడం జరిగింది. జూన్ నెలలో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ లబ్ధి సులభంగా చేరే అవకాశం ఉంటుంది.

## "రష్యా యుద్ధాన్ని ముగించాలనుకుంటే.."

### కాల్పుల విరమణపై జెలెన్ స్కీ..



**న్యూఢిల్లీ,:** ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. యుద్ధం ముగింపుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా ప్రకటించిన నేపథ్యంలో, చర్చలకు తాము కూడా సిద్ధంగా ఉన్నట్లు ఉక్రెయిన్ కూడా ప్రకటించింది. రష్యా యుద్ధ ముగింపు చర్చల్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ స్వాగతించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రష్యా యుద్ధం ముగించడం గురించి ఆలోచించడం ప్రారంభించిందని, కానీ రష్యా వైపు నుంచి మే 12 నుంచి కాల్పుల విరమణ పాటించడమే మొదటి అడుగు అని ఆయన అన్నారు. "రష్యన్లు చివరకు యుద్ధాన్ని ముగించడం గురించి ఆలోచించడం ప్రారంభించారనేది సానుకూల సంకేతం మరియు ఏదైనా యుద్ధాన్ని నిజంగా ముగించడంలో మొదటి అడుగు కాల్పుల విరమణ," అని జెలెన్ స్కీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఒక్క రోజు కూడా హత్యల్ని కొనసాగించడంలో అర్థం లేదని, రేపు మే 12 నుంచి రష్యా పూర్తి, శాశ్వత, నమ్మదగిన కాల్పుల విరమణను నిర్ధారించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కుల గణన మీద అనుమానాలు ఉంటే ని నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం



**హైదరాబాద్, :** బీసీల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనపై ఎవరైనా సందేహాలుంటే, తాము వాటిని స్వయంగా ప్రధాని సమక్షంలోనైనా నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో పారదర్శకంగా, లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా కులగణన నిర్వహించామని, ప్రత్యేక కమిషన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరిగిందని తెలిపారు. "మహారాష్ట్ర, బీహార్, జార?ండ్ లాంటి రాష్ట్రాల్లో బీసీ గణనకు పొలిటికల్ సెట్బ్యాక్‌లు ఎదురైతే, తెలంగాణలో మాత్రం చైతన్యంతో పాటు చట్ట రూపం కూడా తీసుకొచ్చాం," అని మంత్రి పేర్కొన్నారు. బీజేపీపై తీవ్ర విమర్శలు చేస్తూ, "కుల గణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ వేసిన చరిత్ర బీజేపీదే," అన్నారు. మహారాష్ట్రలో బీసీ గణన చేపట్టడంతో అక్కడి ప్రభుత్వాన్ని బీజేపీ కూల్చిందని, అలాగే బీహార్, జార?ండ్‌లోనూ కులగణన చేపట్టిన ప్రభుత్వాలను రాజకీయంగా భూస్థాపితం చేశారని ఆరోపించారు. బీజేపీ నేత లక్ష్మణ్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి, బీసీలను ముఖ్యమైన పదవుల నుంచి తివాచీకి నెట్టిన బీజేపీకి ఇప్పుడు బీసీ సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకురావడం దేశానికి రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. తెలంగాణలో చేసిన కుల గణనను కేంద్రం కూడా పాటించాల్సి వస్తోంది. రాష్ట్ర బీజేపీ నేతలు ఈ చట్టాన్ని ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం అని మంత్రి స్పష్టం చేశారు.

## నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు..



**హైదరాబాద్, :** తెలంగాణలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ తక్కువ చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియా ద్వారా విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది అంటూ హరీష్ రావు మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అనుమతులేదంటూ ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించిందని, అనంతరం 2021లో ఈ ప్రాజెక్టుకు అవసరమైన 113.795 టీఎంసీల నీటి లభ్యతను సీడబ్ల్యూసీ ఆమోదించిందని హరీష్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటిని కూడా అందించాలన్నదే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సమైక్య పాలనలో నీటి దోపిడికి కాంగ్రెస్ నేతలు నోరు మెదపలేదని, కానీ ఇప్పుడు తెలంగాణ హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ 90% పనులను పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ కోర్టు కేసులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. "ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీస అవగాహన లేకుండా అనుమతుల్లేవంటూ మాట్లాడడం దుర్మార్గం," అని హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సాగునీటి రంగంలో బీఆర్ఎస్ విజయాలను తాము సాధించినవిపించుకోవడం హాస్యాస్పదమని వ్యాఖ్యాగా చూనించారు. "తెలంగాణకు సాగునీటి విషయంలో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన అన్యాయం చేస్తే, బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో విజయ బావుటా ఎగురవేసింది," అని హరీష్ రావు స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వినియోగంలో సమర్థతను సాధించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

# పాకిస్థాన్ స్వయంకృతాపరాధం



పాకిస్థాన్ స్వయంకృతాపరాధాలే ఈనాడు అనేక విధాలుగా వెంటాడుతున్నాయి. ఉగ్రవాదం విషసర్పాలకు నిధుల పాలు పోసి పెంచడమేకాక, తమ నీడలో ఆశ్రయం కల్పించడం ప్రపంచ వేదిక మీదనే కాదు, తమకు మద్దతు ఇచ్చే దేశాల దృష్టిలోనూ పలుచనైపోతోంది. ఆపరేషన్ సిందూర్ పేరున భారత్ పాకిస్థాన్ పరిధిలోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. వీటిలో పాకిస్థాన్ కోట్లీ మిలిటరీ క్యాంపస్‌కు కేవలం రెండు కిమీ దూరంలోనే మర్కాజ్ అబ్బాస్ ఉగ్రస్థావరం ఉందంటే ఏమనుకోవాలి? పాకిస్థాన్ రక్షణ మంత్రి కూడా ఉగ్రవాదులకు తమ ప్రోత్సాహం ఉండడం పొరపాటే అని ఒప్పుకున్నారు కూడా. ఆపరేషన్ సిందూర్‌లో హతమైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ సైనికులు హాజరు కావడం అనేక దేశాలు తప్పు పడుతున్నాయి. ఈ వాస్తవాలన్నిటినీ విస్మరించి పాకిస్థాన్ తన సార్వభౌమత్వానికి భారత్ తీవ్ర విఘాతం కలిగించిందని ప్రచారం చేయడం విస్మయం కలిగిస్తోంది. అణ్వాయుధాలను ఇప్పుడు ప్రయోగిస్తామని బెదిరిస్తోంది. అమెరికన్ సైంటిస్టుల ఫెడరేషన్ వివరాల ప్రకారం పాకిస్థాన్ తన అణ్వాయుధాలను తన దేశంలో అనేక చోట్ల గుట్టుగా పెట్టి ఉంచింది. భారత్‌కు 180 వరకు అణ్వాయుధాలు ఉండగా, పాకిస్థాన్‌కు 170 వరకు సరిసమానంగా అణ్వాయుధాలు ఉన్నాయని ఫెడరేషన్ పరిశీలనలో తేలింది. ఇంత భారీగా అణ్వాయుధాలను ఎలా సేకరించిందో అంతుపట్టడం లేదని అమెరికా కూడా ఆందోళన వ్యక్తం చేస్తోంది. పాకిస్థాన్ దగ్గర భూ ఆధారిత వ్యూహాత్మక, యుద్ధభూమి శ్రేణి బాలిస్టిక్ క్షిపణి హెచ్ఎటిఎఫ్ ఉంది. ఇవి గరిష్ఠంగా వంద కిలోమీటర్ల లోపు లక్షాలను ఛేదిస్తాయి. సింధుజలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్టు ఎప్పుడైతే భారత్ ప్రకటించిందో అప్పటినుంచి అణ్వాయుధాలను ప్రయోగిస్తామని పాక్ హెచ్చరించడం మొదలు పెట్టింది. సింధుజలాలు అందకుంటే తమ దేశంలో జలవిద్యుత్ ఉత్పత్తికి, ప్రజల మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాకిస్థాన్ భయపడుతోంది. అందుకనే అణ్వాయుధాల బూచిని చూపించి భారత్‌ను భయపెడుతోంది. భద్రతా మండలి సమావేశంలో ఇరుగుపొరుగు దేశాలైన భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని, యుద్ధం వరకు పరిస్థితి తీసుకురావద్దని సూచనలు వచ్చినా పాక్ పెడచెవిని పెడుతోంది. రెండేళ్ల క్రితం సౌదీ అరేబియా పర్యటనలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అల్ అరేబియా వార్తా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉభయ దేశాలకు యుద్ధం ప్రత్యామ్నాయం కాబోదని, అణుయుద్ధమే వస్తే ఎవరూ బతకరని అన్నారు. తాము అణ్వస్త్ర దేశమే అయినప్పటికీ, ఆత్మరక్షణ కోసమే తప్ప ఎవరిమీదనో ప్రయోగించడానికి కాదని కూడా ఆయన స్పష్టం చేశారు. మరి ఇప్పుడు అణ్వాయుధ ప్రయోగం గురించి ఎందుకు మళ్లీ ప్రస్తావిస్తున్నారో, ఎవరి అండచూసుకుని బెదిరిస్తున్నారో తెలియడం లేదు. అణ్వాయుధ ప్రయోగం ఆర్థికంగా ఎంతో నష్టం కలిగిస్తుంది. గత కొన్నేళ్ల నుంచి ఆర్థిక సంక్షోభంలో పాకిస్థాన్ కూరుకుపోతోంది. 2023 జూన్‌లో వరదల వల్ల పాకిస్థాన్ 30 బిలియన్ డాలర్ల వరకు నష్టపోయింది. చైనాతో సంబంధాలు పాకిస్థాన్‌ను అప్పుల ఊబిలోకి నెట్టేశాయి. చైనా పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ ఇస్లామాబాద్ శక్తికి మించిపోయింది. దీనివల్లనే పాకిస్థాన్ 64 బిలియన్ డాలర్ల వరకు చైనాకు రుణపడవలసి వచ్చింది. సౌదీ అరేబియాతో సాన్నిహిత్యం ఉన్నప్పటికీ పాక్‌కు గట్టెక్కేదారి కనిపించడం లేదు. షెహబాజ్ షరీఫ్ సోదరుడు నవాజ్ షరీఫ్ పాక్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రధాని మోడీ రెండు దేశాల మధ్య శాంతిని నెలకొల్పడానికి గట్టిగానే ప్రయత్నించారు. అంతకు ముందు 1999 ఫిబ్రవరిలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ పాకిస్థాన్‌తో మైత్రికి ఎంతో కృషి చేశారు. లాహోర్‌కు బస్సు యాత్ర నిర్వహించారు.ఆ తర్వాతే కార్గిల్ యుద్ధం జరిగి భారత్ గెలిచింది. ఆ తర్వాత ఢిల్లీ ఖాట్మండ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని ఉగ్రవాదులు హైజాక్ చేశారు. అప్పటి విదేశాంగ మంత్రి జస్వంత్ సింగ్ ఉగ్రవాదుల డిమాండ్‌కు తలవంచి కరడుగట్టిన ఉగ్రవాది మసూద్ అజర్‌ను విడుదల చేశారు.అప్పటి నుంచి పాకిస్థాన్ ప్రోత్సాహం వల్లనే ఉగ్రవాదుల మారణకాండ సాగుతోందనడానికి ఎన్నో సంఘటనలు ఉదాహరణగా నిలుస్తాయి. అయితే నేరుగా పాకిస్థాన్ అణ్వాయుధాలను ప్రయోగించేటంత శత్రుత్వస్థాయి ఇప్పటికింకా లేదని అణువిజ్ఞాన నిపుణులు చెబుతున్నారు. భారతదేశ కోల్డ్ స్టార్ డాక్ట్రిన్ (చల్లని ప్రారంభ సిద్ధాంతం) ప్రకారం పదాతిదళాలతో శత్రుసేనలను ఎదుర్కొంటాయి తప్ప ఎలాంటి అణ్వాయుధాలకు అవకాశం ఇవ్వరని నిపుణులు చెబుతున్నారు. అయితే మున్ముందు రెండు దేశాలు ప్రతీకారాలు పెంచుకోవడం, ఉద్రిక్తతలు కొనసాగించడం నిత్యం జరిగే పరిస్థితి కనిపిస్తోంది. రెండు వైపులా తమ లక్షాలను సాధించుకోవడానికి భౌగోళికంగా సైన్యాలు పోరాటం సాగిస్తుంటాయి. అందువల్ల అణ్వాయుధ ప్రయోగం వైపు రెండు దేశాలు మొగ్గు చూపితే ప్రపంచ దేశాలకే సమస్యగా పరిణమించవచ్చు. రెండు దేశాల వద్దనున్న చెరో 160 అణ్వాయుధాలు యుద్ధక్షేత్రంలో వినియోగించవలసి వస్తే స్వల్పశ్రేణి వ్యవస్థలు కూడా కీలకంగా మారతాయి. అంతులేని తీవ్ర పరిణామాలకు దారితీస్తాయి. సైనిక బలగాలను పెంచుకోవడం, విపరీతంగా నిధులు వెచ్చించడం, ఆయుధాగారాలను ఎప్పటికప్పుడు ఆయుధాలతో భర్తీ చేసుకోవడం ఇవన్నీ తీరని అనర్థాలే. అందుకనే భారత్‌పాకిస్థాన్ సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని ప్రపంచ అగ్రదేశాలు సూచనలు ఇస్తున్నాయి.

# సిపాయిలు సింహాలై గర్జించిన రోజు



దుర్మార్గపు పాలకుల మోసాలు, నిరంకుశ దౌర్జన్యాలు, కుట్రపూరిత పన్నాగాలపై విసిగి వేసారిపోయిన ప్రజల గుండెల్లో విప్లవ జ్వాల రగిలింది! నరాలలో ప్రళయ రుధిరం ఉప్పొంగింది! బానిస సంకెళ్లను తెంచివేయడానికి, స్వేచ్ఛా భారతావనిని ఆవిష్కరించడానికి సింహాల్లా గర్జించడానికి ఎదురు చూస్తున్న ప్రజల ఆరాటమే ఈ పోరాటానికి పిలుపునిచ్చింది. ఆ పిలుపే 1857 మే 10న భగ్గుమన్న సిపాయుల తిరుగుబాటు! ఇది కేవలం తిరుగుబాటు కాదు! భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సమర శంఖారావం ! 1857 రాకమునుపే వలస పాలకులు ప్రజల ఆర్తనాదాలు, సమస్యలు పట్టించుకోకుండా కేవలం భారత సంపదను దోచుకోవడానికి కంకణం కట్టుకున్నారు. కంపెనీ స్థానిక ప్రజల జీవనాధారమైన కులవృత్తులను తుంగలో తొక్కారు. మన ఎగుమతులపై పిడుగులాంటి పన్నులు, వారి దిగుమతులపై నామమాత్రపు పన్నులు విధించి దేశఆర్థిక వ్యవస్థను ఛిద్రంచేశారు. వారి దుర్మార్గపు ఆర్థిక దోపిడీ, వివక్షాపూరిత పాలన, నూతన భూస్వామ్య విధానాలు ప్రజలకు నరకం చూపించాయి. వారి దుర్నీతి సామాజిక విధానాలు కూడా విప్లవానికి ఊపిరి పోశాయి. పాశ్చాత్య విద్య, సంస్కృతిని బలవంతంగా రుద్దే ప్రయత్నం ప్రజలలో తీవ్రమైన పరాయీకరణ భావనను కలిగించింది. సాంస్కృతిక విధ్వంసం సృష్టించారు. మత మార్పిడులను ప్రోత్సహించారు. విదేశీ యుద్ధాల్లో భారతీయ సైనికులను బలిపశువులుగా వాడుకున్నారు. వేతనాలలో అమానవీయమైన తారతమ్యం చూపారు. భారతీయ సైనికులకు కనీసం పెన్షన్ కూడా లేదు. తమ హక్కులన్నీ కాలరాస్తున్నారన్న భావన పెరిగి ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఊగిపోయారు. అన్నింటా భారతీయుల కంటే యూరోపియన్లకే పట్టంకట్టారు. భూస్వామ్య దళారీలకు ఊడిగం చేస్తూ సామాన్య రైతుల ప్రయోజనాలను, హక్కులను కాలితోతన్నారు. రైతులను, వారి భూముల నుండి తరిమికొట్టారు. దీంతో ప్రజలు తమ భూమిని, వనరులపై తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించాలని ఉగ్రంగా పోరాడటానికి సిద్ధమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ రాబందులను నియమించి, దళారులు, వడ్డీ వ్యాపారులను పెంచి పోషించి, గిరిజన భూములను ఆక్రమించి, స్వదేశీ పరిశ్రమలను నేలమట్టం చేసి, పన్నుల భారం మోపి భూస్వాములకు, దళారులకే లాభం చేకూర్చే ఈస్టిండియా కంపెనీ దుర్మార్గపు పాలనను సహించలేక పాలనకు వ్యతిరేకంగా రైతులు, శ్రామికులు, గిరిజనులు, అన్ని మతాల ప్రజలు ఐక్యంగా తమను తాము కాపాడుకోవడానికి సాయుధ తిరుగుబాటుకు దిగారు.సన్యాసి తిరుగుబాటు, వెల్లూరు తిరుగుబాటు, పైకా తిరుగుబాటు వంటివి ఆ పోరాట స్ఫూర్తికి ప్రతీకలు. ఈ ప్రతిఘటన ఉద్యమాలలో వేర్వేరు ఆవేదనలు ఉన్నప్పటికీ వారందరిదీ ఒకే లక్ష్యం బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి సమాధి కట్టడం! కంపెనీ దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడానికి వారిని మరింతగా ప్రేరేపించాయి. కానీ 1857 లో జరిగిన తిరుగుబాటు భారతదేశంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో ఒక ప్రత్యేక అధ్యాయం. అది తాత్కాలికంగా విఫలమైనా స్వాతంత్ర్య పోరాటానికి తిరుగులేని పునాదులు వేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది –అదే మొదటి స్వాతంత్ర్య సంగ్రామం లేదా సిపాయిల విప్లవం! ఈ విప్లవం భూస్వామ్య స్వభావానికి భయపడి ప్రేక్షక పాత్ర పోషించారు. బ్రిటిష్ కంపెనీ సైన్యం ఉపయోగించిన ఆధునిక మారణాయుధాల ముందు మన సిపాయిల సంప్రదాయ ఆయుధాలు ఏ మాత్రం నిలువలేకపోయాయి.చక్రవర్తిగా ప్రకటించిన బహుదూర్ షా పోరాడే శక్తి లేని వృద్ధుడు కావడం కూడా ఒక కారణం. అనేక కారణాల వల్ల ఈ విప్లవం 1858 మధ్యలో దారుణంగా అణచివేయబడింది. ఈ విప్లవం భారత చరిత్రలో ఒక పెను తుఫానును సృష్టించింది. బ్రిటిషు దుర్మార్గులు ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనను రద్దు చేసి విక్టోరియా రాణి పాలనను ప్రవేశపెట్టారు. భారత పాలనా వ్యవహారాలను పర్యవేక్షించడానికి వైస్రాయిని నియమించారు. ఈ విధంగా భారతదేశం బ్రిటిషు సామ్రాజ్యవాదంలోకి కూరుకుపోయింది. కానీ, ఈ విప్లవం రగిలించిన స్వాతంత్ర్య కాంక్ష ఎందరో యోధులకు స్ఫూర్తినిచ్చింది. వారి పోరాట ఫలితంగానే 1947 ఆగస్ట్ 15న మనకు స్వేచ్ఛ లభించింది. ఆనాటి విప్లవకారుల త్యాగం ఎప్పటికీ మరువలేనిది!

# సైన్యంలో మహిళల వీరోచిత పాత్ర



'పురుషుల విద్య, ఇతర నైపుణ్యాలను మహిళలకు కూడా అందిస్తే మన సమాజం త్వరితగతిన ప్రగతిని సాధిస్తుంది. ఏ దేశ పురోగతని లెక్కించాలంటే ముందుగా మహిళల అభివృద్ధితో పోల్చి చూడాలి' అంటూ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్న మాటలు ఇటీవల రుజువయ్యాయి. పాకిస్థాన్‌తో ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణ, దాడుల్లో ప్రధాన నాయకత్వం వహించింది మహిళలన్న విషయం మనం చూశాం. సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఇది మహిళల సాధికారతకు నిదర్శనం. తాము ఎందులోనూ తక్కువ కాదని, సమానం మాత్రమే కాదని, అంతకన్న ఎక్కువని నిరూపించారు. సోఫియా ఖురేషి దేశంలోనే కాదు, ప్రపంచంలో ముఖ్యమైన సందర్భాల్లో భాగస్వామ్యం పొందారు. 2006లో కాంగోలో ఐక్యరాజ్య సమితి తరపున పీస్ కీపింగ్ మిషన్‌కు భారతదేశం తరపున నాయకత్వం వహించారు. వ్యోమిక సింగ్ చాలా సమయాల్లో వైమానిక దళంలో కీలక పాత్ర పోషించారు. ఇది మనం కళ్లారా చూసిన సంఘటనలు. వాళ్లిద్దరిని చూసి దేశం గర్విస్తున్నది. దేశంలో సగభాగం ఉన్న మహిళలు భూమి మీద, ఆకాశంలో సగమని ఇద్దరు సైనికాధికారులు మనకు రుజువు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది. గత కొన్ని సంవత్సరాల వరకు సైన్యంలో మహిళలకు అంతగా ప్రాధాన్యం లేదు. అయితే చాలా సంవత్సరాల పోరాటం తర్వాత ప్రస్తుతం అన్ని విభాగాల్లోకి మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నారు. ఇది కేవలం వారి ప్రతిభ ఆధారంగానే జరుగుతున్నది. భారత దేశంలో భవిష్యత్‌లో మహిళ శక్తిని అన్ని రంగాల్లో ప్రధానంగా చూడబోతోందనడానికి ఇది సాక్షం. గతంలో మహిళలకు, బాలికలకు ఎన్నో ఆంక్షలుండేవి. అయితే ఇన్ని పదుల సంవత్సరాల పోరాటం మహిళలను తల ఎత్తుకొని నిలబడేటట్టు చేసింది. మహిళా లోకం తల ఎత్తుకొని వాళ్లు నిలబడటం కాదు పురుషులు మహిళలను చూడాలంటే సమాన స్థాయిలో చూడటం కాదు, పురుషులు తల ఎత్తుకొని, వాళ్ల ఎదుగుదలను వీక్షించాల్సి వస్తుంది. ఇది శుభ పరిణామం. అంతేకాకుండా, విద్యా రంగంలో అమ్మాయిలు చూపిస్తున్న ప్రతిభ ఆశ్చర్యానందాలను కలిగిస్తున్నది. అది మెడిసిన్ కావచ్చు, ఇంజినీరింగ్ విద్య కావచ్చు. అన్నింట్లో బాలకలు, మహిళలు బాలురతో, పురుషులతో సమానం కాదు, కొన్ని సార్లు బాలికలదే హవా అంటూ దినపత్రికల్లో పతాక శీర్షికలు చదువుతున్నాం. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షల్లో మహిళలు ప్రదర్శిస్తున్న ప్రతిభ సమాజాన్ని నివ్వెరపరుస్తున్నది. యుపిఎస్‌సి పరీక్షలు చాలా కష్టతరమైన పరీక్షగా ఉన్న విషయం అందరికీ తెలుసు. 1951లో మొదటిసారిగా యుపిఎస్‌సి పరీక్షల్లో ఒక మహిళ విజయం సాధించింది. 1927లో కేరళలోని ట్రావెన్‌కోర్ సంస్థానంలోని పతనంతిట్టలో జన్మించిన ఆమె పేరు అన్నరాజం. మద్రాసు రాష్ట్రంలోని చెన్నైలో ఎం.ఎ ఇంగ్లీషు చదివి, యుపిఎస్‌సి పరీక్ష రాసి విజయం సాధించింది. రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, ఇంటర్వ్యూకు హాజరైంది. అయితే అప్పటి యుపిఎస్‌సి చైర్మన్ ఆర్ఎన్ బెనర్జీ నాయకత్వంలోని నిపుణుల బృందం అన్నరాజంను ఇంటర్వ్యూ చేసింది. ఆమె ఇంటర్వ్యూలో ఎంపికైన తర్వాత కూడా యుపిఎస్‌సి ఆమెకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) ఇవ్వడానికి నిరాకరించింది. దానికి బదులు ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) తీసుకోవాలని సూచించింది. అయితే అన్నరాజం ఆ సూచనను తిరస్కరించింది. దానితో వారికి అన్నరాజంకు ఐఎఎస్ ఇవ్వడం అనివార్యమైంది. ఆ తర్వాత ఆమె ముందుగా మద్రాసు రాష్ట్రంలో, ఆ తర్వాత ఢిల్లీలో చాలా కీలకమైన పదవులు పొంది దేశంలోనే మొదటి మహిళా ఐఎఎస్ అధికారిగా చరిత్ర సృష్టించింది. ఇది గతం అడ్డంకులు, అవరోధాలు, వివక్షలు, విమర్శలు అన్ని ఎదుర్కొని మహిళలు ఈ రోజు ఐఎఎస్ రంగం లో అద్వితీయమైన పురోగతిని సాధించారు.మహిళలు ఐఎఎస్ అధికారులుగా పనికి రారని 1951లో అన్నరాజంను అవమానపరిస్తే ఈ రోజు ఉప్పెన లాగా మహిళలు ఐఎఎస్ రంగాన్ని మహిళలదే అన్నట్టుగా విజయం సాధిస్తున్నారు. ఇందులో మహిళలకు రిజర్వేషన్ లేదు. పురుషులతో పోటీ పడాల్సిందే. గత పది సంవత్సరాల్లో ఐఎఎస్ రంగంలో మహిళలు సాధించిన ప్రగతి చూస్తే మన కళ్లను మనమే నమ్మలేం. 2018లో 24 శాతం మంది మహిళలు ఐఎఎస్‌లో ఎంపికైతే 2023 కు వచ్చేసరికి 34 శాతం వరకు ఎదిగారు. అయితే 2024 తుది పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 22, 2025న ప్రకటించారు. అందులో మహిళలు 41 శాతం స్థానాలను సాధించారు.అంటే అయిదారు సంవత్సరాల్లో దాదాపు 17 శాతం ఎక్కువగా ఉద్యోగాలను సాధించుకున్నారు. అంతేకాకుండా గత నాలుగైదు సంవత్సరాలుగా చాలా సార్లు మొదటి రెండు స్థానాలను సాధించి, పురుషుల ఏకఛత్రాధిపత్యాన్ని దెబ్బకొట్టారు. 2024 సంవత్సరంలో జరిగిన పరీక్షల్లో మొదటి, రెండవ స్థానాలను సాధించడం మాత్రమే కాదు, మొదటి 25 మందిలో పదకొండు మంది మహిళలే. 2023 సంవత్సరంలో మొదటి ఐదు ర్యాంకుల్లో ఇద్దరు మహిళలే. ఇందులో మూడవ ర్యాంకు సాధించింది మన తెలంగాణ పాలమూరు బిడ్డ అనన్య రెడ్డి కావడం మనందరికీ తెలుసు. 2022 సంవత్సరంలో 25 మందిలో 14 మంది మహిళలు ర్యాంకులను సాధించుకున్నారు. ఇంకొక విషయం చెప్పుకోవాలి. మహిళల చైతన్యం, నిరంతర పోరాటాలు మరో విజయాన్ని సాధించిపెట్టాయి. వరకట్నం మహిళలకు, ముఖ్యంగా నూతన వధువులకు పెను శాపంగా ఉన్నది. ఇప్పటికీ దాని ప్రభావం కొనసాగుతూనే ఉన్నది. అయితే గృహ హింస చట్టం వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ఈ చట్టం దుర్వినియోగం అవుతున్నదనే విమర్శలు ఉన్నాయి. కానీ ఇది మహిళలకు, ముఖ్యంగా ఎటువంటి శక్తిలేని వారికి ఇది ఒక రక్షణ కవచమైంది. అందువల్ల 2010లో 8391 వరకట్నం హత్యలు జరగగా, 2024 నాటికి అవి 6 వేలకు పడిపోయాయి.సైన్యంలో మహిళల వీరోచిత పాత్ర కాని, అత్యున్నత అధికార యంత్రాంగం ఐఎఎస్‌లలో అద్భుతమైన ప్రతిభ కాని, వరకట్నం హత్యలను ఎదిరించి పోరాడిన తెగువ కాని మహిళల పురోగతికి అద్దం పడుతున్నాయి. ఇందుకు గల కారణాలు, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, దానితో నిర్మాణమైన చట్టాలు, విద్యా రంగంలో వాళ్లు చేస్తున్న కృషి, ఉద్యోగాల్లో వాళ్లు ప్రదర్శిస్తున్న చొరవ అన్ని కూడా ఈ ఎదుగుదలకు కారణాలే. దానితో పాటు పదుల సంవత్సరాల నుంచి ఎంతో మంది మహిళా నాయకులు, సంస్థలు సాగించిన నిరంతర సంఘర్షణ కూడా ఒక ప్రధాన కారణం. ఆడిపిల్ల పుడితే బెంబేలుపడిపోయే తల్లిదండ్రులు తక్కువయ్యారు. ప్రస్తుతం తల్లులైన మహిళలు, యువతులు ఎక్కువ మంది చదువుకున్నవారే. మగవాళ్లు తమ మూర?త్వాన్ని ప్రదర్శిస్తే తల వంచుకొని బాధపడే తరం కాదు. ఇది విద్య, ఉద్యమాల వల్లనే సాధ్యమైంది. ఒకప్పుడు ఆడపిల్ల అంటేనే ఆమడ దూరం పరుగెత్తే కుటుంబాలు తగ్గిపోయాయి. ఇదంతా ఒక పరిణామాన్ని సూచిస్తున్నది. గత వేల సంవత్సరాలుగా విద్య, జ్ఞానానికి దూరంగా వున్న మహిళలు ఈ రోజు వాటిని తమ ప్రతిభతో సొంతం చేసుకుంటున్నారు. మగవారితో సమానంగా ఉద్యోగాలు చేస్తూ తమ కాళ్ల మీద తాము నిలబడుతున్నారు. గతంలో కొడుకులు లేకుండా తమను పున్నామ నరకాల నుండి ఎవరు బయటపడేస్తారనే మూఢత్వం కొద్దిగానైనా నశించింది. నిజానికి చాలా సందర్భాల్లో కొడుకుల కన్న కూతుర్లే నయమని నిరూపించే ఘటనలు ఎన్నో ఉన్నాయి. నిజానికి కూతుకు లేకుంటే బాధపడే తల్లిదండ్రుల సంఖ్య ఎక్కువైంది. గత కొన్ని ఏళ్ల కిందట ఆడవాళ్లే పుట్టవద్దని మొక్కుకునేవారు. ఇప్పుడు ఒక్క ఆడపిల్ల అయినా కావాలని కోరుకుంటున్నారు. అందుకే వర్తమానంలో 2020 దశకంలో ఈ లోకానికి వస్తున్న ఆడ శిశువులు గతంలో లాగా వివక్షను ఎదుర్కొనే అవకాశాలు తక్కువ. గతంలో వద్దనుకున్నాం. కానీ ఇప్పుడు ఎంతో సంతోషంతో ఆహ్వానిస్తున్నాం. ఎందరో మహానుభావుల దార్శనికత, మరెందరో మహిళా నాయకుల త్యాగాలు నేటి ఆడపిల్లలకు రాచబాటలు వేస్తున్నాయి. అందుకే ఈ లోకానికి వస్తున్న నూతన ఆడ శిశువులకు ఆహ్వానం పలుకుదాం. భవిష్యత్ ఇక ఎంత మాత్రం పురుషులది కాదు. ఏకఛత్రాధిపత్యం అసలు కాదు. భవిష్యత్ మహిళలదే.